


# సూర్య ఉత్తరాంధ్ర

www.suryaa.com

19వ వసంతంలోకి ...

విశాఖపట్నం, శ్రీకాకుళం విజయనగరం

మంగళవారం 18-11-2025 పేజీలు : 20


## అనంతుని దీపోత్సవానికి

# సర్వం సిద్ధం..



⇨ కన్నులు పండగ పద్మనాభుడు ఉత్సవ ఏర్పాట్లు ⇨ దీప కాంతులతో వైభోగం బుధవారం సాయంత్రం వెలుగులు ⇨ రాజు వంశీకులచే తొలి పూజ ⇨ భారీగా తరలి రానున్న భక్తులు ⇨ ఆలయ ప్రాంగణం,కొండ ప్రాంతాన్ని పరిశీలించిన డిసిపి మణికంఠ

2వ పేజీలో

## అక్రమ గోమాంసంపై

# రాజుకున్న రగడ!



➢ ప్రభుత్వానికి హిందూ సంఘాల అల్టిమేటం.. ➢ ఆనందపురం కోల్డ్ స్టోరేజ్ వద్ద హిందూ సంఘాల ఆందోళనలు.. ➢ ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నిరసనలు ➢ గో మాంసం నిల్వ ఉంచిన వారిని రక్షించేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శలు

2వ పేజీలో

# మహిళ కిడ్నాప్.... నకిలీ నోట్ల కలకలం!!








**మహిళ కిడ్నాప్ కేసు ను గంటల వ్యవధి లో ఛేదించిన పీఎంపాలెం పోలీసులు**

⇨ ఆదివారం అర్ధరాత్రి హైడ్రామా ⇨ గోపాలపట్నం తీసుకెళ్లి మహిళ పై దాడి చేసిన కిడ్నాపర్లు..! ⇨ తప్పించుకొని పోలీసులను ఆశ్రయించిన దళిత మహిళ..! ⇨ మహిళ మోసం చేయడం వల్లే ఆమెపై దాడి చేసామంటున్న కిడ్నాపర్లు..! ⇨ బాధిత మహిళ అపార్ట్మెంట్లో నకిలీ నోట్ల కలకలం..? ⇨ బొమ్మ నోట్లు కావడంతో ఊపిరి పీల్చుకున్న పోలీసులు.!! ⇨ పీఎంపాలెం పోలీసుల పనితీరు పై సీపీ హర్షం..

3వ పేజీలో

## కలెక్టర్ గారూ ప్రజల పిర్యాదులకు పరిష్కారం ఎక్కడ...?



● రాజకీయ నాయకుల సేవలో మునిగి తేలుతున్న అధికారులు ● ప్రజల ఫిర్యాదులపై పరిష్కార ధ్యాసేది ● ప్రజలు కాళ్ళు అరిగేలా తిరిగినా దొరకని పరిష్కారం ● చావు పుట్టుకల ధృవీకరణ కావాలంటే చావలసిందే

3వ పేజీలో

## మార్గశిర మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి..



**కనక మహాలక్ష్మి ఆలయంలో ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ హరేంధిర ప్రసాద్**

విశాఖ సిటీ, నవంబర్ 17, మేజర్న్యూస్: ఈనెల 21 తేదీ నుండి వచ్చే నెల 19 వరకు జరిగే మార్గశిర మాసోత్సవాలను విజయ వంతంగా నిర్వహిం చేందుకు అన్ని విభాగాల

(తరువాయి 3వ పేజీలో)

# అనంతుడు దీపోత్సవం కు సర్వం సిద్ధం..

**⇨ ఏర్పాట్లను పూర్తి చేస్తున్న అధికారులు ⇨ 500 మంది తోభారీగా పోలీసు బందోబస్తు ⇨ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు చర్యలు ⇨ డ్రోన్ కెమెరాల తో ప్రత్యేక నిఘా**

**(పద్మనాభం : మేజర్ న్యూస్)**

శ్రీ అనంత పద్మనాభుని దీపోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో శ్రీ అనంత పద్మనాభ స్వామి వారి దేవస్థానం అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తుంది. ప్రతి ఏడాదిలాగే ఈసారి కూడా అత్యంత వైభవోపేతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈనెల 19 న బుధవారం సాయంత్రం ఐదున్నర గంటల నుంచి ఈ కార్యక్రమం ప్రారంభమవుతుంది.విశాఖ జిల్లా తో పాటు సమీప జిల్లాల నుంచి కూడా లక్షలాదిగా భక్తులు ఈ కార్యక్రమానికి తరలి రానున్నారు. ఈ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు అలాగే ట్రాఫిక్ రద్దీ ని నియంత్రించేందుకు పోలీసులు ముందస్తు చర్యలు చేపడుతున్నారు. ఈ కార్యక్రమం సజావుగా సాగేందుకు భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.ముగ్గురు ఏసిపిలు,ఆరుగురు సీఐలు,11మంది ఎస్సైలు,300 మంది పోలీసు సిబ్బందితో ఈ కార్యక్రమానికి బందోబస్తు నిర్వహిస్తున్నారు.దీపోత్సవం కార్యక్రమానికి పిల్లల నుంచి వృద్ధుల వరకు ఎంతోమంది భక్తిశ్రద్ధలతో హాజరై స్వామివారిని దర్శించుకుంటారు. భక్తిప్రపత్తులతో పూజలు నిర్వహిస్తారు.గత ఏడాది కంటే ఈసారి భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉండడంతో ఈ కార్యక్రమానికి వచ్చే వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు చేపడుతున్నారు.ఈ విషయంలో దేవదాయ ధర్మాదాయ శాఖ అధికారులు,దేవస్థానం కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లను చేస్తున్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది ఈ కార్యక్రమాన్ని మరింత ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

**ప్రతి ఏడాది వైభవంగా దీపోత్సవ కార్యక్రమం..**విశాఖ జిల్లా,సింహాచలం నకు ఈశాన్యంగా సుమారు 30 కీ.మీ దూరంలో ఉన్న పద్మనాభం గ్రామాన్ని స్థానికులు రేవడి పద్మనాభం గా పిలుస్తుంటారు.గ్రామం సమీపంలో ఎత్తైన కొండ పైన శ్రీ అనంత పద్మనాభుడు స్వయంభూవుగా వెలిసారు.మూలవిరాట్టు అవ్యక్తం గా కనిపిస్తారు.కొండ రాతి పైన లీలగా మాత్రమే దర్శనమిస్తారు.ఆదిశేషుని పైన స్వామి శంఖు,చక్రధారియై లక్ష్మీ సమేతంగా కొలువైయ్యారు.

స్వామి వారికి నిత్య అర్చనలు,నైవేద్యం సేవలు జరుగుతాయి. ఫాల్గుణ శుద్ధ ఏకాదశి నాడు వార్షిక కళ్యాణం నిర్వహిస్తారు.భాద్రపద శుద్ధ చతుర్దశి నాడు శ్రీ అనంత జయంతి ఉత్సవం అత్యంత వైభవంగా జరుగుతుంది.

కార్తీక అమావాస్య రాత్రి సందర్భముగా కొండ మెట్లుకు దీపోత్సవం వైభవంగా నిర్వహిస్తారు.నాటి జ్యోతుల వెలుగులు చాల దూరం వరకు కనిపిస్తాయి. కొండ పైకి చేరుటకు సుమారు 1285 మెట్లును అధిరోహించాలిసి ఉంటుంది.దీపోత్సవ సందర్భంగా మార్గ మధ్యలో విశ్రాంతి పందిళ్ళును ఏర్పాటు చేస్తారు.కొండపై నుంచి చుట్టుపక్కల పచ్చని ప్రకృతి సౌందర్యం భక్తులను ఆకట్టుకుంటుంది. కొండ క్రింద,మెట్లుకు సమీపంలో గల శ్రీ నారాయణేశ్వరాలయం (శివాలయం) దర్శనీయ స్థలము.శ్రీ అనంత పద్మనాభ స్వామి ముఖ ద్వారం నకు కొంత దూరంలో ( సింహాచలం వైపు ),కొండకు దిగువ భాగంలో శ్రీ కుంతీ మాధవస్వామి ఆలయం ఉంటుంది.ఇది కూడ చాలా ప్రాచీనమైన ఆలయం. శ్రీ కుంతీ మాధవస్వామి ఆలయంలో ద్వజస్తంభం, బలిపీఠం,ముఖమండపం, అంతరాళయం, గర్భాలయం ఉంటాయి. గర్భాలయంలో శ్రీ దేవి సమేతంగా శ్రీ కుంతీ మాధవస్వామి కొలువైవున్నారు.అంతరాళయంలో శ్రీ అనంత పద్మనాభ స్వామి,శ్రీ రుక్మిణి సత్యభామల సమేతంగా శ్రీ వేణుగోపాల స్వామి , శ్రీ సీతా సమేతంగా శ్రీ రామచంద్రుడు ఉత్సవ మూర్తులు దర్శనమిస్తారు. ముఖ మండపం నందు శ్రీ మహాలక్ష్మి దేవికి ప్రత్యేక సన్నిధి ఉంటుంది. భోగి రోజున గోదాదేవి కళ్యాణం వైభవంగా నిర్వహిస్తారు. నాగుల చవితి సందర్భంగా పద్మనాభంలో జాతరోత్సవాలు జరుగుతాయి. కొండ దిగువన గల శ్రీ కుంతీమాధవ స్వామి ఆలయానికి సంబంధించి ఓ స్థలపురాణం ఉంది. కుంతీ దేవి ఇక్కడ మాధవుని విగ్రహ ప్రతిష్ట చేసినందువల్ల స్వామికి కుంతీమాధవస్వామి అనే పేరు వచ్చినట్లు చెబుతారు. భక్తులు ముందుగా కుంతీ మాధవస్వామిని దర్శించుకుని , అనంతరం కొండపైనున్న అనంత పద్మనాభస్వామిని దర్శించు కుంటారు. ఇది అనాదిగా కొనసాగుతున్న ఆచారం.

**పద్మనాభ యుద్ధం..**పద్మనాభం చారిత్రాత్మకం గా ఖ్యాతి పొందిన ప్రాంతం. బ్రిటిష్ నిరంకుశ ధోరణులు సహించలేక విజయనగరం ( ఉత్తరాంధ్ర ) సంస్థానాదీశుల రెండో విజయరామ గజపతి రాజు యుద్ధం సన్నాహాలు ప్రారభించారు.బ్రిటిష్ పాలకులు విజయనగరం కోటను ముట్టడించగా ,రాజ కుటుంబం గుట్టుగా సింహాచలం చేరుకున్నారు. తర్వాత యుద్ధ సైన్యాన్ని సేకరించని విజయరామ గజపతి రాజు ,1794 జూలై 9 వ తేది రాత్రి సమయంలో యుద్ధ కార్యాచరణ ప్రణాలికను శ్రీ కుంతీమాధవ స్వామి ఆలయంలో తయారు చేశారు.. ఒక రాజద్రోహి ఇచ్చిన సమాచారంతో బ్రిటిష్ సైన్యం పద్మనాభం చేరుకుంది. 10 వ తేది తెల్లవారు జామున శ్రీ పద్మనాభస్వామి ఆలయ సాక్షిగా బ్రిటిష్ సైన్యంతో జరిగిన యుద్ధంలో విజయరామ గజపతి రాజు మృతి చెందారు.

**భారీగా తరలిరానున్న భక్తులు..** చారిత్రక ప్రాసస్థ్యం ఉన్న అనంతపద్మ నాభస్వామి దేవాలయం లో నిర్వహించే ప్రతి కార్యక్రమానికి భక్తులు భారీగా తరలి వస్తూ ఉండటం జరుగుతుంది. ముఖ్యంగా దీపోత్సవ కార్యక్రమానికి లక్షలాదిగా భక్తులు రావడం జరుగుతుంది.కార్తీకమాసంలో దీపారాధన చేస్తే సకల సౌభాగ్యాలు కలుగుతాయని విశ్వాసంతో భక్తులు ఈ కార్యక్రమానికి విశాఖతో పాటు విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలతోపాటు రాయగడ తదితర దూర ప్రాంతాల నుంచి కూడా పెద్ద ఎత్తున భక్తులు తరలి రావడం జరుగుతుంది.ఎంతో విశిష్టతమైన జాతర కు భారీ ఎత్తున భక్తులు హాజరు కావడంతో నగర డిప్యూటీ పోలీసు కమిషనర్ మణికంఠ, ఏసీపీ అప్పలరాజు క్షుణ్ణంగా ఏర్పాట్లు పరిశీలించారు.

**దీపోత్సవం కి ఆంక్షలు తప్పనిసరి గా పాటించాలి :నార్త్ ఏసీపీ అప్పలరాజు**

ఈనెల 19 తేదీన జరగనున్న పద్మనాభం స్వామి దిపోత్సవం సందర్భంగా విశాఖ పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలతో పాటు పార్కింగ్ స్థలాలు కేటాయించారు.సోమవారం ఆలయ ప్రాంగణంలో జరిగిన మీడియా సమావేశంలో నార్త్ ఏసీపీ అప్పలరాజు తెలియజేసారు.నీళ్ల కుండీలు నుండి వచ్చే భారీ వాహానాలకు మద్ది కాటా దగ్గర పార్కింగ్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. బైక్, ఆటో లకు ఘురానా సత్యనారాయణ స్థలం లో పార్కింగ్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. విజయనగరం నుండి వచ్చే భారీ వాహనాలకు ఆర్చుకునిపాలెం గ్రామం దగ్గర పార్కింగ్ ఏర్పాటు అలాగే బైక్, ఆటో లకు జిల్లా పరిషత్ గెస్ట్ హౌస్ దగ్గర కేటాయించిన ప్రదేశం లో పార్కింగ్ చేసుకోవాలని తెలిపారు.తగరపువలస నుండి వచ్చే భారీ వాహానాలకు స్ప్రింగ్ ఫీల్డ్ స్కూల్ వద్ద పార్కింగ్, బైక్, ఆటోలకు తహసిల్దార్ కార్యాలయం వద్ద పార్కింగ్ చేయాలన్నారు.ముఖ్యంగా పద్మనాభంలో బుధవారం నాడు జరిగే వారపు సంతను రద్దు చేస్తున్నట్లు మీడియా సమావేశంలో తెలిపారు.స్థానికంగా ఉన్న ప్రజల ఇళ్లకు పండగ నిమిత్తం వచ్చే బంధువుల వాహానాలను అనుమతించాలంటే మధ్యాహ్నం ఒంటి గంటలోపు రావాలని కోరారు.కొండమెట్లకు ఇరువైపుల దీపాలు వెలిగించేటప్పుడు ఎండిపోయిన ఆకులు ఎక్కువగా ఉండటం చేత జాగ్రత్తలు పాటించాలని అలాగే ఘాట్ రోడ్ మార్గాన ఎటువంటి వాహానాలకు అనుమతి లేదని తెలిపారు. మరీ ముఖ్యంగా ఘాట్ రోడ్డు మార్గాన కూడా ఎవరు దీపాలు వెలిగించవద్దని భక్తులను కోరారు.

# అక్రమ గో మాంసం పై రాజుకున్న రగడ..!

**⇨ స్పందించిన స్థానిక ఎమ్మెల్యే గంటా పై ఆగ్రహం ⇨ 15 రోజులలోగా సరైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ ⇨ లేకపోతే రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు చేపడతామని హెచ్చరిక**

**ఆనందపురం, నవంబర్ 17, మేజర్‌న్యూస్:** విశాఖలోని ఆనందపురం కోల్డ్ స్టోరేజీ లో భారీ ఎత్తున గోమాంసం తరలించి నిల్వ చేయడంపై కేసులు నమోదైనప్పటికీ ప్రభుత్వం దీని వెనుక ఉన్న పెద్ద తలకాయలను పట్టుకోవడం లేదని, వారిని కాపాడే ప్రయత్నం చేస్తుందంటూ పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికే ఈ విషయంపై రాష్ట్రవ్యాప్తంగా హిందూ సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.సనాతన ధర్మం అంటూ ఎప్పుడు చెప్పే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ కేసు విషయంలో అంత సీరియస్ గా లేకపోవడం పట్ల విమర్శలు వచ్చి పడుతున్నాయి.అటు రాష్ట్ర ప్రభుత్వం కూడా సాధారణ కేసు లాగా ఈ కేసును కూడా తీసుకోవడం పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అలాగే పోలీసులు కూడా ఈ కేసు విషయంలో విచారణ వేగవంతం చేయకపోవడం పట్ల హిందూ సంఘాలు ధ్వజమెత్తుతున్నాయి.ఎప్పుడు లేని విధంగా ఇంత భారీ ఎత్తున విశాఖలో ఆనందపురం లో ఒక కోల్డ్ స్టోరేజీలో గోమాంసం నిల్వ చేయడం జరిగితే దానిపై సమగ్ర విచారణ జరపకుండా విచారణలో జాప్యం చేయడం ఎవరిని రక్షించడానికి ప్రతిపక్ష పార్టీల నేతలు కూడా మండిపడుతున్నారు.ఇదిలా ఉండగా సోమవారం ఆ కోల్డ్ స్టోరేజ్ వద్ద హిందూ సంఘాలు ఆందోళన వ్యక్తం చేశారు.ఆ స్టోరేజ్ కి తాళం వేసి వదిలేసారని పూర్తిస్థాయిలో సీజ్ చేయకుండా వదిలేయడం వల్ల అక్కడ కోల్డ్ స్టోరేజ్ నిర్వాహకులు తమ పనులు ఏరాటంకంగా చేసుకు పోతున్నారని ఆరోపిస్తున్నారు.విశాఖ ఆనందపురం మండలం శొంఠ్యాం లో ఉన్న శ్రీ మిత్రా మెరైన్ ఎజన్సీ కోల్డ్ స్టోరేజ్ గోమాంసం నిల్వల నేపథ్యంలో సోమవారం విశ్వ హిందూ పరిషత్ ధార్మక సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అందోళన చేపట్టారు.వారిని అడ్డుకోవటానికి పోలిసులతో మోహారించి వారిని లోపలికి వెళ్ళకుండా గేటు ముందే నిలివేసారు పోలీసులు.గేటు ముందు గోమాంసం సంబందిత వ్యక్తి పై కఠిన చర్యలు తీసుకోవాలని అలాగే స్టోరేజ్ యాజమాన్యం పై కేసులు నమోదు చేయాలి డిమాండ్ చేసారు.లోపలి వెళ్ళెందుకు కాసేపు పోలిసులతో వాగ్వివాదం చేసారు. లోపల ఉన్న అసలు గోమాంసం ఉందా లేదా అని మాకు అబుమానాలు ఉన్నాయి.మమల్ని లోపలికి తీసుకోని వెళ్ళి చూపించాలని వారు పోలిసులతో వాగ్వాదానికి దిగారు.కొంత సమయం తరువాత ఎసిపి అప్పలరాజుతో మాట్లడిన సిఐ వాసు నాయుడు ఐదుగురిని లోపలికి అనుమతించారు.వెళ్ళి వచ్చిన లోపల గో మాంసం సంబందించిన సరైన చర్యలు తీసుకోలేదని అదే ప్రాంతం చేపల ట్రే లు అక్కడ ఉన్నాయని అ గోమాంసం కి ఎటువంటి సీల్ లేదన్నారు.కేవలంన ఒక తాళం వేసి ఉంది.గో మాంసం ఉన్న ప్రాంతానికి రెండు వైపుల దారి ఉందని మైనస్ 30 సెల్సియస్ డ్రిగిల తో ఉందని లోపలి కి వెళ్ళిన వారు తెలిపారు.పది హేను రోజుల్లో స్టోరేజ్ ను సీజ్ చేయాలి దోషులను సైతం అరెస్టు చేయాలని అలా జరగని తీవ్ర స్థాయిలో ఆందోళనలు, రాస్తా రోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

**అక్రమంగా గోమాంసం విశాఖ ప్రధాన కేంద్రంగా తరలించడం దారుణం..**

అక్రమంగా గోమాంసం విశాఖ ప్రధాన కేంద్రంగా తరలించడం దారుణమని బీజేపీ ధార్మిక సెల్ కో కన్వీనర్ విజయ శంకర్ ఫణీంద్ర పేర్కొన్నారు.కేసు నమోదు చేసిన సరే దీనిపై ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. హిందూ ధర్మం ప్రకారం గోమాత అంటే మరో అమ్మ అని చెప్పారు. అక్రమంగా గో మాంసం విశాఖ ప్రధాన కేంద్రంగా తరలించడం దారుణమన్నారు. ఈ కేసు విషయంలో పోలీసులపై రాజకీయ ఒత్తిడి తీసుకువస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పవన్ కళ్యాణ్ సనాతన ధర్మాన్ని కాపాడాలని కోరుకుంటున్నామని తెలిపారు.దీనిపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ కూడా వెంటనే స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు.రాష్ట్ర హెూం మంత్రి పెదవి విప్పకపోతే తమ ఆందోళనలో తీవ్రతరం చేస్తామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కి పారిశ్రామిక అభివృద్ధి తో పాటుగా సామాజిక అభివృద్ధి కూడా ఉండాలన్నారు. ఇప్పటి వరకు స్దానిక ఎంఎల్ఏ కాని స్దానిక ప్రజా ప్రతినిధులు ఎవరు స్పందించక పోవటం విచిత్రంగా ఉందన్నారు. కోల్డ్ స్టోరేజ్ లో గో మాంసం సీజ్ చేసామంటున్నారు కాని అటువంటిది లేదని తెలియజేశారు.తక్షణమే స్టోరేజ్ ని సీజ్ చేయాలని బాదితులు అధికార పార్టీ వారైనా అరెస్టు చేయాలని డిమాండు చేసారు.

**15 రోజుల్లో సీజ్ చేయకపోతే రాష్ట్ర రోకోలు నిర్వహిస్తాం..**

15 రోజుల్లో సీజ్ చేయకపోతే రాష్ట్ర రోకోలు నిర్వహిస్తామని విశ్వహిందూ పరిషత్ సమరసత అభియాన్ ఉత్తరాంధ్ర ప్రముఖ్ మీసాల రవీంద్ర తెలిపారు. హిందువులు ఆరాధించే గోవులను వధించి ఇలా ఆ గోవుల మాంసాన్ని ఇతర దేశాలకు ఎగుమతి చేయడం దుర్మార్గమని ధ్వజమెత్తారు. ఈ కోల్డ్ స్టోరేజ్ వ్యవహారంలో వెనుక ఉన్న వ్యక్తులను ఎందుకు శిక్షించడం లేదని ప్రశ్నించారు. వీళ్ళ వెనుక ఏ రాజకీయ నాయకులు ఉన్న వారిని వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు.

**భీమిలి ఎమ్మెల్యే గంటా స్పందించాలి..**

భీమిలీ నియోజకవర్గ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పరిధిలో జరిగిన ఇప్పటివరకు ఆయన ఈ వ్యవహారంపై సీరియస్ గా స్పందించుకోవడం పట్ల హిందూ సంఘాల ప్రతినిధులు మండిపడుతున్నారు. అటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఇటు బిజెపి రాష్ట్ర అధినేత పివిఎన్ మాధవ్ వంటి వారు స్పందిస్తూ ఉంటే స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు స్పందించకుండా మౌనం వహించడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు.రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ కేసు వ్యవహారంలో గంటా శ్రీనివాసరావు మెతకవయిత్రి ప్రదర్శించడం అనుమానాలకు తావిస్తుందని తెలియజేశారు.ఇప్పటికే కూటమి పార్టీలకు చెందిన ఒక పార్టీ కి సంబంధించిన వ్యక్తి ఈ కోల్డ్ స్టోరేజ్ నడుపుతున్నట్లు ప్రచారం జరుగుతుందని చెప్పారు.ఇప్పటికైనా గంటా శ్రీనివాసరావు స్పందించి తన అభిప్రాయాన్ని వెల్లడించాలని స్పష్టం చేశారు.

# మహిళ కిడ్నాప్..నకిలీ నోట్ల కలకలం..!!

(క్రైం బ్యూరో, మధురవాడ : మేజర్ న్యూస్)

ఒకపక్క మహిళ కిడ్నాప్..మరోపక్క నకిలీ నోట్ల కలకలం..!!విశాఖలో సంచలన రేపిన సంఘటన..!పోలీసు విచారణలో ఒక కేసుతో మరొక కేసు లింకు ఉండటం..పోలీసులు అవాక్కవ్వడం.. వరుసగా జరిగిపోయాయి..పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న ఈ ఘటనలు స్థానికంగా కలకలం రేపాయి. ఒక కేసులో బాధితులు నిందితులుగా మారితే..మరో కేసులో నిందితులే బాధితులుగా మారిన వైనం చోటుచేసుకుంది.ఇక పూర్తి వివరాల్లోకి వెళితే...మధురవాడ పీఎం పాలెం పరిధిలో ఆదివారం సాయంత్రం ఒక మహిళ కిడ్నాప్ కు గురైంది.ఆమెను కిడ్నాప్ చేసిన వ్యక్తులు గోపాలపట్నం తీసుకెళ్లి ఆమెపై భౌతికంగా దాడి చేశారు.తమకు ఇవ్వాల్సిన డబ్బులే కొట్టి కొన్నాళ్ల నుంచి తమను తప్పించుకుని తిరుగుతున్న ఆమె ఎక్కడ ఉంటున్నది తెలుసుకొని కిడ్నాప్ చేశారు. తర్వాత ఆమె ఇంట్లో బ్యాగుల్లో భారీ ఎత్తున కనిపించిన నగదు నకిలీ కరెన్సీ అని తెలిసి ఒక్కసారిగా అవాక్కయ్యారు.వారి నుంచి తప్పించుకో వచ్చిన ఆ మహిళ పీఎం పాలెం పోలీసులకు దెబ్బలతోనే వెళ్లి తనను కిడ్నాప్ చేసి చావ కొట్టారంటూ పోలీసులు ఫిర్యాదు చేయడం జరిగింది.అసలు ఏం జరిగిందని దానిపై పోలీసులు కేసు నమోదు చేసి పూర్తిస్థాయిలో విచారణ చేపట్టారు.గోపాలపట్నం ప్రాంతానికి చెందిన ప్రమీల అక్కడ డ్వాక్రా మహిళా సంఘానికి ప్రెసిడెంట్గా వ్యవహరిస్తూ ఉండేది.తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలన్న అత్యసుకుపోయి అందరి దగ్గర అప్పులు చేసింది, ఎక్కువగా లోన్లు కూడా తీసుకోవడం జరిగింది.అయితే ఎవరికీ కూడా డబ్బులు తిరిగి ఇచ్చేది కాదు. దీనికి తోడు రియల్ ఎస్టేట్ వ్యాపారం అంటూ ముందుకు వచ్చి మరి కొంత మందిని మోసం చేసింది.తన పేరు మీద భూములు ఉన్నాయని వాటిని తక్కువ అమౌంట్ కు అమ్మేస్తానంటూ నమ్మబలికి కొంతమంది వద్ద డబ్బులు తీసుకోవడం.సంవత్సరాలుగా గడుస్తున్న ఆ భూమి వారికి అప్పగించకపోవడంతో పోవడంతో తాము మోసపోయామని గ్రహించి ఆమెపై ఒత్తిడి తీసుకొచ్చారు బాధితులు. వారి నుంచి తప్పించుకోవడానికి ప్రమీల గోపాలపట్నం నుంచి బయటికి వచ్చేసింది. ఎవరికి తెలియకుండా కొన్నాళ్లు అజ్ఞాతంలోకి వెళ్ళింది. 2018లో గోపాలపట్నం సంబంధించిన ఒక కుటుంబానికి రాజాంలో ఒక స్థలం అమ్మి పెడతాం అంటూ భారీగా డబ్బులు తీసుకుంది. ఆ ఫ్యామిలీ మాత్రం ఆమెను కొన్నాళ్లగా వెతుకుతూ వస్తున్నారు.చివర కామెంట్ మధురవాడ ప్రాంతంలో గల బియ్యం పాలెం లాస్ట్ బస్ స్టాప్ దగ్గర స్టార్ లైట్ ఓషన్ అపార్ట్మెంట్లో ఒక ఇల్లు అద్దెకు తీసుకుని సింగల్ గా ఉన్నట్లు



తెలుసుకున్నారు.వెంటనే ఆదివారం సాయంత్రం ఐదు ఆరుగురు వ్యక్తులు కార్లో వచ్చి ఆమెను బలవంతంగా అక్కడి నుంచి గోపాలపట్నం తీసుకెళ్లారు.అక్కడ రాత్రంతా ఆమెపై భౌతికంగా దాడి చేశారు.ఆమె బాధితులు ఆడ మగ అనే తేడా లేకుండా అందరూ ఆమెను తీవ్రంగా కొట్టారు.అక్కడి నుంచి ఇద్దరు ఆమె ఇంటి తాళం తీసుకొచ్చి పీఎం పాలెం లో గల ఆమె ఇల్లు ఓపెన్ చేసి తనిఖీ చేస్తుండగా ఒక బ్యాగుతో భారీ ఎత్తున నగదు కనిపించింది.వెంటనే భయపడి వారు ఆ ఇంటి తాళం లాక్ చేసి తిరిగి గోపాలపట్నం వెళ్ళిపోయారు.తర్వాత ఆమెను గోపాలపట్నం నుంచి పీఎం పాలెం లో గల ఆమె ఇంటికి తీసుకొచ్చారు.మీ ఇంట్లో డబ్బులు ఉన్నాయి కదా ఆ డబ్బులు మాకు ఇచ్చేస్తే ఈ విషయం పోలీసులకు కూడా చెప్పమని ఆమెతో అన్నారు. సరైన సమయం చూసుకొని ఆమె వారి నుంచి రాత్రి 11:30 సమయంలో అక్కడి నుంచి తప్పించుకుని వెళ్ళిపోయింది.వెంటనే తనను కిడ్నాప్ చేసి, చంపడానికి ప్రయత్నించారంటూ తనపై ఉన్న గాయాలను పోలీసులకు చూపిస్తూ పీఎం పాలెం పోలీసులకు ఫిర్యాదు చేసింది.అయితే ఆమెను కిడ్నాప్ చేసిన వ్యక్తులు అంతకుముందే వచ్చి తమను ఆమె మోసం చేసిందని ఆమెపై ఫిర్యాదు చేసినట్లు తెలుస్తుంది.బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆమె ఇంటికి వెళ్లి తనిఖీ చేయగా ఒక బ్యాగులో నాలుగైదు కట్టలు కరెన్సీ కనిపించడంతో దానిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం ఆ కరెన్సీ 30 లక్షలు ఉన్నట్లు పోలీసులు తెలుసుకున్నారు.మొదటగా అది నకిలీ కరెన్సీ అని పోలీసులు భావించారు.తీరా ఆ నోట్లను తనిఖీ చేయగా చిన్నపిల్లల ఆడుకునే చిల్డ్రన్స్ బ్యాంకు నోట్లని తేలింది.ఆ నోట్లపై జీరో జీరో అనే నెంబర్లతో పాటు చిల్డ్రన్స్ బ్యాక్ ఆఫ్ ఇండియా అని రాసి ఉంది.అవి నకిలీ కరెన్సీ కాకపోవడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ డమ్మీ కరెన్సీ నోట్లు చూపించి ఆమె అందర్నీ మోసం చేసినట్లు తెలుసుకొని పోలీసుల అవాక్కయ్యారు.వరైనా గట్టిగా నిలదీసి అడిగితే చిన్నపిల్లలు ఆడుకునే డమ్మీ కరెన్సీ నోట్లు చూపించి మోసం చేస్తూ ఉండేది.రాజాం, సరుబుజ్జిలి ప్రాంతాలలో అలాగే కొంతమందిని కూడా మోసం చేసినట్లు తెలుస్తోంది.రాజాంలో కొందరు ఇటువంటి మోసం చేసిన నలుగురు వ్యక్తులు ఈ డమ్మీ నోట్లు ఆమెకి ఇచ్చినట్లు తెలుస్తుంది.అయితే పోలీసులు మొదటగా కిడ్నాప్ కేసు వ్యవహారానికి సంబంధించి కేసు నమోదు చేసినట్లు తెలుస్తుం ది.ఆమెను కిడ్నాప్ చేసి గోపాలపట్నం తీసుకెళ్లి అక్కడ ఆమెను కొందరు దారుణంగా కొట్టడం జరిగింది. ఆ దెబ్బల తోనే పోలీస్ స్టేషన్ కి వచ్చి ఫిర్యాదు చేయడం జరిగింది. ఆమె అందరి దగ్గర అప్పులు చేసి అవి తీర్చకు ండా తప్పించుకుని తిరుగుతుండడం తప్పు అయినప్పటికీ కూడా బాధితులు ఆమెను కిడ్నాప్ చేసి తీసుకెళ్లి హింసించి కొట్టడం కూడా తప్పేనని పోలీసులు భావిస్తున్నారు.ప్రస్తుతం కేసు విచారణలో ఉన్నట్లు తెలుస్తుంది.పీఎంపాలెం పోలీసుల పనితీరు ను సీపీ శంఖబత్రబాగ్చి అభినందించారు.

## మార్గశిర మాసోత్సవాలన విజయవంతంగా నిర్వహించాలి..

మొదటిపేజీ తరువాయి

అధికారులు సన్నద్ధం కావాలని, పనులను నిర్ణీత సమయానికి పూర్తి చేయాలని అధికారులను విశాఖ కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. భక్తులకు ప్రశాంత వాతావరణంలో దర్శనాలు కల్పించాలని, నాణ్యమైన అన్నప్రసాదం అందించాలని హితవు పలికారు.మార్గశిర మాసోత్సవ ఏర్పాట్లను సోమవారం సాయంత్రం పరిశీలించిన ఆయన అక్కడ పరిస్థితులను గమనించారు. ధర్మదర్శనం క్యూలైన్లతో పాటు ఇతర క్యూలైన్లను, భక్తుల తాకిడికి అనుగుణంగా ఏర్పాట్లు ఉన్నాయా లేదా అనే అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. మార్గశిర మాసోత్సవాల నిర్వహణకు సంబంధించి ఆలయ అధికారులు అనుసరించబోయే విధానాలపై ఆరా తీశారు. ఆలయ పరిసరాల్లో ఉన్న అన్ని ద్వారాల వద్ద గేట్లు, క్యూలైన్ల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సంబంధిత మ్యాపులను పరిశీలించారు. గత పొరపాట్లను పునరావృతం కాకుండా మార్గశిర మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని పేర్కొన్నారు. అమ్మవారి విశిష్టతను కాపాడుతూ భక్తులకు తగిన విధంగా మౌలిక వసతులు కల్పించాలని, దర్శనాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అన్ని విభాగాల అధికారులతో సమావేశం అయిన క్రమంలో వివిధ అంశాలపై దిశానిర్దేశం చేశారు.

## పాత్రికేయులకు ఏఐ శిక్షణ తరగతులు సర్టిఫికేట్స్ ప్రధానం

### ఎల్. బి. కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ జి. మధుకుమార్

**విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 17, మేజర్న్యూస్:** డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ ల్యాబ్ తరగతి గదిలో పాత్రికేయుల ప్రతినిధులు కు స్టాఫ్ రిపోర్టర్లకు, జర్నలిజం విద్యార్థులకు ఏఐ శిక్షణా తరగతులు సోమవారం ఉదయం 10 గంటల నుంచి 1 గంట వరకు అందించారు. రేషోర్స్ ఎడిటర్ ఇన్వెస్టిగేషన్ టైమ్స్



ఆఫ్ ఇండియా, సర్టిఫైడ్ ఎడిఐఆర్ఎ ట్రైనర్ అందించారు. ఈసందర్భంగా ఎడిటర్ రిసోర్స్ పర్సన్ గా సుధాకర్ రెడ్డి ఉడుముల పాఠ్యాంశంలో భాగంగా ఆర్టిఫిసియల్ ఇంటిలిజెన్స్ ఉపయోగాలు, న్యూస్ ఎడిటింగ్, ఏఐ టెక్నాలజితో వీడియో ఎడిటింగ్, న్యూస్ సేకరణ, వెబ్సైట్ ల ద్వారా న్యూస్ సేకరణ, జెమిని, గోగుల్ వంటి మీడియా సాధనాలు వాటి ఉపయోగాలు గురించి వివరించారు. ఈ సందర్భంగా 50 మందికి పైగా తరగదులుకు హాజరవ్వగా సర్టిఫికేట్లు ప్రధానం చేసారు. డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ జి. మధుకుమార్ సూర్య దినపత్రిక స్టాఫ్ రిపోర్టర్ డాక్టర్ సత్యనారాయణకు కౌన్సిల్ ఫర్ స్కిల్స్ అండ్ కంపెయన్సీస్ సర్టిఫికేట్ ను అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సదస్సు లో. శిక్షణ అందించిన ఎడిటర్ ఇన్వెస్టిగేషన్ టైమ్స్ ఆఫ్ ఇండియా, సర్టిఫైడ్ ఎడిఐఆర్ఎ ట్రైనర్ సుధాకర్ రెడ్డి ని అభినందించారు.

## కలెక్టర్ గారూ ప్రజల పిర్యాదులకు పరిష్కారం ఎక్కడ...?

**విశాఖ సిటీ, నవంబర్ 17, మేజర్న్యూస్:** పాలకులు ఎవరైనా అధికారులు వారి సేవాలు ప్రజలకు చిరస్మరణీయం కావాలి. పాలకులు ప్రతీ ఐదేళ్లకు వస్తారు పోతారు. అధికారులు సిబ్బంది మాత్రం ప్రజలతో పదికాలాల పాటు ఉంటారు. పూర్వం అధికారులు ప్రజలకు కష్టం కలగకుండా ఆగమేఘాలపై పనిచేసి పెట్టేవారు. నేటి ప్రభుత్వ యంత్రాంగంలో ఉన్న అధికార్లు, సిబ్బంది మాత్రం అయితే నా కేంటి దొరణలో ప్రజలను అష్టకష్టాలకు గురిచేస్తున్నారు. విశాఖపట్నం జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ప్రజా సమస్యల పరిష్కారం అంటూ అధికారులపై అరిసినట్లు... సమస్యలు పరిస్కారం అయినట్లు కవరింగ్ చేస్తున్నారు తప్ప వాస్తవంగా ప్రజల సమస్యలు పరిష్కారం సున్నా. జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరిద్ర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ లు పత్రికా పులులు తప్పా వారివద్ద పరిష్కారం ఉండదని ప్రజలు వాపోతున్నారు. ఒకసారి తమ వద్దకు వచ్చిన పిర్యాదు దారు మళ్ళీ మళ్ళీ వారివద్దకు అదే సమస్యపై వస్తున్నా క్రింది స్థాయి అధికారులను పిలిచి విచారించే పని జరగడం లేదని ప్రజల అభియోగం. పిర్యాదు పరిష్కారంలో ఎక్కడ లోపం జరుగుతుందో కనిపెట్టనంతవరకు ప్రజలు అధికారులను తిట్టుకుంటూ తుమ్ముకుంటూ తిరగడం తప్ప ఒరిగేదేమీ ఉండదు. అధికారుల పని తీరువలన ప్రభుత్వానికి చెడును మూటకడుతున్నారు. ప్రతీ సోమవారం పిజియర్ఎస్ పేరుతో ప్రజలనుండి జిల్లా యంత్రాంగం వినతులు స్వీకరిస్తుంది. ఇందులో పరిష్కారం అయినవి చెప్పమంటే వేలు పై లెక్కపెట్టవచ్చు. జిల్లాలో చదువుకున్నవారు.. తమ పిర్యాదులను తాము రాసుకొని పిర్యాదుచేసేవారి పరిస్థితి ఇలా ఉంటే ఇక పిర్యాదు కూడా రాయడం రానివారు,ఇతరులపై ఆధారపడినవారి పరిస్థితి ఎలా ఉంతుందో జిల్లా కలెక్టర్ కు అర్ధం కావాలి. జిల్లా కలెక్టర్ పిర్యాదులకు శాశ్వత పరిష్కారం చూపని అధికారులపై చట్టం ప్రయోగిస్తే తప్ప వారికి పట్టిన మల బద్ధకం వదలదు, ప్రజలకు న్యాయం జరగదని పిర్యాదు దారులు బలంగా కోరుకుంటున్నారు. ప్రజల సొమ్ముతో జీతాలు పొందుతున్నామనే స్పృహ కోల్పోతున్నారు.

**కొర్రీలపై కొర్రీలు:** చాలా మంది సమస్యదారులు నేరుగా జిల్లా కలక్టర్ నిర్వహిస్తున్న పిజిఅర్ఎస్ కు రావడం లేదు. ఇలా వచ్చిన వారు చాలా అరుదుగా ఉన్నారు. ముందు స్థానిక ఆఫీసుల్లో పిర్యాదులు చేసి కష్టమైన నష్టమైన స్థానిక అధికారికి సిబ్బందికి చేయి తడపడానికి సిద్ధపడి తిరుగుతున్నారు. అయినా స్థానిక అధికారులు పిర్యాదుదారు స్థాయి చూడకుండా అధికారి స్థాయి చూడమన్నప్పుడు సమస్య ఉత్ప న్నమౌతోంది. ఎన్ని సార్లు కార్యాలచుట్టు తిరిగిన పరిష్కారం కానప్పుడు కలక్టర్ నిర్వహిస్తున్న పిజిఅర్ఎస్ కు వస్తున్నారు. జిల్లా కలక్టర్ కు పిర్యాదు వచ్చినప్పుడు ప్రత్యేక అధికారిని నియమించడమో లేదా తనే నేరుగా విచారించడమో జరగాలి. అలా కాకుండా మొక్కుబడిగా పిర్యాదుల స్వీకరణ జరపడంతో ఎక్కడ సమస్యలు అక్కడే ఉంటున్నాయి. విశాఖ జిల్లా లో అత్యధికంగా భూ సమస్యలపై పిర్యాదులు వస్తున్నాయి. ఇందులో అధికారుల తప్పిదాలు కొన్నయితే మరికొన్ని ప్రజలకు అవగాహణ లేక కొన్ని. ఏది ఏమైనా పరిష్కారం చూపవలసిన అధికారులు బేరం కుదిరితే ఒకలా బేరం కుదరకుంటే సివిల్ వివాదం అంటూ పక్కన పెట్టేస్తున్నారు. బంజరు భూముల సమస్యలపై కూడా ఇదే ధోరణి ప్రదర్శిస్తున్నారు.

**కార్యాలయాల్లో పైరవీల పరిష్కారం:** ప్రజల సమస్యలపై దృష్టికంటే పైరవీల ఫైల్స్ మాత్రమే పరిస్కరించబడుతున్నట్లు ప్రజల నుండి అరోపణలు వినిపిస్తున్నాయి. యే కార్యాలయానికి వెళ్ళినా ఇదే శబ్ధం వినిపిస్తూ ఉంది. ముఖ్యంగా విశాఖ జిల్లాలో ఉన్న అన్ని మండలాల్లో భూములు విపరీతమైన ధరలు పలుకుతున్నాయి. ధరల పెరుగుదలతో అందరూ దృష్టి భూములు పైరవీలపైనే కొనసాగుతుంది. రాజకీయ నాయకులు మండల, జిల్లా స్థాయి అధికారులపై ఒత్తిడి చేసి పైరవీలు నడుపుతున్నారని విమర్శలు నడుస్తున్నాయి. రాజకీయ అనుయాయుల భూ సమస్యల పరిష్కారం పెట్టుకుంటేనే నాలుగు రాళ్లు వెనకేసుకోవచ్చనే ధోరణి అధికారుల్లో ఉంది. అందుకే ప్రజల సమస్యలను పక్కన పెట్టి భూమూలకు సంబంధించిన ఫైల్స్ చక్కబెడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. అవే భూ సమస్యలపై పేదలు పిర్యాదు ఇచ్చి పరిస్కరించమంటే కనీసం విచారణ చేయటం లేదని విమర్శలు ఉన్నాయి.

**జనన, మరణ ధృవీకరణ:** వివిధ గ్రామాల్లో ప్రజలకు అవగాహణ లేక జన్మించిన లేదా మరణించిన వెంటనే ధ్రువపత్రం తీసుకోవాలని అవగాహణ లేక కొంతమంది ఉన్నారు. ఫ్యామిలీ సర్టిఫికెట్ కోసం రోజుల తరబడి కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటున్నారు. ఎన్ని రోజులు తిరిగినా స్థానిక రెవెన్యూ,పంచాయతీ సిబ్బందికి రేపు రా అనే మాట ఊత పథం అయిపోయింది. సంబంధిత సిబ్బంది కార్యాలయాల్లో అందుబాటులో ఉండరు... ఫోన్ చేస్తే సమాధానం ఉండదు. క్రింది స్థాయి సిబ్బందితో ప్రజలు ఎగలేక నలిగిపోతున్నారు. జిల్లా కలక్టర్ క్రింది స్థాయి సిబ్బందికి ప్రజల పట్ల యెలా మసులు కోవాలో శిక్షణా తరగతులు నిర్వహించాలని చాలామంది అభిప్రాయ పడుతున్నారు.

**పిర్యాదుదారులను సంప్రదించకుండానే మూసివేత:** గత ప్రభుత్వంలో ప్రజలకు అడిగే ధైర్యం లేదు... అడిగినా పట్టించుకున్న నాదుడే లేడు. ప్రస్తుతం ఉన్న చంద్రబాబు నాయకత్వంలో ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరిస్తుందనీ ప్రజలు ఆనేక ఆశలతో ఉన్నారు. గత కొంత కాలంగా ప్రజలు తమ సమస్యలపై ఇస్తున్న పిర్యాదులు పరిష్కార తీరు తెన్నులు చూస్తు ఁటే ప్రజల నుండి ప్రభుత్వంపై ఇషాడింపు, ద్వేషం పెరుగుతుంది. ప్రజలు యిచ్చిన పిర్యాదులపై ఎటువంటి విచారణ జరపకుండానే సమస్య పరిష్కారం అయినట్లు ముగిస్తున్నారు. క్షేత్ర స్థాయిలో విచారణ జరపకుండానే పరిష్కారం అయ్యిందని పిర్యాదుదారునికి సమాచారం రావడంతో తనను సంప్రదించకుండానే ఎలా పరిష్కారం అయ్యిందని అవాక్కువుతున్నారు.




## శ్రీ కోటదుర్గ అమ్మవారిని తాకిన సూర్యకిరణాలు



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండ శ్రీకోటదుర్గమ్మ వారిపై ఆదివారం సూర్యకిరణాలు స్పర్శ అద్భుతం ఆవిష్కృత మైంది. ఉదయాన్నే దర్శనం కోసం వచ్చిన భక్తులు అమ్మవారిపై సూర్యకిరణాలు స్పర్శించటం చూసి తన్మయానికి లోనయ్యారు. ఈ విషయం తెలుసుకున్న భక్తులు అత్రుతగా అమ్మవారికి ఆలయానికి చేరుకుని దర్శనానికి ఆసక్తి చూపారు. ప్రధాన అర్చకులు దార్లపూడి లక్ష్మీప్రసాద శర్మ మాట్లాడుతూ అమ్మవారిపై సూర్యకిరణాలు స్పర్శన అద్భుతమని అభివర్ణిం చారు. ఇలా జరగడంతో అందరికి మంచి జరుగుతుందన్నారు.

# శిఖపరువు జలపాతం ప్రారంభం

### పర్యాటక అభివృద్ధికి నూతన శకం

### స్త్రీ శిశు సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ శాఖ మాత్యులు గుమ్మిడి సంధ్యారాణి

### గిరిజనుల ఆధ్వర్యంలో పర్యాటక అభివృద్ధి : జిల్లా కలెక్టర్ డా ఎన్ ప్రభాకర రెడ్డి



**పాచిపెంట / సాలూరు, నవంబర్ 17 :** సాలూరు నియోజకవర్గంలో ప్రకృతి రమణీయత ఉట్టిపడే శిఖపరువు వాటర్ ఫాల్స్‌ను సోమవారం ఘనంగా ప్రారంభించారు. గిరిజన శాఖా సంక్షేమ మంత్రి గుమ్మడి సంధ్యారాణి చేతుల మీదుగా ఈ జలపాతం పర్యాటకులకు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. ఈ ప్రారంభోత్సవం పట్ల స్థానికులు, పర్యాటకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గిరిజనుల భాగస్వామ్యంతోనే అభివృద్ధి ?ఈ జలపాతాల అభివృద్ధిలో గిరిజనుల భాగస్వామ్యం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. గిరిజనులే స్వయంగా తమ పరిధిలో దుకాణాల ఏర్పాటు నుంచి మౌలిక సదుపాయాల కల్పన వరకు అన్ని ఏర్పాట్లు చేశారని, ఇది వారి సహజ సిద్ధమైన ఆలోచనల నుంచి పుట్టిందని మంత్రి వివరించారు. ఇక్కడికి వచ్చే పర్యాటకులకు ప్రాథమిక సౌకర్యాలన్నీ అందుబాటులో ఉన్నాయి. ఎవరికైతే సినిమాలే తప్ప వేరే వినోదం లేదో, ఇప్పుడు ఒక్కొక్క జలపాతం తెరుచుకుంటుండడం వారికి ఎంతో సంతోషాన్ని ఇస్తోంది," అని ఆయన పేర్కొన్నారు. ? జిల్లాలో పలు జలపాతాలను ప్రారంభించడం జరిగిందని, ఇటీవల ఐటిడిఏ సీతంపేటలో ప్రారంభించిన 'టూరిజం స్టార్ట్స్ ఇన్' కార్యక్రమం నుంచి పర్యాటకానికి భారీ స్పందన వస్తోందని మంత్రి తెలిపారు. ఈ ప్రాంత సహజ సిద్ధమైన అందాలను వీక్షించడానికి ఇతర జిల్లాల నుంచి వేలాదిగా ప్రజలు తరలివస్తున్నారు. ?సిఖ పరువు జలపాతాలు చాలా సహజంగా, గిరిజనుల మహాల్‌లో ఉండేంత స్వచ్ఛతతో ఉన్నాయని, ఇలాంటి జలపాతాలను గతంలో ఎక్కడా చూసి ఉండరని మంత్రి అన్నారు. ?మంత్రి పర్యాటకులందరికీ స్వాగతం పలికారు, జలపాతాల వద్ద చేసిన ఏర్పాట్లను చూసి, ఆనందించాలని కోరారు. జిల్లాలో మరిన్ని జలపాతాలను కూడా ప్రారంభించడానికి సన్నాహాలు జరుగుతున్నట్లు వెల్లడించారు. జిల్లా కలెక్టర్ డా ఎన్ ప్రభాకర రెడ్డి మాట్లాడుతూ సాలూరు నియోజకవర్గంలో సిఖపరువు జలపాతాలను రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ శాఖ మాత్యులు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందని, ఈ జలపాతాల వద్ద పర్యాటక వసతులను కల్పించడంలో గిరిజనుల భాగస్వామ్యం ముఖ్యపాత్ర వహిస్తోందన్నారు. గిరిజనుల ఆధ్వర్యంలోనే ఇక్కడ షాపుల ఏర్పాటుతో పాటు అన్ని మౌలిక సదుపాయాల కల్పన జరిగింది. పర్యావరణానికి భంగం కలగకుండా సహజంగా ఉండే విధంగా అన్ని ఏర్పాట్లు చేశామని, గిరిజన ప్రాంతాల స్వచ్ఛత ఇక్కడ ప్రతిబింబిస్తుందని మంత్రి తెలిపారన్నారు. ఇక్కడికి వచ్చే పర్యాటకులందరికీ ప్రాథమిక సౌకర్యాలు అందుబాటులో ఉంచామన్నారు. జలపాతాలు ప్రారంభం కావడంపై ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. కేవలం సినిమాలు తప్ప వేరే వినోదం లేని తమకు, ఇలాంటి రిక్రియేషన్ అందుబాటులోకి రావడంపై సానుకూల అభిప్రాయం వ్యక్తం చేశారన్నారు. జిల్లాలో మరిన్ని వాటర్‌ఫాల్స్‌ను ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నట్లు మంత్రి ప్రకటించారన్నారు. ఇప్పటికే



పలు జలపాతాలను ప్రారంభించామని, ఇటీవల ఐటిడిఏ సీతంపేటలో టూరిజం సీజన్ ప్రారంభ కార్యక్రమాన్ని కూడా నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమం ప్రారంభించిన తర్వాత పక్క జిల్లాల నుంచి వేలాదిగా పర్యాటకులు సిఖపరువు జలపాతాలను సందర్శించడానికి వస్తున్నారన్నారు. ఈ సహజ సిద్ధమైన జలపాతాలను సందర్శించి, ఇక్కడి ఏర్పాట్లను చూసి, ఆనందించాలని ఆయన ప్రజలను ఆహ్వానించారు.

## పెద్దూరులో గ్రామస్తులు సహకారంతో వనభోజనాలు

### ఉప సర్పంచ్ తెర్లి ఎల్లంనాయుడు ఆధ్వర్యంలో వన భోజనాలు



**గరుగుబిల్లి, నవంబర్ 17, మేజర్ న్యూస్ :** కార్తీకమాసం ఆఖరి సోమ వారం సందర్భంగా సందర్భంగా మండల పరిధిలోని ఆయా గ్రామా లలో వనభోజనాలు కార్యక్రమం నిర్వహించారు. ఈమేరకు ఆయా గ్రామాల సమీపంలోని మామిడి తోటల్లో వనభోజనాలు కార్యక్రమంను నిర్వహించారు. కార్తీక మాసం ఆఖరి సోమవారం సందర్భంగా నిర్వహించిన వనభోజనాలు కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదంను స్వీకరిం చారు. మండల పరిధిలోని పెద్దూరు గ్రామంలో గ్రామస్తులు సహకారంతో గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ తెర్లి ఎల్లంనాయుడు ఆధ్వర్యంలో వన భోజనాలు కార్యక్రమంను నిర్వ హించారు. ఈకార్యక్రమంలో మర్రాపు శ్రీనివాసరావు, కల్లూరి సింహాచలం మాస్టారు, గుంట్రెడ్డి జగన్నాథం నాయుడు, గంట సింహాచలంనాయు డు, తెర్లి వసంతకుమార్, మర్రాపు సత్యంనాయుడు మాస్టారు, బొబ్బిలి పెదబాబు తదితరులు పాల్గొన్నారు. శివ్వాం, రావుపల్లి, తదితర గ్రామాల్లో సోమవారం పెద్ద ఎత్తున వనభోజ నాలు కార్యక్రమాలు జరిగాయి. అదే విధంగా ఆయా గ్రామాల్లోని శివాల యాల్లోని ఆలయ ప్రాంగణాల్లో అన్న సమారాధన కార్యక్రమంను నిర్వహించారు.

## పార్వతి పరమేశ్వరుల కళ్యాణానికి తరలివచ్చిన భక్త కోటి





**పాచిపెంట, నవంబర్ 17, మేజర్ న్యూస్ :** కార్తీక మాసం నాలుగవ సోమవారం కావడంతో పారమకొండ సైవక్షేత్రం వేలాదిమంది భక్తులతో కిటికీటలాడింది. అది దంపతులు భక్తుల ఆరాధ్య దేవతలుగా పేరుగాంచిన శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా పారమ్మ కొండపై జరిగింది. సాలూరు నియోజకవర్గం లో గల పలు మండలాలకు చెందిన గ్రామాల భక్తులు కళ్యాణ వేడుకలను తిలకించారు. ఆలయ ప్రధాన అర్చకులు పారమ్మ కొండ శైవ క్షేత్ర అభివృద్ధికి తన ఆధ్వర్యంలో విశేష కృషి సాగిస్తున్న సుబ్బ గురువు పర్యవేక్షణలో వేద పండితులు మంత్రార్చనల గిరిజన, గిరిజనేతర దంపతులు కొల్ల అజయ్ కుమార్ ఐశ్వర్య, బోను సత్యనారాయణ మంగమ్మ, చెల్లూరి పోలయ్య మాస్టారు గంగమ్మ, పురిపిరెడ్డి రమణ సింహాచలం దంపతులు చే ప్రత్యేక వివాహ ఘట్టాన్ని నిర్వహించారు. వేలాది మంది భక్తులు అతిథులుగా హాజరుకాగా ముఖ్యఅతిథిగా సాలూరు శాసనసభ్యురాలు గిరిజన మహిళ శిశు సంక్షేమ శాఖల మంత్రి గుమ్మడి సంధ్యారాణి కళ్యాణ వేడుకకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అమ్మవారికి నూతన వస్త్రాలు, పసుపు కుంకుమలను మంత్రి సంధ్యారాణి కుటుంబ సమేతంగా హాజరై సమర్పించారు. అలాగే అమ్మవారి కళ్యాణం తలంబ్రాల కార్యక్రమం మంగళ సూత్రాల దారణ వంటి ముఖ్య ఘట్టాలు వేద పండితులు శాస్త్రీయతంగా నిర్వహించడం వేలాది మంది భక్తులను ఆకర్షింప చేసింది. ఎత్తయిన గిరి శిఖరం పై ప్రతి యాట జరుగుతున్న కళ్యాణ మండపంలో గిరిజన ప్రజలు ప్రతిష్టించిన శివపార్వతుల ప్రతిమలకు వివాహ వేడుకలు నిర్వహించారు. ఆదివారం సమీప గిరిజన గ్రామాలైన పనుకువలస పంచాయతీ పరిధిలో గల కోస్ట్ వలస, పెద్ద చీపురు వలస, చిన్న చీపురు వలస కందిరి వలస, గుంట మామిడి వలస, మంచాడవలస గ్రామాల నుండి దేవత విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువచ్చి ప్రారంభ కొండపై శివపార్వతల కళ్యాణ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహికులు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుండి పార్వతి పరమేశ్వరుల కళ్యాణాన్ని తిలకించేందుకు వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొని పారమ్మ కొండ వద్ద ఏర్పాటుచేసిన అన్న సమరాధన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాజ్యాంగ హక్కుల ఉల్లంఘన దారుణం !

**- ప్రశ్నిస్తే కేసులు పెడతారా ?**

**నరసన్నపేట, నవంబర్ 17, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ నిరసనలపై అక్రమ కేసులను తీవ్రంగా ఖండిస్తున్నామని వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ ప్రకటన లో తెలిపారు . ప్రభుత్వం రాజ్యాంగ హక్కులకు భంగం కలిగించే విధంగా, సామాన్య ప్రజలకు నష్టం కల్పించే దుర్మార్గమైన నిర్ణయాలు తీసుకుంటోందని వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు గొలివి గణేష్ తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పీపీపీ పద్ధతిలో ప్రైవేటీకరణ చేయడానికి ప్రయత్నించడం, పేద ప్రజలకు ఆరోగ్యాన్ని దూరం చేసి, కేవలం పెత్తందార్లకు కొమ్ముకాసే ప్రభుత్వమనే భావనను కల్పిస్తోందని ఆయన ధ్వజమెత్తారు. జగన్ మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమం కోసం ఇచ్చిన కళాశాలలను నిర్వీర్యం చేయాలని చూడటం దారుణమన్నారు. వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ ఆదేశాల మేరకు, యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య నరసన్నపేట నియోజకవర్గంలో శాంతియుతంగా నిరసన తెలిపితే, ప్రభుత్వం అత్యంత దుర్మార్గంగా అక్రమ కేసులు బనాయించిందని గణేష్ ఆరోపించారు.

**- పోలీసుల తీరుపై ఆగ్రహం...**

న్యాయబద్ధమైన పాలన ఉండాలి తప్ప, ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు అయిన వ్యక్తి స్వేచ్ఛకు భంగం కలిగించే విధంగా అక్రమ కేసులు పెట్టడం దారుణమని గొలివి గణేష్ విమర్శించారు. పోలీస్ యంత్రాంగం ప్రభుత్వానికి తొత్తులుగా పనిచేస్తూ, కేవలం తెలుగుదేశం పార్టీ కొమ్ముకాసే చర్యల్ని న్యాయ విభాగం తరఫున తాము తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య గారిపై బనాయించిన అక్రమ కేసులను వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. "తప్పు చేయని వారిపై తప్పుడు కేసులు బనాయిస్తే, దాని పరిణామాలు ప్రభుత్వానికి




మంచిది కావు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులు ఇటువంటి కేసులకు భయపడరు. మేము చట్ట పరిధిలో, న్యాయబద్ధంగా ఈ చర్యలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షుడు గొలివి గణేష్ హెచ్చరించారు. ప్రతిపక్షానికి రాజ్యాంగం కల్పించిన హక్కు ప్రభుత్వాన్ని ప్రశ్నించడం. ప్రజాసంక్షేమాన్ని, అభివృద్ధిని పక్కనపెట్టి, ప్రశ్నించే హక్కును కూడా హరించాలని చూస్తే అది ఎంతవరకు సమంజసం అని గొలివి గణేష్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిని ప్రశ్నించారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి సానుకూల దృక్పథంతో ఆలోచించాలని, రాష్ట్రం మొత్తం మీద జరుగుతున్న అణచివేత చర్యలు, భయభ్రాంతులకు గురిచేయడం ఆపి, ప్రజాస్వామ్యం, ప్రజాసంక్షేమం, అభివృద్ధిపై దృష్టి సారించాలని ఆయన కోరారు. ప్రభుత్వం ప్రజలకు మేలు చేకూర్చే పనులు చేస్తే ప్రతిపక్షంగా వైఎస్సార్‌సీపీ మద్దతిస్తుందని, కానీ రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తే చట్టపరంగా ఎదుర్కోవడానికి వెనుకాడబోమని ఆయన స్పష్టం చేశారు. నరసన్నపేట నియోజకవర్గంలోని కార్యకర్తలకు న్యాయబద్ధంగా అండగా ఉంటామని ఈ సందర్భంగా గణేష్ భరోసా ఇచ్చారు. ఈ సమావేశం లో లాయర్లు గొండు సత్యం, మెజ్జాడ శ్యామలరావు , బోర జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

## మా గ్రామాలకు తక్షణమే బీటీ రోడ్ వేయాలని రాస్తారోకో నిర్వహించిన గ్రామ ప్రజలు



**పాతపట్నం, నవంబర్ 17, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పాతపట్నం మండలం లోని చంగుడి,దశరథపురం, సరాలి వెళ్లే గ్రామాలకు రహదారిని వేస్తామని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు శంకుస్థాపన చేసి 8 నెలలు కావస్తున్న ఇప్పటివరకు రోడ్డు వేయలేదని రోడ్డుపై గ్రామస్తులు బైఠాయించి రోడ్డుకు అడ్డంగా వాహనాలు నిలిపివేసి రాస్తారోకో నిర్వహించారు.గతంలో 20 సంవత్సరాల క్రితం బీటీ రోడ్డు వేశారని తర్వాత 8 సంవత్సరాలుగా రోడ్డు గుంతలమయంగా మారడంతో ప్రస్తుత పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు వద్ద విన్నవించగా సుమారు రూ. 3 కోట్ల 5 లక్షలతో నిధులు కేటాయించారు. అయితే ఆ గ్రామాలకు వెళ్లే రహదారి పూర్తిగా దొలచి పెద్దపెద్ద మెటల్లు వేయడంతో రహదారి మీద ప్రయాణించాలంటే ముళ్ళకంప మీద నడిచినట్లు ఉందని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. సుమారు 8 నెలలు కావస్తున్న రోడ్లు పనులు జరుగుటలేదని దీని ద్వారా పాతపట్నం పర్లాకిమిడి వెళ్లాలంటే వాహనాలు అదుపుతప్పి గాయాల బారిన పడుతున్నామని అలాగే విద్యార్థులు సరైన సమయంలో స్కూళ్లకు వెళ్లలేక పోతున్నారని ఆటో, ద్విచక్ర వాహనాలు తదితర వాహనాలు మరమ్మతులకు గురువుతున్నాయని వారు వాపోతున్నారు. అత్యవసర సమయంలో ఏ ఆటోలు బుక్ చేయాలన్న ఈ రోడ్డుకు భయపడి వారు రావట్లేదని స్థానికులు తెలిపారు. ఈ గ్రామాలు తెలుగుదేశానికి కంచుకోటగా ఉండే గ్రామాలు. కానీ ప్రజలు విసిగిపోయి రోడ్లపై బైఠాయించవలసి వచ్చిందని సర్పంచ్ ప్రతినిధి గురాడి కాంతారావు అన్నారు. ఈ చుట్టుప్రక్క గ్రామాలు కూరగాయల పంటలు వేస్తూ రోజూ సైకిల్ పై, కావిళ్ళపై పాతపట్నం అలాగే ఒడిస్సా రాష్ట్రమైన పర్లాకిమిడికి వెళ్లి అమ్ముతూ జీవనాలు కొనసాగిస్తున్నారని ఈ రోడ్ల పరిస్థితి బాగోకపోవడంతో తరచూ ప్రమాదాల గురవడం ఆసుపత్రులు పాలవ్వడం జరుగుతుందని వారు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మా గ్రామాలకు రోడ్లు వేయాలని లేకుంటే ప్రజలంతా ఎంత వరకు అయినా పోరాడుడుతామని వాళ్లు తెలిపారు.

## జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలి

**- 120 అర్జీలు స్వీకరణ**

**: జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**



**శ్రీకాకుళం, నవంబరు 17, మేజర్‌న్యూస్:** జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదికలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తో కలసి ఆయన అర్జీదారుల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పరిషత్ లో నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదికకు జిల్లా అధికారులు హాజరుకాకుంటే షోకాజ్ నోటీసులు జారీ చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఆయా సమస్యలకు సంబంధించి వివిధ శాఖల120 అర్జీలు స్వీకరించారు. సోషల్ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పవర్టీ-35, రెవెన్యూ 33, పంచాయతీ రాజ్ 21, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ 13, గ్రామీణాభివృద్ధి 3, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు 2, ఎపిఈపీడిసియల్ 2, విభిన్న ప్రతిభా వంతులు శాఖ 2, మెడికల్ ఎడ్యుకేషన్, సర్వే అండ్ లాండ్ రికార్డులు, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్, ఆర్డబ్ల్యుఎస్, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్, మౌలిక సదుపాయాలు, సమగ్ర శిక్ష, ఎపి యస్ ఆర్టీసీ ఒక్కొక్క అర్జీ చొప్పున స్వీకరించారు. అర్జీలు స్వీకరణలో ట్రైనీ కలెక్టర్ పృథ్వీ రాజ్ కుమార్, రిటైర్డ్ జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు పద్మావతి, జి. జయదేవి, డిఆర్డిఎ పిడి కిరణ్ కుమార్ లు ఉన్నారు. జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. మన్యదీపిక ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ రైతు ఉత్పత్తి సంఘాలను అందరమూ ప్రోత్సహించాలని, చిరు ధాన్యాలతో ఎక్కువ పోషణ విలువలు ఉంటాయన్నారు. చిరు ధాన్యాలతో తయారు చేసిన ఉత్పత్తులు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని చెప్పారు. వాతావరణానికి అనుగుణంగా పండించే పంటలన్నారు. రైతు సంఘాలను ప్రోత్సహించి సంఘాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఎరువులు వేయకుండా పండించే పంటల ఉత్పత్తులు ఆరోగ్యానికి మేలు చేస్తుందన్నారు.




# రైతులకు గుడ్‌న్యూస్....

**- ఈ నెల 19న 'అన్న దాత సుఖీభవ'-పీఎం కిసాన్ నిధులు జమ**

**- అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అన్నదాత సుఖీభవ పథకం అమలయ్యేలా చర్యలు చేపట్టండి**

**- అధికారులను ఆదేశించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**- వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి, డైరెక్టర్, అన్ని జిల్లాల జేడీలతో సమీక్ష నిర్వహించిన మంత్రి అచ్చెన్న**

**- రైతులు అర్హత వివరాలు ఆన్‌లైన్‌లో సులభతరంగా నమోదు చేసుకునే అవకాశం కల్పించాలని ఆదేశం**

**- రెండో విడత 5 వేలు.. పీఎం కిసాన్ 2 వేలుతో కలిపి మొత్తం 7 వేలు రైతుల ఖాతాల్లో జమ చేయనున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు**

**టెక్కలి, నవంబర్ 17, మేజర్‌న్యూస్:** అన్నదాత సుఖీభవ' పథకాన్ని ఈ నెల 19న రెండో విడత నిధులు జమ చేయనున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సోమవారం టెక్కలి నియోజకవర్గంలోని నిమ్మాడ క్యాంప్ కార్యాలయం నుంచి రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి ,డైరెక్టర్,26 జిల్లాల జేడీలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పలు సూచలను అధికారులకు జారీ చేశారు. కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ నిధులు అదేరోజు విడుదల చేయనున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వాటా కలిపి రైతుల ఖాతాల్లో జమ చేయనున్న నేపథ్యంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వాటాతో కలిపి మొత్తం రూ. 7వేలు అందించనున్నామని తెలిపారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి రైతుకూ అన్నదాత సుఖీభవ పథకం లబ్ధి అందాలని, రైతులకు చేయూతనివ్వడం భారం కాదు.. బాధ్యత అని గుర్తెరగాలని అన్నారు.



అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం రెండో విడత అమలు కార్యక్రమం పండుగ వాతావరణంలో జరగాలని అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఈ నెల 19న వైయస్సార్ జిల్లా కమలాపురం నియోజకవర్గంలో అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి రైతుల ఖాతాల్లో నగదు జమ చేసేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అవసరమైన చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. ఎన్ పిసిఐ లో ఇన్ యాక్టివ్ గా ఉన్న ఖాతాలను యాక్టివేట్ చేయాలని క్షేత్ర స్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు సన్వయం చేసుకుని పర్యవేక్షణ చేసి వాటిని సరిచేయాలని సూచించారు. ఆర్హులైన రైతులు చనిపోయిన పక్షంలో వారి వారసులకు డెత్ మ్యూటేషన్ చేసి ఈ పథకం వర్తించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్నదాత సుఖీభవ పథకం అర్హత ఉన్నవారు ఆన్లైన్లో రైతులు నమోదు చేసుకునే విధానాన్ని సులభతరం చేయాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం కింద రెండో విడత 46,62,904, లక్షల మంది రైతులకు ప్రయోజనం చేకూరనుందని అధికారులు మంత్రికి వివరించారు. అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం కింద రూ.3077.77 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయనున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిధులు విడుదల చేయనున్నాయని చెప్పారు. ఈ పథకంపై సందేహాల నివృత్తి కోసం టోల్‌ఫ్రీ నంబరును అందుబాటులో ఉంచాలని అధికారులకు మంత్రి ఆదేశించారు. అన్నదాత సుఖీభవ అందుకునే రైతుల సెల్‌ఫోన్లకు ఒక రోజు ముందే ' సందేశాలు వెళ్లాలి. రైతులు తమ ఖాతాలను యాక్టివేట్ చేసుకునేలా వారికి అవగాహన కల్పించాలి" అని తెలిపారు. తొలి విడతలో జమకానివి రైతుల నుంచి వచ్చిన పిర్యాదులు పరిశీలించి అర్హత ఉన్న వారికి అన్నదాత సుఖీభవ పథకం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా పండగ వాతావరణంలో జరగాలని అధికారులకు సూచించారు. వెబ్‌ల్యాండ్‌లో నమెదు కానివి, అర్హత ఉన్నవారికి అందలేదని రైతుల నుంచి వస్తున్న ఫిర్యాదులు పరిశీలించి అర్హత ఉన్న రైతులకు పథకం అందేలాచర్యలు తీసుకోవాలని సూచించారు. కింది స్థాయి సిబ్బంది గ్రామాల్లో పర్యటించి రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.

# పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

ఆరిలోవ, నవంబర్ 17, మేజర్‌న్యూస్: జీవీఎంసీ 13వ వార్డు అన్నా క్యాంటీన్ వద్ద గల సానిటరీ వార్డు కార్యాలయంలో విశాఖ తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు గారి ఆదేశాల మేరకు పారిశుధ్య కార్మికులకు చీరలు, టవల్స్, ఏకరూప దుస్తులు వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ, వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు చేతుల మీదుగా ఏకరూప దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పారిశుధ్య కార్మికుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరిగిందని,వార్డులో పనిచేస్తున్న మహిళా కార్మికులకు ఒక్కొక్కరికి మూడు చీర, జాకెట్టు ముక్కలు, రెండు టవల్స్, మగవారికి రెండు జతల ఏకరూప దుస్తులు, రెండు టవల్స్ అందజేశారు. కుట్టుకూలుకు అయిన ఖర్చును జీవీఎంసీ అందిస్తారని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో వార్డు సానిటరీ ఇన్స్పెక్టర్ రామారావు, వార్డు టిడిపి ప్రధాన కార్యదర్శి తురకపూడి బాలస్వామి,టిడిపి సీనియర్ నాయకులు క్లస్టర్ ఇంచార్జి పాత్రకండ ధర్మారావు, వార్డు ఉపాధ్యక్షులు కిల్లంశెట్టి శ్రీనివాసరావు, తెలుగుయువత అధ్యక్షులు వడిశెల శ్రీనివాసరావు,పి ఐ బాలరాజు, నెల్లి అప్పారావు, ఓశెట్టి పైడ్రాజు, చింతలపూడి నాగేశ్వరరావు, కేశవరావు,చందక లక్ష్మీ, ట్రావెల్ రాజు, గురజాపు వాసు తదితరులు పాల్గొన్నారు.



# ఔషధరంగంలో నాణ్యతకు ప్రాధాన్యత

## గీతం ఫార్మశీ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్



విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 17, మేజర్ న్యూస్: భారతదేశ ఔషధరంగం ప్రపంచంలో తృతీయస్థానంలో ఉందని ముఖ్యంగా ప్రపంచంలోని వివిధ దేశాలకు 20 శాతం జనరిక్ ఔషధాలు భారతదేశం నుంచే ఎగుమతి అవుతున్నాయని ఈ దృష్ట్యా నాణ్యతా ప్రమాణాలకు అత్యంత ప్రాధాన్యత ఉందని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఫార్మశీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎల్.శ్రీనివాస్ పేర్కొన్నారు. ఔషధరంగంలో నాణ్యతా వారోత్సవాల సందర్భంగా సోమవారం జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. సామాన్యులకు అందుబాటులో ఉండేలా 200 దేశాలకు భారతీయ ఔషధాలు ఎగుమతి అవుతున్నాయని వాటి విలువ 30 బిలియన్ డాలర్లకు చేరుకుందన్నారు. చిన్న పొరపాటు సహితం ఔషధ రంగంలో తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని ఈ కారణంగా ఔషధాల తయారీలో నిబంధనలను పాటిస్తూ నిరంతరం నాణ్యతపై దృష్టినిలపాలన్నారు. వి.ఎస్.ఆర్.ఎ.లైఫ్ సైనెస్స్ ప్రైవేటు లిమిటెడ్ రీసెర్చిడైరక్టర్ డాక్టర్ అరుణ్ కుమార్ గుప్తా తన ప్రసంగంలో సిప్రొఫ్లాక్సెసిన్ ఔషధ తయారీలో నూతన సాంకేతిక పరిజ్ఞానంలో నాణ్యతా ప్రమా ణాలు ఎలా పాటిస్తోందో తెలియజేశారు. గీతం ఫార్మస్యూటికల్ క్వాలి టీ ఎస్యూరెన్స్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ సాగర్ సుమన్ పాండా ఔషధాల నాణ్యతా గుర్తింపులో సాంకేతిక అంశాలను వివరించారు. కార్యక్ర మానికి డాక్టర్ జి.సౌజన్య సంధానకర్తగా వ్యవహరించారు. పరిశో ధిక విద్యార్థులు,పి.జి.విద్యార్థులు పాల్గొని సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

# హిందూపురం వైఎస్ అర్ సి పి కార్యాలయంపై దాడి అన్యాయం



విశాఖ సిటీ, నవంబర్ 17, మేజర్‌న్యూస్: హిందూ పురం వైఎస్ అర్ సి పి కార్యాలయంపై తెదేపా మూకల దాడి అన్యాయమని విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షులు కేకే రాజు పేర్కొన్నారు. హిందూపురం నియోజకవర్గంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీపార్టీ కార్యాలయం పై దాడిని ఖండిస్తూ జీవీఎంసీ కార్యలయం ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహం వద్ద సోమవారం ఆ పార్టీ విశాఖ జిల్లా కమిటీ జిల్లా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం తూర్పు సమన్వయకర్త మొల్లి అప్పారావు , ఎస్.ఈ.సి సభ్యులు బాణాల శ్రీను , పిల్లా వెంకటలక్ష్మి, పోతిన హనుమంతు, రాష్ట్ర అధికారి కొండ రాజీవ్ గాంధీ, అనుబంధం అధ్యక్షులు పేర్ల విజయ చంద్ర , జాన్ వెస్లీ, కార్యనిర్వాహక అధ్యక్షులు చెన్న జానకి రామ్, ద్రోణంరాజు శ్రీ వస్తావా, జిల్లా అనుబంధ విభాగ అధ్యక్షులు ఉరుకుటి రామచంద్రరావు , పేడాడ రమణకుమారి , సనపల రవీంద్ర భరత్, శ్రీదేవి వర్మ, సంకాబత్తుల ప్రసాద్ , సేనపతి అప్పారావు, బోని శివరామకృష్ణ, బొండా శ్రీను, పార్టీ ముఖ్య నాయకులు అల్లంపల్లి రాజాబాబు, పివి సురేష్, సాధి పద్మారెడ్డి, స్వాతి దాసు, బిపిన్ కుమార్ జైన, సునీల్ , కాళిదాసు రెడ్డి, శశికళ, ఎండి షరీఫ్, రామణపాత్రుడు, తుళ్ళి చంద్ర శేఖర్, సలాది భాను, కోమటి శ్రీనివాస్, పల్లా దుర్గ , రామానంద్, నాగమల్లేశ్వరి , దొల్ల రామకృష్ణారెడ్డి, లక్ష్మణరావు, శ్యాము, ఉమ్మడి దాసు, రజిని, మజ్జి జ్యోతి, పార్వతి, పీతల వాసు, పైడ రమణ, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## రుషికొండ శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో

# ముగిసిన పవిత్ర ఉత్సవాలు



మధురవాడ, నవంబర్ 17, మేజర్‌న్యూస్: రుషికొండ శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ తిరు వీధుల్లో వైకుంఠదాముడు శ్రీ వెంకటేశ్వరస్వామి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. గత నాలుగు రోజుల నుండి జరుగుతున్న పవిత్రోత్సవాలు సోమవారం సాయంత్రం కన్నుల పండుగగా ముగిసాయి. వివిధవర్ణాల పూల అలంకరణలో మంగళ వాయిద్యాలు, వేద మంత్రాల నడుమ ఉత్సవమూర్తులను తిరు వీధుల్లో ఊరేగించారు. అనంతరం యాగ కార్యక్రమం పూర్ణాహుతి నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో వేలాది మంది భక్తులు పాల్గొని గోవిందా గోవిందా నామంతో శ్రీవారిని స్మరించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ ఏఈఓ జగన్మోహనాచార్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## అయ్యప్ప స్వామి అంబలం పూజలో

# సీపీ శంఖబ్రత భాగ్చి, చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ

మధురవాడ, నవంబర్ 17, మేజర్‌న్యూస్: భీమిలి నియోజకవర్గంలోని 6 వార్డు వైస్సార్సీపీ అధ్యక్షులు పోతిన ప్రసాద్ (గురు స్వామి) ఆధ్వర్యంలో అంబలం పూజ నిర్వహించారు. అంబలం పూజకు పోతిన ప్రసాద్ గురుస్వామి ఆహ్వానం మేరకు విశాఖ నగర సీపీ శంఖ బ్రత భాగ్చి, ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం సమన్వయ కర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ, పాల్గొని అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అక్కడ గురు స్వామి ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు,చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షుడు తోట వాసు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# జివిఎంసి పీజీఆర్ఎస్ కు 102 వినతులు

## – జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్

విశాఖపట్నం, నవంబర్ 17, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జీవీఎంసీ లో అన్ని విభాగాలకు కలిపి 102 వినతులు వచ్చాయని జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. సోమవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని పాత సమావేశ మందిరం లో జివిఎంసి అదనపు కమిషనర్లు డి.వి.రమణమూర్తి, ఎస్.ఎస్.వర్మ లతో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న"ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 102 అర్జీలు/ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా 1వ జోన్ కు 06, 2వ జోన్ కు 17, 3వ జోన్ కు 14, 4వ జోన్ కు 10, 5వ జోన్ కు 13, 6వ జోనుకు 15, 7వ జోనుకు 02, 8వ జోన్ కు 11, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 14 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ %ధ% అకౌంట్సు విభాగమునకు 06, రెవెన్యూ విభాగమునకు 11, ప్రజారోగ్య విభాగమునకు 06, పట్టణ ప్రణాళిక విభాగమునకు 53, ఇంజినీరింగు విభాగమునకు 19, మొక్కల విభాగమునకు 01, యుసిడి విభాగమునకు 06 కలిపి మొత్తంగా 102 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. అనంతరం కమిషనరు మాట్లాడుతూ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ ఫిర్యాదులను అదే రోజు వెంటనే పరిశీలిస్తూ, సంబంధిత ఫిర్యాదు దారులతో సంప్రదించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ అదే రోజు చేపట్టాలని, ప్రతివారం అదే ఫిర్యాదులు తిరిగి ప్రజలు సమర్పించకుండా ఆయా సమస్యలను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని జివిఎంసి అధికారులను, జోనల్ కమిషనర్లను కమిషనర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు పి.వి.వి సత్యనారాయణ రాజు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ ఎన్ వి నరేష్ కుమార్, చీఫ్ సిటీ ప్లానర్ ఎ. ప్రభాకర రావు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి.వాసుదేవరెడ్డి, డిసిఆర్ ఎస్ శ్రీనివాసరావు, డిడిహెచ్ ఎం. దామోదరరావు, పర్యవేక్షక ఇంజనీర్లు, డిసిపిలు, ఎసిపిలు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# 10వ వార్డులో కోటి సంతకాల సేకరణ

## – వార్డు అధ్యక్షులు పతివాడ కనకరాజు



ఆరిలోవ, నవంబర్ 17, మేజర్‌న్యూస్: జీవీఎంసీ, 10వ వార్డు లో వైసిపి వార్డ్ అధ్యక్షులు పతివాడ కనకరాజు ఆధ్వర్యంలో 67వ బూత్ .గా ఎస్ ఐ జి నగర్ లో బూత్ కన్వీనర్ ఏపీ మాజీ ఎడ్యుకేషన్ డైరెక్టర్ పతివాడ వెంకటలక్ష్మి, 66వ బూత్ కన్వీనర్ ఎంవిన్ మూర్తి, సారిపిల్లి శ్రీను తో కలసి గడప గడపకు వెళ్ళి కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణను పూనుకున్న విధానాన్ని అలాగే వైద్యవిద్య మరియు పేదలకు సూపర్ స్పెషాలిటీ వైద్యం ఈ ప్రభుత్వం దూరం చేస్తున్న విధానాన్ని వార్డు ప్రజలకు వివరిస్తూ సంతకాల సేకరణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులు వై కే జాషువా,మైనార్టీ విభాగం అధ్యక్షులు అబ్దుల్ సయ్యద్ రావుఫ్, ఎస్టీ విభాగం అధ్యక్షురాలు మడకం కుమారి, కార్యవర్గ సభ్యులు మాచర్ల రవికుమార్, రామాయమ్మ, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.




# అక్రమ నిర్మాణాన్ని అడ్డుకున్న రెవెన్యూ సిబ్బంది

**- కొండ పోరంబోకు స్థలానికి రక్షణ**

**- అక్రమ నిర్మాణాన్ని నిలిపివేసిన తహశీల్దార్ ఆనంద్ రావు**



**అనకాపల్లి, నవంబర్ 17, మేజర్‌న్యూస్:** మండలంలోని గోపాలపురం గ్రామ పరిధిలోని సర్వే నెంబరు 111లో విలువైన కొండ పోరంబోకు స్థలాన్ని కబ్జా బారిన పడకుండా రెవెన్యూ సిబ్బంది సోమవారం కాపాడారు. కొండ పోరంబోకు స్థలంలో కొందరు వ్యక్తులు అక్రమంగా నిర్మాణ పనులు చేపడుతున్నారని కొందరు వ్యక్తులు తహశీల్దార్ ఆనంద్ రావుకు ఫిర్యాదు చేయడంతో సిబ్బందికి ఆక్రమణలు నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేశారు. రెవిన్యూ ఇన్స్పెక్టర్ శివకుమార్ అప్పటికే జరుగుతున్న అక్రమ నిర్మాణ పనులను నిలిపివేసి హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసి, ప్రభుత్వ భూమిని కబ్జా చేయటం చట్టరీత్యా నేరమని, ఇటువంటి చర్యలు పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# అక్రమంగా దేశంలో చొరబడ్డ ఇద్దరు బంగ్లాదేశీయులు

**- అనకాపల్లి రైల్వే స్టేషన్లో అరెస్ట్**

**- 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ ను విధించిన కోర్టు**

**- విశాఖపట్నం సెంట్రల్ జైలుకు తరలింపు**



**అనకాపల్లి, నవంబర్ 17, మేజర్‌న్యూస్:** స్థానిక టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల అనకాపల్లి రైల్వే స్టేషన్ ఏరియాలో ఎటువంటి పాస్పోర్ట్, వీసా లేకుండా అక్రమంగా భారతదేశంలో చొరబడిన ఇద్దరు బంగ్లాదేశీయుల గురించి ఇంటెలిజన్స్ వర్గాల సమాచారం ఎస్ఐ కె.సంతోష్ కుమార్, టౌన్ పోలీస్ సిబ్బంది కలిసి రైల్వే స్టేషన్ పాత బుకింగ్ కౌంటర్ వద్ద ఇద్దరు వ్యక్తులను (ఒక మగ వ్యక్తి, ఒక మైనర్ బాలిక) అదుపులోనికి తీసుకున్నారని సీఐ ప్రేమ్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేసారు. విచారించిన అనంతరం అందులో విక్రమ్ అలీ అలియాస్ మహెూద్ తయ్యబ్ అను మగ వ్యక్తి ఇదివరకు బంగ్లాదేశ్ నుండి ఎటువంటి పాస్పోర్ట్, వీసా లేకుండా బోర్డర్ దాటి 2012 వ సంవత్సరంలో ఇండియాలోకి చొరబడి ఉత్తరప్రదేశ్ దగ్గర అలీగఢ్ కు చేరుకొని అక్కడే 10 సంవత్సరాలు పాటు నివాసముండి తదుపరి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, కాకినాడ జిల్లా, దుమ్మలపేటకు వచ్చి అక్కడే నివాసముంటూన్నారన్నారు. ఇప్పటికి రెండు నెలల క్రితం బంగ్లాదేశ్ రిఫ్యూజీ క్యాంప్ నివాసి అయిన మైనర్ బాలికను పెళ్లి చేస్తానని నమ్మించి సదరు దేశ బోర్డర్ దాటించి కాకినాడ, దుమ్మలపేట లో ఉన్న తన ఇంటి వద్ద 2 నెలల పాటుగా బంధించాడని, సదరు విషయమై అనకాపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ పోక్సో యాక్ట్ 2012, ఫారనర్స్ యాక్ట్, పాస్పోర్ట్ యాక్ట్ లను అనుసరించి సీఐ ప్రేమ్ కుమార్ మైనర్ బాలికను సంరక్షణ నిమిత్తం హెూమ్ కు తరలించి, సదరు మగ వ్యక్తిని కోర్టులో సంబంధిత రికార్డులతో ప్రవేశపెట్టగా 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ ను విధించి విశాఖపట్నం సెంట్రల్ జైలుకు తరలించడమైనదని తెలిపారు.

# అర్జీదారులకు న్యాయమైన పరిష్కారం చూపాలి

**- పిజిఆర్.ఎస్.కు 268 అర్జీలు**

**: జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్**

**అనకాపల్లి ప్రతినిధి , నవంబర్ 17, మేజర్‌న్యూస్:** తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో పి జి ఆర్ ఎస్ కు వచ్చే అర్జీదారుల సమస్యలను అధికారులు వ్యక్తిగతంగా క్షేత్ర స్థాయిలో పర్యటించి అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అర్జీలను పరిష్కరించాలని అన్ని శాఖల జిల్లా అధికారులను కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన పి.జి.అర్.ఎస్. కార్యక్రమంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి, డి అర్వో వై. సత్యన్నారాయణ రావు లు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి తీసుకున్న అర్జీల గురించి వెంటనే సంబంధిత అదికారులను వివరాలు అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారానికి సత్వరమె చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.



ఈ రోజు కలెక్టరేట్ లో నిర్వహించిన పి.జి.అర్.ఎస్ లో 268 అర్జీలు స్వీకరించడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఓ జి.రామారావు, డ్వామా, డిఆర్డిఎ, మెప్మా, గృహనిర్మాణం పథక సంచాలకులు పూర్ణిమ దేవి, శచి దేవి, కె సరోజినీ, శ్రీనివాస్, డి ఈ ఓ జి.అప్పారావు నాయుడు, జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి హైమవతి, జిల్లా ఎక్సయిజ్, రవాణా శాఖ అధికారులు వి సుదీర్, జి మనోహర్, జిల్లా సర్వే మరియు భూ రికార్డుల సహాయ సంచాలకులు గోపాల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు పట్టించుకోలేదని మరొక ఫిర్యాదు

**- మైనింగ్ సెస్సు దోపిడీ చేస్తున్న కంపెనీ పై ట్రాక్టర్ యజమానులు పి జి ఆర్ ఎస్ లో ఫిర్యాదు**

**- గతంలో ఫిర్యాదు చేసినప్పటికీ**

**నర్సీపట్నం, నవంబరు 17, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలోని ట్రాక్టర్ యజమానులు కూలీలు పి జి ఆర్ ఎస్ లో నర్సీపట్నం లో పిజిఆర్ఎస్ దరఖాస్తులు స్వీకరిస్తున్న ఏవో సత్యనారాయణకు కు ఫిర్యాదు చేశారు పిజిఆర్ఎస్ కు 18 దరఖాస్తులు వచ్చాయని ప్రతి దరఖాస్తును పరిశీలించి సమస్యను పరిష్కారం అయ్యేలా చూస్తానని ఏవో తెలిపారు. .నర్సీపట్నం మున్సిపాలిటీ ట్రాక్టర్ యజమానులు మైనింగ్ చెస్ పేరుతో అన్యాయంగా దౌర్జన్యంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఇప్పటివరకు ఎప్పుడు ఇలాంటి సందర్భాలు లేవని క్రొత్తగా ఒక కంపెనీ దొంగ బిల్లులు ఇస్తూ మోసం చేస్తున్న ఏఎంఆర్ కంపెనీ పై గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు. దరఖాస్తు స్వీకరించిన ఏవో సత్యనారాయణ మైనింగ్ అధికారి వెంకట రమణకు ఫిర్యాదు కాపీ అందజేసి సమస్య పరిష్కారం అయ్యేలాగా చర్యలు తీసుకోవాలని ఏవో తెలిపారు. ఏవో వెంకటరమణ మాట్లాడుతూ సాధ్యమైనంత వరకు అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము ఎంతో కాలంగా ఈ ట్రాక్టర్లు నడుపుతున్నామని ఇప్పుడు కొత్తగా మైన్స్ అధికారులు అని చెప్పి దౌర్జన్యంగా మా దగ్గర నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని, ఈ ట్రాక్టర్ మీద దాదాపు 80 కుటుంబాలు 500 మంది జీవనోపాధి



పొందుతున్నామని ఇలా ఎటువంటి అనుమతులు లేకుండా మాపై దౌర్జన్యం చేసి మా దగ్గర డబ్బులు వసూలు చేయడం ఎంతవరకు కరెక్ట్ అని వారిపైన కంపెనీ పైన మరియు వారి ప్రతినిధుల పైన చట్టపరమైన చర్యలు తీసుకుని మాకు న్యాయం చేయవలసిందిగా అధికారులను కోరారు గతంలో అడ్డగోలుగా చెస్ వసూలు పేరుతో దోపిడీ చేస్తున్నారని ఆర్డీవో కు ఫిర్యాదు చేసినప్పటికీ ఎవరూ పట్టించుకోలేదని సమస్య పరిష్కారం కాలేదని రైతులు ఆవేదన చెందారు , మా దగ్గర వసూలు చేస్తున్న డబ్బులుకు బిల్లు ఇవ్వకుండా దౌర్జన్యం చేస్తున్నారని , ఐడి కార్డులు కూడా వారి దగ్గర ఉండటం లేదని అసలు ఎవరు నకిలీ ఎవరు కూడా తెలియని పరిస్థితిలో మేము ఉన్నామని మాకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. పి జి ఆర్ ఎస్ లో భూ సంబంధమైన ఫిర్యాదులు. పెన్షన్లు . గతంలో గొలుగొండలో పనిచేసి రిటైర్ అయిన ఎమ్మార్వో పై చర్యలు తీసుకోవాలని గిరిజన సంఘాలు ఫిర్యాదు చేశాయి. రేషన్ కార్డులు. పట్టా భూముల్లో అటవీ శాఖ అధికారులు చెట్లు నరికి వేశారని పి జి ఆర్ ఎస్ లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గిరి విద్యార్థులపై ప్రభుత్వం ఇంత నిర్లక్ష్యమా ...?

**- జిల్లా యంత్రాంగం మొద్దు నిద్ర వీడాలి**

**- అధికారులపై మండిపడ్డ వైసీపీ ఏ ఎస్ ఆర్ జిల్లా అధ్యక్షులు పాడేరు శాసన సభ్యులు మత్స్య రాస విశ్వేశ్వర రాజు**

**కొయ్యూరు, నవంబర్ 17, మేజర్‌న్యూస్:** రాజేంద్ర పాలెం గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ వల్ల 22 మంది బాలికలు అస్వస్థతకు గురయ్యారు విషయం తెలుసుకున్న శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు సోమవారం రాజేంద్రపాలెం ఆశ్రమ పాఠశాలను సందర్శించి అస్వస్థతకు గురైన విద్యార్థినులను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్ ను నిర్వీర్యం చేసి అంధకారంలో నెడుతూ పరిపాలన చెయ్యడం దుర్మార్గమైన చర్య అనీ,గత నెలలో కురుపాం నియోజకవర్గం గిరిజన ఆశ్రమ పాఠశాలలో సుమారు 120 మంది విద్యారులు అస్వస్థతకు గురై 5 గురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయి కళ్లు తెరవకముందే మొన్నటికి మొన్న గూడెం కొత్త వీధి మండలం జర్రెల గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ వల్ల సుమారు 50 మంది విద్యర్థులు ఆసుపత్రి పాలై వారి ఆరోగ్యం మెరుగుకుండానే నిన్న రాత్రి కొయ్యూరు మండలం రాజేంద్ర పాలెం ఆశ్రమ పాఠశాలలో సుమారు 22 మంది విద్యార్థినిలు అస్వస్థతకు గురికావడం చాలా దారుణమని అన్నారు. ఇలాంటి వరుస సంఘటనలు జరగడం వల్ల



విద్యార్థుల తల్లి తండ్రులు ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలంటేనే తీవ్ర భయాందోళనతో మానసిక ఒత్తిడికి గురవుతున్నారని శాసన సభ్యులు అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పనుండి రాష్ట్ర ప్రజలకు గుడికి వెళ్లినా. బడికి వెళ్లినా తమ ప్రాణాలకు భద్రత కల్పించలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం పరిపాలన చేస్తుందని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులతో పాటు స్థానిక ఎంపీపీ బడుగు రమేష్, వైస్ ఎంపీపీ అంబటి నుకాలమ్మ, మండల పార్టీ అధ్యక్షులు బిడిజన అప్పారావు, మాజీ పార్టీ మండల అధ్యక్షులు జల్లి బాబులు, మాజీ సర్పంచ్ , మాజీ పీఏసీఎస్ ఛైర్మన్ సమర్ల సూరిబాబు, సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు ముసలి నాయుడు, సర్పంచ్ లు రాజు, చందర్ రావు, వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అచ్యుత్, పార్టీ నాయకులు రామ్మూర్తి, కోడా రాజబాబు, కాకర బాలరాజు, వైఎస్సార్ సీపీ శ్రేణులు పాల్గొన్నారు.

# పనులు పర్యవేక్షణలో అధికారులు విఫలం

- సోషల్ ఆడిట్ బృందానికి పిర్యాదు చేసేందుకు సమాయత్తం
- సోషల్ ఆడిట్ రికవరీలుతో ఉద్యోగుల్లో గుబులు
- నిజాలు రాసిన విలేకరి పై అధికారులు రుస రుసలు



**మెరకముడిదాం, నవంబరు 17, మేజర్‌న్యూస్:** మండలం లో ఉపాధి హామీ పనులు పురోగతి మందగించడానికి ఆ శాఖ అధికారులే కారణం అయ్యారనే విమర్శలు వస్తున్నాయి. ఎప్పటి నుండో కార్యాలయం ఉద్యోగుల్లో చోటు చేసుకొన్న అంతర్గత కలహాలును చక్క దిద్దలేక, టి ఏ ల అత్యుత్సాహం ఒక పక్క, మరోపక్క సోషల్ ఆడిట్ లో వచ్చే" రికవరీలు" ఈ సీజన్ లో పనులు చేపట్టుటకు ఆటంకాలుగా మారాయని గుస గుసలు వినిపిస్తున్నాయి. పనులు నిర్వహణలో అధికారులు మొక్కు బడి తంతుగా వ్యవహరిస్తున్నారే తప్ప, కూలీలకు పెద్ద ఎత్తున పనులు కల్పించాలన్న ధ్యాస వారిలో కనిపించడం లేదని వేతన దారులు నుండి ఆరోపణలు వస్తున్నాయి. ఈ సందర్భం లో వాస్తవాలు రాసిన విలేకరి పై అధికారులు రుస రుసలు ఆడుతున్నారు. ఇదిలా ఉండగా పని కోసం ఎఫ్ ఏ లు మోటివేషన్ చేయనప్పుడు డిమాండ్ ఎలా ఇస్తామని, మేము పనికి రామని క్షేత్ర సహాయకులు ఎలా నిర్ధారిస్తారని వేతన దారులు అధికారులను నిలదీస్తున్నారు. పోనీ పనికి రామని కూలీలు అంటే "నో డిమాండ్" క్షేత్ర సహాయకులు నిర్వహించాలి. ఆ "నో డిమాండ్ పత్రాలు" ఉపాధి ప్రోగ్రామింగ్ అధికారి కి సమర్పించాలి. అలా మండలంలో ఏ ఒక్క ఫీల్డ్ అసిస్టెంట్ అయినా చేస్తున్నాడా! అంటే అదీలేదు. అలా చేసినప్పుడు మాత్రమే కూలీలకు పనులపై ఆసక్తి చూపలేదని క్షేత్ర సహాయకులు చెప్పాలి. ఏదీ చేయని ఎఫ్ ఏ లు పై అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని చెప్పడానికి ఇంతకన్నా ఉదాహరణ ఏమికావాలి. ఈ సీజన్లో పనులు సోషల్ ఆడిట్ రికవరీలు వస్తాయన్న భయం క్షేత్ర, సాంకేతిక సహాయకులును వెంటాడుతోంది. డాష్ డాష్ కోసమో! లేదా కూలీలకు మేలు చేద్దామనో! క్షేత్ర, సాంకేతిక సహాయకులు చేయి విదిలించి కలం జులిపించి ఎక్కువ పేమెంట్ వేస్తే "సోషల్ ఆడిట్ రికవరీలు" వస్తాయన్న భయం క్షేత్ర , సాంకేతిక సహాయకుల్లో ముఖ్యంగా కనిపిపిస్తోందని, "మేజర్ న్యూస్" పరిశీలనలో తేట తెల్ల మైంది. గౌరవ జిల్లా కలెక్టరు వారు పనులు చేపట్టేందుకు అనుకూల వాతావరణం ఉందని చెబుతుంటే, ఫీల్డ్ అసిస్టెంట్లు మాత్రం అనుకూలం కాదంటూ వ్యవసాయ పనులు, వాతావరణం బాగాలేదని పనులు వాయిదా కోరుతున్నారంటే కారణం సోషల్ ఆడిట్ భయమే అయి ఉండవచ్చని ఒకరిద్దరు ఉద్యోగులు మాటల్లో కనబడింది.. ఈ కథంతా టెక్నికల్ అసిస్టెంట్లు బ్యాక్ గ్రౌండ్ సపోర్టుగా ఉండి నడిపిస్తున్నట్లు సమాచారం. అయినా టి ఏ ల పై ఎలాంటి చర్యలు లేవు. వేసవిలో చెరువు పనులు చేయిస్తే, ఆ కిక్కే వేరని, ఈ సీజన్ పనుల్లో రికవరీలు, శ్రమ తప్ప ఫలితం ఏమీ ఉండదని భావం కూడా వారిలో ఉందని తెలుస్తోంది. సోషల్ ఆడిట్ జరిగే సమయానికి చెరువులు జల కళ తో నిండి ఉంటాయి కాబట్టి, అందులో దిగి ఆడిట్ అధికారులు కొలతలు తీసుకోవడానికి వీలుపడదు. దాంతో చెరువు పనుల్లో రికవరీ నుంచి ఎఫ్ ఏ లు, టి ఏ లు తప్పించు కోవడం షరా మామూలే.. ఎవరు అవునన్నా, కాదన్నా ఇది జగమెరిగిన సత్యం. కానీ ఇప్పుడు చేపట్ట బోయే పనులు పారం పాండ్స్, సోకు పిట్స్, కంపోస్టు పిట్ లు, పండ్ల తోటలు పెంపకం వంటి పనులు, నీట మునిగే పరిస్థితి లేదు. సోషల్ ఆడిట్ బృందం ఏ సీజన్ లో వచ్చినా, కొలతలు చెక్ చేసుకొనే వీలుంది. దీంతో అధిక మస్తర్లు వేసినా, దినసరి వేతనం ఎక్కువ వేసినా, అడ్డంగా దొరికిపోయే అవకాశం ఉందని, క్షేత్ర, సాంకేతిక సహాయకులు లో గుండెల్లో గుబులు పుడుతోంది. ఈ కారణంతోనే ఉపాధి కూలీలకు పనులు కల్పించుటలో మీన మేషాలు లెక్కిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. కాగా ఈ ఏడాది జరిగే సోషల్ ఆడిట్ బృందానికి చెరువు పనులలో జరిగిన అవకతవకలపై పిర్యాదు చేసేందుకు అవసరమైతే చెరువుల్లో నీరుంటే బండను కొలచి కొలతలు నిర్ధారణ చేయాలని ఆడిట్ బృందానికి సూచిస్తామని కొందరు నోట వినిపిస్తోంది. మొత్తం మీద ఈ వివాదం చిలికి, చిలికి గాలివానగా మారి ఎవరి మెడకు చుట్టుకుంటుందో వేచి చూడాలి.

# ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల దిశను మార్చే చారిత్రాత్మక వేదికగా విశాఖ సిఐఐ సమ్మిట్

- ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి
- రూ.13,25,716/- కోట్ల పెట్టుబడులు ద్వారా 16,13,188 మందికి ఉద్యోగాలు రావడం రాష్ట్ర అభివృద్ధి పట్ల పెట్టుబడిదారుల నమ్మకానికి ప్రత్యక్ష సాక్ష్యం



**లక్కవరపుకోట, నవంబర్ 17, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ను పెట్టుబడుల హబ్ గా మార్చేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఎంత వ్యూహాత్మకంగా శ్రమిస్తున్నారో నిరూపణగా సిఐఐ భాగస్వామి సదస్సు నిలిచిందని ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు త సోమవారం లక్కవరపుకోట తెలుగు దేశం పార్టీ కార్యాలయంలోఎమ్మెల్యే విలేకరుల తో మాట్లాడుతూ విశాఖపట్నంవేదిక గా జరిగిన సి ఐ ఐ సమ్మిట్ ద్వారా 1325716 కోట్లు వచ్చాయి అని దీని ద్వారా 1613188 మందికి ఉద్యోగాలు లభిస్తాయి అని ఇది పెట్టు బడి దారుల నమ్మకం కీ యువత భవిష్యత్తు బాట పడుతుంది అనడానికి కి ఇది నిదర్శనం అన్నారు రాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర మూడు ప్రాంతాలకు సమానంగా పెట్టుబడులు వచ్చేలా మంత్రి లోకేష్ ప్రత్యేకంగా కంపెనీలను గైడ్ చేయడం వారి దా ర్శనికతకు సూచిక గా ఆమె పేర్కొన్నారు ఏపీ సీఆర్డీఏ, ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ , పరిశ్రమలు, వాణిజ్యం, ఐటీ, ఎలక్ట్రానిక్స్, టూరిజం, మున్సిపల్ వంటి కీలక శాఖల్లో ఒప్పందాలు కుదరడం పెట్టుబడులను సమగ్రంగా ఆకర్షిస్తున్న ప్రభుత్వ నైపుణ్యాన్ని చూపింది. అన్నారు అంచనాలకు మించి పరిశ్రమలు ఏపీ వైపు పరిగెత్తి రావడం చంద్రబాబు, లోకేష్ నాయకత్వంలో అభివృద్ధి మళ్ళీ ట్రాక్ పైకి వచ్చిందని నిరూపించింది. అన్నారు పెట్టుబడులు ఒక ప్రాంతానికి మాత్రమే కాకుండా మూడు ప్రాంతాలకు సమానంగా వెళ్లడం... ఇది ప్రభుత్వ వికేంద్రీకరణ నిబద్ధతకు నిదర్శనం...నాడు జీనోమ్ వ్యాలీ, మైక్రోసాఫ్ట్ వంటి టెక్ దిగ్గజాలను హైదరాబాద్ కు తీసుకువచ్చి అభివృద్ధిలో రాష్ట్రాన్ని ముందుంచిన వ్యక్తి చంద్రబాబు. అన్నారు సదస్సు విశాఖలోనే జరిగి ఉండవచ్చు... కానీ పెట్టుబడులు మాత్రం యావత్ రాష్ట్రానికి విస్తరించేలా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కృషి చేశారు... ఇది ఒక్కటే కాదు ప్రతి నియోజకవర్గానికి ఒక ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు చేసి ఇంటికో పారిశ్రామికవేత్తను తయారు చేసేందుకు స్పష్టమైన ప్రణాళికతో ప్రభుత్వం అడుగులు వేస్తుంది. అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి, ఉపాధ్యక్షులు పోతల వెంకటరమణ, ఏఎంసీ డైరెక్టర్ అనకాపల్లి చెల్లయ్య, ఐటీడీపీ రాష్ట్ర కార్యదర్శి చక్కా కిరణ్, టౌన్ పార్టీ ప్రధాన కార్యదర్శి కాపుగంటి వాసు, మాజీ ఎంపీటీసీలు నిరుద్యోగి అమ్మతల్లి నాయుడు, కొట్యాడ రాముడు, మాజీ సర్పంచ్ అప్పలరాజు, క్లస్టర్ ఇంచార్జ్ పెదగాడ రాజు,సూర్యం, మోపాడ కోటి మరియు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# విసురుతున్న చలి పంజా

- రోజురోజుకు పడిపోతున్న ఉష్ణోగ్రతలు
- అర్ధరాత్రి నుంచీ తెల్లవారే వరకు కురుస్తున్న పొగ మంచు
- రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం
- పిల్లలు వృద్దులు జాగ్రత్తగా ఉండాల్సిందే
- వాహనదారులు జాగ్రత్తలు పాటించాల్సిందే





**భోగాపురం, నవంబర్ 17, మేజర్‌న్యూస్:** చలి తీవ్రత పెరుగుతుంది. దానికి తోడు మంచు కురుస్తుండడంతో ఉదయం పూట బయటకు రాలేని పరిస్థితి. ఈ తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ నిపుణులు చెబుతున్నారు. గత వారం రోజుల నుంచి సాధారణ కంటే రెండు నుంచి నాలుగు డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు తక్కువగా నమోదవుతున్నాయి. ప్రధానంగా వృద్ధులు, పిల్లలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్న పరిస్థితి. పొగ మంచు కారణంగా వాహన చోదకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులతో సైతం సూచనలు ఇస్తున్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి చలి ఆలస్యంగానే వచ్చిందని చెప్పొచ్చు. ఈ వారం రోజులుగా ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు మూడు డిగ్రీలు పెరగడంతో చలిపంజా విసురుతుందని చెప్పొచ్చు. రాత్రి నుంచి ఉదయం 7 గంటల వరకు రహదారులపై పొగ మంచుతో వాహన చోదకులు నానా అవస్థలు పడుతున్నారు. కాస్త ఎండ వచ్చేవరకు ప్రయాణాలు వినిపించుకోవాలని నిర్ణయం రాక తప్పదు. చలి తీవ్రత పెరిగే కొద్దీ చిన్న పిల్లలు వృద్దుల్లో ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని వైద్యులు చెబుతున్నారు. కొందరు చలిని తట్టుకొని మొండికేసే వారిలో ఆసుపత్రి పాలవుతున్నారని వైద్యులే చెప్తున్నారు.

## - ప్రభలుతున్న వ్యాధులు

జిల్లాలో కనిష్ట స్థాయికి ఉష్ణోగ్రతలు చేరడంతో పిల్లలు వృద్ధులపై ఆ ప్రభావం తీవ్రంగా పడుతుంది జలుబు దగ్గు గొంతు నొప్పి జ్వరాలు సైతం వస్తున్నాయి. ఆస్తమా ఎలర్జీ నిమోనియా వంటి సమస్యలు ఉన్నవారికి మరింత ఇబ్బంది పెట్టే ప్రమాదం ఉంది. ప్రధానంగా ఇలాంటివారు ముక్కు, చెవులు, తలభాగం కప్పుకొని వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని వైద్యాధికారి వెంకటేష్ తేల్చి చెబుతున్నారు.

## - వాహనదారులు తస్మాత్ జాగ్రత్త

ప్రధాన జాతీయ రహదారులైన ఇటు భోగాపురం నుంచి పూసపాటిరేగ అటు విజయనగరం మీదుగా గజపతినగరం నుంచి బొబ్బిలి వరకు ప్రధాన రహదారుల్లో నిత్యం వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు చేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో వారు పొగ మంచు కారణంగా అప్రమత్తంగా లేకపోతే ప్రమాదాలు తప్పవంటు పోలీసులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. రహదారులపై వెళ్లేటప్పుడు లైట్లు వేసుకొని మెల్లగా వెళ్లాలంటూ భోగాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్ స్పష్టమైన సూచనలు చేస్తున్నారు.

# లైఫ్ సర్టిఫికేట్లను జనవరిలో సమర్పించుకోవాలి

- ప్రభుత్వపింఛన్ దారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రామచంద్ర పండ

**విజయనగరం కార్పొరేషన్, నవంబర్ 17, మేజర్‌న్యూషస్:** ప్రభుత్వ పింఛన్ దారులు జీవన ప్రమాణ పత్రాలను సమర్పించుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పింఛనుదారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రామచంద్ర పండ కోరారు. జీవన ప్రమాణ పత్రములను( లైఫ్ సర్టిఫికేట్లు) 2026 జనవరి ఒకటి నుంచి ఫిబ్రవరి 28 వతేదీ మధ్యకాలంలో మాత్రమే సమర్పించవలసి ఉంటుందని చెప్పారు. ఈ దృవ పత్రతావలను ట్రెజరీ కార్యాలయాల్లో గాని , నెట్ సెంటర్లో గాని చేసుకోవచ్చునని తెలిపారు. ముఖ్యంగా చాలామంది పింఛన్ దారులు నవంబర్ డిసెంబర్ నెలల్లో దృపత్రాలను సమర్పిస్తున్నారని చెప్పారు. నవంబర్ డిసెంబర్ నెలలో సమర్పించిన లైఫ్ సర్టిఫికెట్స్ చెల్లవని తెలిపారు. అందువల్ల పింఛనుదారులు 11.2026 జనవరి ఒకటి నుంచి 2026 ఫిబ్రవరి 28వ తేదీ మధ్యకాలంలోసమర్పించిన ధ్రువ పత్రాలు మాత్రమే చెల్లుబాటు అవుతాయని ఆయన తెలిపారు ఈ విషయాన్ని పింఛన్ దారులు గమనించాలని రామచంద్ర పండ కోరారు.



# ఫిర్యాదుదారుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

- ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 135 ఫిర్యాదులు
- పరిష్కరం కు చర్యలు తీసుకోండి
- ఏసీపీ,సీఐ లకు స్పష్టమైన ఆదేశాలు
- ప్రజా రక్షణే పోలీసులు బాధ్యత..

- సీపీ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ






(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)

ఫిర్యాదుదారుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలనిఅడిషనల్ డి.జి.పి, కమీషనర్ ఆఫ్ పోలీస్ అండ్ అడిషనల్ జిల్లా మేజిస్ట్రేట్ డాక్టర్.శంఖబ్రత భాగ్చి పోలీసు అధికారులకు ఆదేశాలు జారీచేశారు.సిపి డాక్టర్.శంఖబ్రత భాగ్చి ఆధ్వర్యంలో ప్రతీ సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నగర పోలీస్ కాన్ఫరెన్స్ ఈ సోమవారంహాల్లో నిర్వహించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 135 ఫిర్యాదులు రావడం జరిగింది.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండని అధికారులకు స్పష్టమైన ఆదేశాలను జారీ చేశారు.సంబంధిత పోలీసు అధికారులు ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు.

**తక్షణ ఆదేశాలు..**

ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర పోలీసు కమిషనర్ సమక్షంలో నగర సబ్-డివిజన్ ఏ.సి.పి లు, పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొని, ఫిర్యాదులు స్వీకరించారు.ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 135 మంది ఫిర్యాదుదారులు వచ్చి తమ తమ సమస్యలను రిపోర్టులు ద్వారా పోలీసు ఉన్నతాధికారులకు అందజేసారు. పోలీసు ఉన్నతాధికారులు ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాదిదారులతో స్వయముగా మాట్లాడి, వారి వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమస్యకు సంబంధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదిదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించవలసినదిగా ఆదేశాలు ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఫిర్యాదుదారులు ఇచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి అలాగే సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

# అక్రమ నిర్మాణాలకు అధికారుల అండ

- సోకాస్ నోటీసు వచ్చిన తీరు మారని అధికారులు
- రోడ్డు వైండింగ్ ఆక్రమణ అక్రమ నిర్మాణాలు

**గోపాలపట్నం, నవంబర్ 17, మేజర్న్యూస్:** విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల పట్టణ ప్రణాళిక విభాగ జోనల్ కార్యాలయం (జీవీఎంసీ,జోన్5,)57, 54,వవార్డులలో ప్రణాళిక విభాగం అనుమతులకు విరుద్ధంగా అధికారుల ప్రత్యేక అనుమతులతో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి జీవీఎంసీ పట్టణ ప్రణాళిక విభాగానికి విరుద్ధంగా అధికారుల ముందుండి ఈ అక్రమ నిర్మాణాలు నిబంధనలకు విరుద్ధంగా జరిపిస్తున్నారు,266,304,జరుగుతున్న నిర్మాణాలకు రాజకీయ నాయకులు సిఫార్సులు ఉన్నాయంటూ,కొణతాల రామకృష్ణ,మరో నిర్మాణానికి ఎమ్మెల్యే గణబాబు పేరు చెప్పుకుంటూ నిర్మాణాలు జరిపిస్తున్నారు,307 సచివాలయం పరిధిలో జరుగుతున్నటువంటి నిర్మాణానికి టౌన్ ప్లానింగ్ జోన్5,చైన్ మాన్ శ్రీను పర్యవేక్షణలో అదనపు నిర్మాణం జరుగుతుంది జీవీఎంసీ కమిషనర్ ఇప్పటికే జోన్5లో జరుగుతున్న అవినీతి నిర్మాణాలపై అధికారులకు సోకోజు నోటీసులు ఇచ్చి ఉన్నారు అయినప్పటికీ ఈ అధికారులు తీరు మారలేదు రోడ్ వైండింగ్ ఆక్రమణలు అదనపు అంతస్తుల నిర్మాణాలు జరగడంలో ఈ అధికారులు దగ్గరుండి నిర్మాణాలను ప్రోత్సహిస్తూ జరిపిస్తూ తిరును ప్రజల ఖండిస్తున్నారు తూతు మంత్రపు నోటీసులు జారీ చేస్తూ అక్రమ దారులకు కొమ్ముకాస్తున్నారు జీవీఎంసీ జోన్5, పట్టణ ప్రణాళిక విభాగా అధికారులపై జీవీఎంసీ కమిషనర్ దృష్టి సాధించి తక్షణమే అక్రమ నిర్మాణాలను తొలగించి సహ కరిస్తున్న అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కమిషనర్ డిమాండ్ చేస్తున్నారు.







# యువతిని బలి తీసుకున్న కిడ్నీ రాకెట్ దోషులందరికి కఠిన శిక్షలు విధించాలి :ఐద్వా డిమాండ్

**ఆనందపురం, నవంబర్ 17, మేజర్న్యూస్:** ఆనందపురం మండలం,వెలంకి పంచాయతీ బొడ్డపల్లి గ్రామానికి చెందిన యమున అనే యువతి ప్రాణాలు తీసిన కిడ్నీ రాకెట్ కేసులో పాలుపంచుకున్న దోషులందరినీ వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఐద్వా విశాఖ జిల్లా ఐద్వా కమిటీ డిమాండ్ చేసింది. బాధిత కుటుంబానికి రూ.50 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని కోరింది.సోమవారం యమున తల్లి సూరమ్మ, తమ్ముడు నాగేంద్ర, మరదలు సరితలను ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ ఎన్ మాధవి, వై. సత్యవతి, భీమిలి ఐద్వా కార్యదర్శి కే. నాగరాణి కలిసి పరామర్శించారు. అనంతరం వారు జరిగిన ఘటన వివరాలు తెలుసుకున్నారు.ఎనిమిదేళ్ల క్రితం భర్తను కోల్పోయిన యమున పది సంవత్సరాల బిడ్డతో తల్లిదండ్రుల వద్ద ఉంటూ ఒక ప్రముఖ దినపత్రికలో ఏజెంట్గా పని చేస్తూ జీవనం సాగిస్తుండేది. ఈ క్రమంలో గాజువాకకు చెందిన సూరి, సత్య, పద్మ అనే వ్యక్తులు స్నేహితుల పేరుతో ఆమెతో పరిచయం పెంచుకున్నారని కుటుంబ సభ్యులు తెలిపారు. కొన్నేళ్లుగా ఆమెను నమ్మించి కలిసిమెలిసి తిరిగిన వీరు ఇటీవల అరకు పిక్నిక్కు వెళుతున్నామని చెప్పి యమునను తీసుకెళ్లి, మదనపల్లిలో ఆమెను శవంగా మార్చారని వెల్లడించారు.విచారణలో యమునపై కిడ్నీ తొలగింపు ఆపరేషన్



నిర్వహించబడిందని, ఆపరేషన్ లోపాలు, సమస్యల వలన ఆమె మృతిచెందినట్లు పోలీసులు నిర్ధారించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయగా, ఇప్పుడు వరకు డిసిహెచ్ఎస్ డాక్టర్ ఆంజనేయులు, బాలరంగడు, మెహర్ రాజ్, ఆపరేషన్ చేసిన వైద్యుడు, అలాగెసూరి-సత్య-పద్మలను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నప్పటికీ, సంఘటనకు కారణమైన కీలక వ్యక్తులు ఇంకా అరెస్టు కాలేద రాలేదని అన్నారు.

## రోడ్డు మధ్యలో వాహనాలు పార్కింగ్ తొలగించండి

- ప్రజల ప్రయాణాలకు ఆటంకంగా రోడ్లమీద నిలిపిన పార్కింగ్ వాహనాలు తొలగించాలి



**గోపాలపట్నం, నవంబర్ 17, మేజర్న్యూస్:** గోపాలపట్నం 91 వ వార్డు విజయ మెడికల్ ఆపోజిట్ రోడ్ రామకృష్ణ నగర్ నుండి లక్ష్మీ నగర్ వెళ్ళు ప్రధాన రహదారి నానుకుని ఉన్న రోడ్లో రవాణాకు ఆటంకంగా కొన్ని నెలలుగా వాహనాలను నిలిపివేస్తూ ప్రజలకు ఆటంకంగా ఇబ్బందికరంగా మారిన వైనాన్ని ప్రజలు గుర్తించి ఆందోళన చేస్తున్నారు ఉదయం సాయంత్రం వేళలలో భారీ ట్రాఫిక్ మధ్య స్కూల్ పిల్లలు ఉద్యోగాలకు వెళ్లేవారు సమయానికి కార్యాలయాలకు పాఠశాలకు చేరలేక ఇబ్బంది పడుతున్నారు ఈ వాహనాలు ప్రజా రవాణాకు ఏర్పాటు చేసిన రహదారులపై నియమ నిబంధనలకు విరుద్ధంగా పార్కింగ్ చేయడం చట్టరీత్యా నేరమైనప్పటికిని బాధ్యత రహస్యంగా వాహన యజమానులు నిబంధనలను ఉల్లంఘిస్తూ రోడ్లనే కబ్జా చేస్తూ కార్లు పార్కు చేస్తున్నారు వీటి ద్వారా ప్రజలు రవాణా సౌకర్యాన్ని కోల్పోతూ పలు ఇబ్బందులకు గురవుతున్నారు దీనిపై గోపాలపట్నం ట్రాఫిక్ పోలీసు వారు తగు చర్యలు తీసుకొని ప్రయాణికులు సుఖమాన ప్రయాణం అందించగలరని నిలిపివేసిన వాహనాలను తొలగించే దిశగా చర్యలు తీసుకోవాలని స్థానికులు గోపాలపట్నం పోలీసు వారిని పోలీస్ కమిషనర్ వారిని కోరుతున్నారు.

## ఆరో వార్డు టీడీపీ అధ్యక్షులుగా భాధ్యతలు స్వీకరించిన గరే గురునాథ్ ను సత్కరించిన రేవల్లపాలెం టీడీపీ నేతలు



**మధురవాడ, నవంబర్ 17, మేజర్న్యూస్:** మధురవాడ జీవీఎంస్ ఆరో వార్డు టీడీపీ అధ్యక్షులుగా గరే గురునాథ్ పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా నాగోతి వెంకట్రావు పోతిన శ్రీను పోతన పెంటయ్య రేవల్లపాలెం నుంచి పలువురు సీనియర్ నాయకులు కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి పట్ల దూసుకెళ్తున్న సందర్భంగా ఆరోవార్డ్ అధ్యక్షులుగా యువతకి ఇవ్వడం అభినందనీయం అని అన్నారు. వార్డులో ఏ సమస్య అయినా ఎమ్మెల్యే గంటా దృష్టికి తీసుకువెళ్లి తక్షణమే పరిష్కారం అయ్యే విధంగా చూడాలని గురునాథ్ ని కోరారు. అన్ని గ్రామాల సభ్యులు అభిప్రాయాలతో గరే గురునాథ్ పై నమ్మకంతో టీడీపీ వార్డ్ అధ్యక్షులు గా అవకాశం కల్పించినందుకు భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావుకి కృతజ్ఞతలు తెలిపారు. వార్డ్ అధ్యక్షులు గరే గురునాథ్ ను అభినందిస్తూ దుష్శాలువాతో సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో ఆరో వార్డు బిసి సెల్ అధ్యక్షులు రెడ్డి సత్యనారాయణ వార్డ్ కోశాధికారి కొరగంజి సూరిబాబు బూత్ ఇన్చార్జి కొల్లి బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

## నగరాల కార్పొరేషన్ చైర్మన్ మరుపిల్ల తిరుమలేష్ అకాల మరనానికి సంతాపం తెలిపిన నాగోతి సూరప్రకాష్

**మధురవాడ, నవంబర్ 17, మేజర్న్యూస్:** ఆంధ్రప్రదేశ్ నగరాల కార్పొరేషన్ చైర్మన్ మరుపిల్ల తిరుమలేష్ సోమవారం అకాల మరనం చెందారు. ఆయన అకాల మరణాన్ని చింతిస్తూ రాష్ట్ర నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ నాగోతి సూర్య ప్రకాశరావు సంతాపం తెలియచేసారు. ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ఇటీవల కార్పొరేషన్ ల చైర్మన్ లను డైరెక్టర్ ల ను నియమించారు. అందులో భాగంగా నగరాల కార్పొరేషన్ చైర్మన్ గా మరుపిల్ల తిరుమలేష్ నియమించబడ్డారు. ఆయన అనతి కాలంలోనే ఆంధ్రప్రదేశ్ లో నగరాల కులస్థులు ఎక్కువగా ఉన్న విశాఖ విచ్చేసి అందరిని సమన్వయం చేసారు. భాధ్యతలు స్వీకరించిన అతి తక్కువకాలంలో నేడు అకాల మరణం నగరాలకు ఆయన కుటుంబానికి తీరని లోటు అని అన్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ సంతాపం తెలిపినట్లు నాగోతి సూర్యప్రకాష్ తెలిపారు.





### గణపతి ఓంకారేశ్వర శివాలయంలో

## అబ్బురపరిచిన కోలాట నృత్యం



**మధురవాడ, నవంబర్ 17, మేజర్‌న్యూస్:** మధురవాడ వాంబేకాలనీ శ్రీ గణపతి ఓంకారేశ్వర శివాలయంలో కార్తీకమాస ఉత్సావాలు నిర్వహించారు. సోమవారం కార్తీకమాసం ఆఖరి సోమవారం కావటంతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా కోలాట నృత్యాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాలు ఆలయ ప్రధాన అర్చకులు శంకర్, ఆలయ నిర్వాహకులు నోడగల భవాని ఆధ్వర్యంలో నిర్వహించారు. మధురవాడ ప్రాంతం కు చెందిన శ్రీ లక్ష్మీ నరసింహ కోలాటం బృందం గురువు సిరిపురపు సంతోషి ఆధ్వర్యంలో బృందం సభ్యులు పాల్గొని కోలాటం నృత్యం ప్రదర్శించారు. వారు ప్రదర్శించిన కోలాటం నృత్యాన్ని భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని తిలకించారు. కోలాటం నృత్యం తిలకించిన భక్తులు కోలాటం నృత్యం హిందూ సంప్రదాయానికి ఎంతో విలువనిస్తూ భక్తి భావంతో భక్తి పాటలకు కోలాటం నృత్య ప్రదర్శన మమ్ములను ఎంతగానో ఆకట్టుకుందని కొనియాడారు.

## వార్షిక స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ



**విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 17, మేజర్‌న్యూస్:** ఫోర్ట్ స్టేడియంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా.. అకాడమీ విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో సాయి విద్యార్థులకు వార్షిక స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ సోమవారం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏపీ వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు, వాలీబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షులు విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు, ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే పి విష్ణుకుమార్ రాజు వారితో పాటు సాయి చీఫ్ కోచ్ సత్యనారాయణ , జి సూరిబాబు అధ్యక్షులు, వాలీబాల్ అసోసియేషన్ విజయనగరం, కె.ఆర్. ఏ కుమార్ సెక్రెటరీ వాలీబాల్ అసోసియేషన్ విశాఖపట్నం, మోహన్ బాబు, వాలీబాల్ కోచ్ క్రీడాకారులు, పాల్గొన్నారు.

## వేర్నీ దుర్గా నగర్ లో శివలింగానికి ప్రత్యేక పూజలు

**ఆరిలోవ, నవంబర్ 17, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 13వ వార్డు పరిధిలో గల వేర్ని దుర్గా నగర్ లో శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ సాయి సహిత దేవాలయంలో గ్రామ, ఆలయ ప్రెసిడెంట్ పి ఐ బాలరాజు ఆధ్వర్యంలో కార్తీక సోమవారం ఆఖరి రోజు కావడంతో శివలింగానికి ప్రత్యేక



పూజలు చేసి ప్రసాదాలు భక్తులకు పంచిపెట్టారు. విశాఖ తూర్పు డాక్టర్ వింగ్ విభాగం అధ్యక్షులు దేవుని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. శివారు గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పూజల్లో పాల్గొన్నారు. ఆలయ గ్రామ అధ్యక్షులు పి ఐ బాలరాజు, గౌరవ సలహాదారులు డాక్టర్ ఆర్ ఎస్ నాయుడు, సభ్యులు జి రాము, గంగరాజు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సిఐఐ సదస్సులో నగరం ఆకర్షణీయంగా నిలిచింది

**- విశాఖ నగర సుందరీకరణకు ముగ్ధులైన ప్రపంచ దేశాల ప్రతినిధులు - జీవీఎంసీ కి రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రశంసలు స్ఫూర్తిదాయకం - జీవీఎంసీ ఉద్యోగులకు, పారిశుద్ధ్య కార్మికులకు ప్రత్యేక అభినందనలు**

**- జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్**

**విశాఖపట్నం, నవంబర్ 17, మేజర్‌న్యూస్:** నవంబర్ 14, 15వ తేదీలలో విశాఖ వేదికగా జరిగిన 30వ సిఐఐ భాగస్వామ్య సదస్సు విజయవంతం అయిందని, అందుకు విశాఖ నగరాన్ని సుందరీకరించి శాశ్వత పద్ధతిన అభివృద్ధి పరిచిన జీవీఎంసీ ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక ప్రశంసలతో అభినందించారని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. సోమవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో పి జి ఆర్ ఎస్ కార్యక్రమం ప్రారంభానికి ముందుగా జివిఎంసి అధికారులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ విశాఖ నగరంలో ప్రతిష్టాత్మకంగా జరిగిన సి ఐ ఐ భాగస్వామ్య సదస్సు లో 120 పైగా దేశాల ప్రతినిధులు, అతిథులు, పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారని, విశాఖ నగర అభివృద్ధి, సుందరీకరణను చూసి ముగ్ధులై విశాఖ నగరం ప్రపంచ దేశాలను ఆకర్షిస్తుందని వారు ప్రశంసలు కురిపించారన్నారు. ఈ ప్రతిష్టాత్మక సదస్సుకు విశాఖ నగరం ప్రత్యేక ఆకర్షణీయంగా నిలిచి సదస్సుకు విజయానందించిందని నేరుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారన్నారు. అందుకు నిరంతర శ్రమతో విశాఖ నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దడంలో ప్రత్యేక కార్యాచరణ చేపట్టిన విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు ను, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ను, రెండు మూడు నెలల నుండి నిరంతరం శ్రమించి ప్రత్యేక విధులను కనబరిచిన జీవీఎంసీ అధికారులను సమ్మిట్ అభినందన సభలో ముఖ్యమంత్రి అభినందించి ప్రశంసించారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జీవీఎంసీ కి అందించిన ప్రశంసలు అధికారులకు, ఉద్యోగులకు, పారిశుధ్య కార్మికులకు ఎంతో ఆనందాన్నిస్తూ స్ఫూర్తిని కలిగించాయని, జీవీఎంసీ యంత్రాంగ నిరంతర శ్రమకు ఫలితంగా సమ్మిట్ విజయాన్ని అందించిందన్నారు . జీవీఎంసీ కీర్తికి శ్రమించిన అధికారులకు, జోనల్ కమిషనర్లకు, ఉద్యోగులకు, పారిశుధ్య కార్మికులకు పేరు పేరునా తన ప్రత్యేక అ బి ్ న ం ద ్ న ల న ు తెలియజేసుకుంటున్నానన్నారు. సి ఐ ఐ భాగస్వామ్య సదస్సు కొరకు మాత్రమే కాకుండా త్వరలో జరుగనున్న నేవీ డే, మిలాన్, ఐ ఎఫ్ ఆర్ , తదితర కార్యక్రమాలకు సిద్ధంగా ఉండేలా విశాఖ నగరంలో జంక్షన్లు,పచ్చదనం, లైటింగ్, ం ో డ ్ ్ల , ఫుట్పాతులు, సెంటర్ మీడియన్ లు సుందరీకరించి దీర్ఘకాలికంగా ఉండేటట్లు అభివృద్ధి పరచడం జరిగిందని, రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ పి. నారాయణ, ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎస్. సురేష్ కుమార్ లు సమ్మిట్ కు విశాఖ నగరాన్ని అభివృద్ధి పరిచి సుందరీకరిస్తున్న పనులను నగరంలో స్వయంగా పర్యటించి పరిశీలించడం జరిగిందన్నారు. మొంథా తుఫాను సంభవించినప్పటికీ కూడా వాటికి ముందస్తుగా ప్రత్యేక కార్యాచరణ చేపట్టి సదస్సు పనులలో ఎటువంటి ఆటంకాలు కలుగకుండా అధికారులు చేపట్టిన ప్రత్యేక కార్యాచరణ అభినందనీయమన్నారు. పర్యాటక ప్రాంతంగా విశాఖ నగర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని , ఆ దిశగా విశాఖ నగరాన్ని నిత్యం పరిశుభ్రతతో , సుందరీకరణను పాటిస్తూ అధికారులు, ఉద్యోగులు నిత్య కార్యాచరణ చేపట్టాలని కమిషనర్ తెలిపారు. సదస్సు పనులలో గుత్తేదారులు భాగస్వామ్యమై చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేసినందుకు వారికి అభినందనలు తెలిపారు. అనంతరం ఈ సదస్సుకు దిశా ,నిర్దేశాన్ని సూచించి నిరంతరం అధికారులకు సూచనలను అందిస్తూ విశాఖ నగరాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక శ్రద్ధను కనబరిచిన జీవీఎంసీ కమిషనర్ కు అధికారులు పుష్పగుచ్ఛాలను అందించి అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో జీవీఎంసీ అదనప కమిషనర్లు డి.వి. రమణమూర్తి, ఎస్ ఎస్ వర్మ, ప్రధాన ఇంజనీరు పి వి వి సత్యనారాయణ రాజు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ ఎన్ వి నరేష్ కుమార్, చీఫ్ సిటీ ప్లానర్ ఎ .ప్రభాకర రావు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి . వాసుదేవరెడ్డి, డిసిఆర్ ఎస్ శ్రీనివాసరావు, డిడిహెచ్ ఎం. దామోదరరావు, పర్యవేక్షక ఇంజనీర్లు, డిసిపిలు, ఎసిపిలు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# ఐక్యతకు యూనిటీ మార్చ్ - ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

**విశాఖ సిటీ, నవంబర్ 17, మేజర్‌న్యూస్:** యూనిటీ మార్చ్ దేశ ఐక్యతకు కొత్త దిశానిర్దేశం చేస్తుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ మై భారత్ ఆధ్వర్యంలో సోమవారం పాత గాజువాక జంక్షన్‌లో సర్దార్ ఏ150 యూనిటీ మార్చ్ ఐక్యత నడక ర్యాలీని జెండా ఊపి ఆయన ప్రారంభించారు. ఈ సందరర్భంగా పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ ఏక్ భారత్ ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాలను సాధించేందుకు యువతలో ఐక్యత, దేశభక్తి పట్ల పౌర బాధ్యతను పెంపొందించడానికి ర్యాలీ దోహదపడుతుందన్నారు. విద్యార్థులు, యువత మై భారత్ పోర్టల్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. యువజనుల్లో ఏకత, దేశభక్తి, పౌర బాధ్యత,భావనలను నింపాలన్నదే యూనిటీ మార్చ్ సంకల్పమన్నారు. పౌరుల మధ్య పరస్పర అవగాహన, విశ్వాసాన్ని ర్యాలీ మరింత పెంచుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని నిలబెట్టే ఒక భావన అని పేర్కొన్నారు. విద్యార్థులచే యూనిటీ మార్చ్ ప్రతిజ్ఞ చేయించారు. మై భారత్ డిప్యూటీ డైరక్టర్ గొర్లి మహేశ్వరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు నాగనబోయిన



నాగేశ్వరరావు, కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్రం రాష్ట్ర సలహా కమిటీ పూర్వపు సభ్యులు కాండ్రేగుల వెంకటరమణ, ప్రస్తుత సలహాదారు కొండా ప్రసాద్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎస్. దానేష్, బిజెపి రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్ కే. నర్సింగరావు, బిజెపి ఉపాధ్యక్షులు సారిపల్లి నూకరాజు, దాడి రమేష్, పొలిమేర శ్రీనివాస్, ఏపీఐ ఐసీ డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాసరావు, విజయబాబు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా కలెక్టరేట్ ముందు భూ యజమానులు ఆందోళన...

**- సోమవారం స్పందన లో రైతుల వినతి**

**భీమునిపట్నం, నవంబర్ 17, మేజర్‌న్యూస్:** స్థానిక జీ.వి.ఎం.సి 2వ వార్డు సంగివలస సర్వే నంబర్ 25లో6 లో పట్టా భూములు రియల్ ఎస్టేట్ వ్యాపారులు రోడ్ గా చూపించి వారి భూములు విలువ పెంచుకునేందుకు.అధికారులను తప్పుడు దోవ పట్టిస్తున్నారని భూ యాజమానులు సోమవారం జిల్లాకలెక్టరేట్ ముందు ఆందోళన చేపట్టి స్పందనలో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. సర్వే నంబర్ 25లో6లో బోర. అప్పయ్యమ్మ కు సంక్రమించిన భూమి బోర సూరిబాబు. తుపాకుల శ్రీను. వంక రాము తదితరులు కొనుగోలు చేసుకుని భీమిలి రిజిస్ట్రర్డ్ కార్యాలయంలో రిజిస్ట్రర్డ్ కాబడినది. రెవెన్యూ రికార్డులో తమ పేర్లతో భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారులు తప్పుడు రికార్డ్స్ సృష్టించి పక్కా భూములు రోడ్ చేసి వారి భూములకు మంచి ధర తెచ్చుకునేందుకు భూములు యజమానులు బయపెడుతున్నారని భూ యాజమానులు ఆందోళన వ్యక్తం చేశారు. భీమిలి అధికార్లు రియల్ ఎస్టేట్ వ్యాపారులతో



చేతులుకల్పి తణుకు అన్య యంచేసే విధంగా వ్యవహరిస్తున్నారని రైతులు చెప్పారు. జిల్లా అధికారులు ఈవిషయం పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని రైతులుజిల్లా కలెక్టర్ ని కోరారు. రైతులు వారికి సంబంధించిన రెవెన్యూ పట్టాలు కలెక్టర్లు కు సమర్పించారు. భీమిలి ప్రాంతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు మోసాలకు అధికార్లు చెక్ పెట్టాలని రైతులు కలెక్టర్లు కు ఈ సందర్భంగా విన్నవించారు.

# చంద్రబాబు క్షమాపణ చెప్పాల్సిందే - స్టీల్ కార్మికులు డిమాండ్



**విశాఖ సిటీ, నవంబర్ 17, మేజర్‌న్యూస్:** వైజాగ్ స్టీల్ ప్లాంట్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎపి సీఎం చంద్రబాబు నాయుడు క్షమాపణలు చెప్పాలని వైయస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ డిమాండ్ చేశారు. విశాఖపట్నం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. స్టీల్ ప్లాంట్‌పై చంద్రబాబువి దుర్మార్గమైన వ్యాఖ్యలనీ వైయస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ దుయ్యబట్టారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చర్యలను ఆయన అడ్డుకోవాలని లేని పక్షంలో ఆయన ఆంధ్రద్రోహిగా మిగలడం ఖాయమన్నారు. కోవిడ్ సమయంలో పని చేసి ఆక్సిజన్ అందించిన వీఎస్‌పీ కార్మికులకు ద్రోహం చెయ్యాలని చూస్తే ఊరుకోరని తెలిపారు. స్టీల్ ప్లాంట్ విషయంలో చంద్రబాబు ఎన్నికల ముందు ఒకమాట ఆ తర్వాత మరోమాట అన్నారు. సంస్థ ప్రైవేటీకరణకే మొగ్గు చూపి స్టీల్ ప్లాంట్ కార్మికులకు చంద్రబాబు ద్రోహం చేస్తున్నారని కొండా రాజీవ్ తీవ్ర ఆక్షేపణలు గుప్పించారు. కేంద్ర ప్రభుత్వంతో నవరత్నాలు హోదా పొందిన విశాఖ స్టీల్ ప్లాంట్‌ను వైట్ ఎలిఫెంట్ అంటూ, కార్మికులు ఇళ్లల్లో పడుకుని జీతాలు అడుగుతున్నారన్న సీఎం చంద్రబాబు వ్యాఖ్యలపై వైయస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు వెంటనే విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

**సంస్థ ప్రైవేటుపరమే బాబు లక్ష్యం:**

ఉత్తరాంధ్ర ప్రగతితో పాటు, రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి దశ, దిశను మార్చిన గొప్ప సంస్థ విశాఖ స్టీల్ ప్లాంట్. విశాఖ నగరాన్ని ఏకంగా ఉక్కు నగరం అని పిల్చుకునే స్థాయికి తీసుకెళ్లింది ఆ సంస్థ. అలాంటి స్టీల్ ప్లాంట్‌ను అవహేళన చేయడంతో పాటు, అందులో పని చేసే కార్మికులను కూడా చంద్రబాబు అవమానించేలా మాట్లాడ్డం బాధాకరం. కేవలం స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటుపరం చేయాలన్న దురుద్దేశంతోనే చంద్రబాబు ఈ రకంగా మాట్లాడారనీ వక్కాణించారు. అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ కూటమికి అత్యధిక మెజార్టీ అందించిన నియోజకవర్గం గాజువాక. అక్కడ సింహభాగం ఓట్లు స్టీల్ ప్లాంట్ కార్మికులవే... తేదాపాకి అత్యధిక మెజార్టీ ఇచ్చిన నియోజకవర్గంలో ఉన్న అతి పెద్ద సంస్థ అయిన స్టీల్ ప్లాంటునే మీరు ప్రైవేటీకరణ చేస్తున్నారంటే.. రాష్ట్రంలో మిగిలిన నియోజకవర్గాల పరిస్థితి ఏంటన్నది చెప్పనవరం లేదు.

**కార్మికుల కష్టం, త్యాగం గుర్తులేదా బాబూ...?**

ఇంటికి తాళాలు వేసుకుని పడుకుంది కార్మికులు కాదు. కరోనా వంటి విపత్తులు సంభవించినప్పుడు చంద్రబాబునాయుడే హైదారాబాద్‌లో తన ఇంటికి తాళాలు వేసుకుని పడుకున్నారు. ఆ సమయంలో కూడా స్టీల్ ప్లాంట్ కార్మికులు తమ రక్తాన్ని చెమటగా చిందించి ఆక్సిజన్ ఉత్పత్తి చేసి, కోవిడ్ సమయంలో దేశానికి ఊపిరిలూదారు. అలాంటి కార్మికులను ఇంత అవమానకరంగా మాట్లాడ్డం సిగ్గుచేటు. సంస్థ ప్రైవేటీకరణపై మీ స్టాండ్ అని ఎన్నికల ముందు చెప్పకుండా కార్మికులను మోసం చేశారు. నేడు వాస్తవం ప్రజలకు, కార్మికులకు అర్ధమయింది. కార్మికులను వీఆర్ఎస్ పేరుతో సాగనంపుతున్నారు. పదవీ విరమణ చేసిన వారి స్థానంలో కొత్త నియామకాలు లేవు. మరోవైపు స్టీల్ ప్లాంట్‌ను 32 విభాగాలు చేసి, అమ్మేసే పని మొదలుపెట్టారు. ఆ దిశలో మరో ముందడుగే.. శనివారం చంద్రబాబు వ్యాఖ్యలు. కేంద్రం ప్యాకేజీ సంస్థ బ్యాంక్ రుణాలకే సరిపోయింది. అంటే ప్లాంట్‌ను కాపాడుకోవడంలో టీడీపీ కూటమి ప్రభుత్వం ఏ మాత్రం పని చేయడం లేదని స్పష్టమవుతోందన్నారు.

# బూత్ కమిటీల ఏర్పాటు ఎంతో కీలకం..

**- వార్డులలో పర్యటించి వైసిపి శ్రేణులతో భేటీ**

**- దక్షిణ వైయస్ఆర్సీపీ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్**



**విశాఖపట్నం, నవంబర్ 17, మేజర్‌న్యూస్:** వార్డు స్థాయిలో బూత్ కమిటీల ద్వారానే వైసీపీ పటిష్టం అవుతుందని మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్కుమార్ అన్నారు. 32 34 36 37 వార్డులలో సోమవారం వాసుపల్లి గణేష్ కుమార్ పర్యటించారు. కార్పొరేటర్లు వార్డు అధ్యక్షుల తో సమావేశం నిర్వహించి బూత్ కమిటీ, వార్డు కమిటీ, అనుబంధ సంఘాల కమిటీలు ఎలా వేయాలో వారికి వివరించారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ వచ్చే ఏడాది జనవరిలో స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నాయని గుర్తు చేశారు.అలాగే మార్చిలో జీవీఎంసీ ఎన్నికలు వుంటాయన్నారు.కాబట్టి, బూత్ కమిటీల ఏర్పాటు ఎంతో కీలకం అన్నారు. పార్టీలో కష్ట బడి పనిచేసే వారికి ప్రాధాన్యత ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇప్పటికే పార్టీ డిజిటల్ బుక్ ద్వారా నాయకులు కార్యకర్తల పని తీరును పార్టీ అధిష్టానవర్గం పరిశీలిస్తుందని పేర్కొన్నారు. కాబట్టి బూత్ కమిటీల ఏర్పాటు విషయంలో ఎలాంటి ఏమరపాటు వద్దని హితవు పలికారు. పని చేసే వారికి కమిటీలో ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ ప్రెసిడెంట్ సనపల రవీంద్ర భరత్, 37వ వార్డ్ కార్పొరేటర్ చెన్నా జానకిరామ్, 32వ వార్డ్ అధ్యక్షులు రాజారెడ్డి, 34వ వార్డ్ లింగం శ్రీను, 36 వ వార్డ్ అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ షకిల్, 37వ వార్డ్ అధ్యక్షులు ఆకుల యేసు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ రేయి డేవిడ్ రాజు,జిల్లా జనరల్ సెక్రటరీ గంగళ్ల రామరాజు, సౌత్ ప్రెసిడెంట్లు ఈ కార్యక్రమంలో సౌత్ ప్రెసిడెంట్లు జిల్లా అధ్యక్షులు, జిల్లా కమిటీ,వార్డ్ కమిటీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 13 వ వార్డు లో అన్న సమారాధన

## - వెలగపూడి ప్రతాప్ రుద్ర



**ఆరిలోవ, నవంబర్ 17, మేజర్‌న్యూస్:** ఆరిలోవ,13వ వార్డు, నలభై గజాలు, శివాజినగర్ గ్రామంలో వెలసియున్న శ్రీ జ్యోతిర్లింగేశ్వర శివాలయం లో కార్తీక మాసం ఆఖరి సోమవారం సందర్భంగా శివలింగాలకు అన్నాభిషేకం ఆలయ పురోహితులచే నిర్వహించి అనంతరం రెండువేల మందికి అన్నసమారాధన కార్యక్రమం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి విశాఖ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు కుమారుడు, తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు వెలగపూడి ప్రతాప్ రుద్ర ముఖ్య అతిధిగా హాజరై అన్నసమారాధన వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ,వార్డు టీడీపీ అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు, ప్రధాన కార్యదర్శి తురకపూడి బాలస్వామి కలిసి ప్రారంభించారు. ఆలయ కమిటీ సభ్యులు పిల్లి వీర్రాజు,తెలుగుయువత అధ్యక్షులు వడిసెల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కిల్లంశెట్టి శ్రీనివాసరావు ,సహాయ కార్యదర్శి సోనాపురం సుధాకర్ ,వార్డు టీడీపి కమిటీ సభ్యులు నెల్లి అప్పారావు, ఓశెట్టి పైడిరాజు, చింతలపూడి నాగేశ్వరావు,మహిళా కమిటీ ప్రధాన కార్యదర్శి కర్రి మణి, తదితరులు పాల్గొన్నారు.

# 21న విశాఖలో పిటిషన్ల కమిటీ పర్యటన

**విశాఖ సిటీ, నవంబర్ 17, మేజర్‌న్యూస్:** పిరుదులపై శాసన సభ కమిటీ సమావేశం ఈ నెల 21న శుక్రవారం ఉదయం 11.00 గంటలకు విశాఖపట్నం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించబడుతుందని శాసన సభ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్యదేవర ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో చిత్తూరు శాసన సభ్యులు గురజాల జగన్ మోహన్ కమిటీకి సమర్పించిన “సమగ్ర భూసర్వే పిటిషన్‌పై చర్చ జరుగనుందని పేర్కొన్నారు.

# స్కూల్ విద్యార్థినిలకు పెందుర్తి సీఐ అభయం..

- **పెందుర్తి ప్రభుత్వ హై స్కూల్ లో విద్యార్థిని లతో సీఐ ముఖాముఖీ**
- **మహిళ పై జరుగుతున్న దాడులు.. నేరాల పై అవగాహన**



**పెందుర్తి, నవంబర్ 17, మేజర్‌న్యూస్:** పెందుర్తి ప్రభుత్వ హై స్కూల్ లో పదవ తరగతి విద్యార్థినిలకు పెందుర్తి పోలీసులు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పెందుర్తి సీఐ సతీష్ కుమార్ స్వయంగా విద్యార్థినిలతో స్నేహపూర్వకంగా మాట్లాడి, క్రమశిక్షణతో చదువుకుంటే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ప్రోత్సహించారు. విద్యార్థులు అడిగిన ప్రతి ప్రశ్నకు సమగ్రంగా సమాధానమిచ్చారు.ముఖ్యంగా మహిళా రక్షణ, వ్యక్తిగత భద్రత, మత్తు పదార్థాల అనర్థాలు, సైబర్ నేరాలు వంటి కీలక అంశాలపై అవగాహన కల్పించారు.వ్యక్తిగత భద్రత అపరిచితులతో వ్యక్తిగత విషయాలను పంచుకోవద్దని, అపరిచితుల వాహనాలలో ప్రయాణించవద్దని విద్యార్థినిలకు సూచించారు.స్త్రీల పై నేరాలు.. చట్టపరమైన శిక్షలు.. జరిగే వేధింపులు, దాడులు,అసభ్య ప్రవర్తనపై చట్టంలో ఉన్న శిక్షలను విద్యార్థుని లకు వివరించారు. ఎవరైనా తమపై దాడి చేసినా, వేధించినా వెంటనే పోలీసులకు లేదా తమ తల్లిదండ్రులకు తెలియజేయాలని, అందిన సమాచారాన్ని పూర్తిగా గోప్యంగా ఉంచి నేరస్తులపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.మత్తు పదార్థాల ప్రమాదాలు గంజాయి వంటి మత్తు పదార్థాలను కలిగి ఉండటం, సేవించడం, సరఫరా చేయడం తీవ్రమైన నేరమని స్పష్టం చేశారు. ఇవి విద్యార్థుల భవిష్యత్తును ఎలా దెబ్బతీస్తాయో ఉదాహరణలతో వివరిస్తూ, ఎక్కడైనా ఇటువంటి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. సైబర్ నేరాలపై అవగాహన సైబర్ మోసాలు ఎలా జరుగుతాయో, ఏ విధంగా విద్యార్థులు మరియు పెద్దలు మోసపోతున్నారో వివరించారు.ఏ పరిస్థితుల్లోనూ ఓటిపి లు, బ్యాంక్ వివరాలు ఇతరులకు ఇవ్వకూడదని,అనుమానాస్పద లింకులు, సందేశాలు, కాల్స్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని ఉదాహరణలతో చెప్పారు.అలాగే ఈ విషయంలో



తల్లిదండ్రులకు కూడా జాగ్రత్తలు సూచించి అవగాహన కల్పించాలని విద్యార్థినిలను కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినిలు సీఐ సతీష్ సూచనలను ఆసక్తిగా విద్యార్థులు విన్నారు. మరియు చాలా విషయాలు తెలుసుకున్నామని సీఐ కు ప్రత్యేక అభినందనలు స్కూల్ విద్యార్థులు తెలిపారు.

## మేజర్ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిని నేనే...

**- పార్టీ ప్రజా ఆశీస్సులు తనకే..**

**- నేతింటి విశ్వేశ్వరరావు..**



**నరసన్నపేట, నవంబర్ 17, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా నేతింటి విశ్వేశ్వరరావు / నేతింటి భారతి పోటీ చేసేందుకు ఆసక్తిగా ఉన్నామని, నరసన్నపేట ప్రజలందరూ తనకు ఆదరిస్తున్నారని, గత కొన్నేళ్లుగా తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, పార్టీ విధేయుడుగా పనిచేస్తున్నానని, ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి నరసన్నపేట మేజర్ పంచాయితీ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పిస్తారనే సంపూర్ణ నమ్మకం ఉందని, పార్టీ పెద్దలు అందరి ఆశీస్సులు తనకు ఉన్నాయని, ప్రజా ఆశీస్సులతో నరసన్నపేట ప్రజలకు అవినీతి రహిత పాలన అందించేందుకు ధనవంతు కృషి చేస్తానని, త్రాగునీరు పారిశుధ్యం మౌలిక వసతుల కల్పనకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతానని నేతింటి విశ్వేశ్వరరావు పత్రికా ముఖముగా తెలియజేశారు. అధికార పార్టీ తన అభ్యర్థిత్వానికి సంపూర్ణ మద్దతు ఇస్తుందని ఆయన అన్నారు. మేజర్ పంచాయతీలోని ప్రజలందరినీ కలుసుకుంటున్నానని వారందరూ తన సంపూర్ణ మద్దతిస్తున్నారని ప్రజా ఆదరణ తనకు మరింత .

## కదిలిన కళింగ వైశ్య సంఘ ప్రతినిధులు..

**- కళాశాల రహదారి గుంతలను పూడ్చారు**

**నరసన్నపేట, నవంబర్ 17, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని ప్రజా అవసరాలకు ప్రధాన మార్గం కళాశాల రహదారి. బజారు ప్రాంతానికి చేరుకునేందుకు ప్రధాన మార్గం. ప్రభుత్వ అధికారులు, గ్రామపంచాయతీ, రాజకీయ ప్రతినిధులు ఈ రహదారి అభివృద్ధిపై ఎటువంటి నిర్ణయాలు తీసుకోలేని పరిస్థితిలు ఏర్పడ్డాయి. పలువురు ప్రజా ప్రతినిధులు ఈ కళాశాల రహదారి అభివృద్ధిపై హామీలు ఇచ్చి మర్చిపోయారు. రహదారి అభివృద్ధిపై రాజకీయ నాయకులు, అధికారులు మాటల ప్రకటన తప్ప ఆచరణలో అది శూన్యం గానే మిగిలింది. రహదారి ప్రాంతం చిద్రమైంది. ప్రయాణికులు, విద్యార్థులు వ్యాపారులు ప్రతిరోజు ఈ రోడ్డుపై నరకయాత్ర అనుభవిస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు లోనవుతున్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించిన నరసన్నపేట కళింగ వైశ్య సంఘ ప్రతినిధులు తమ సొంత నిధులు కేటాయించి రోడ్డుపై ఏర్పడిన భారీ గుంతలను పూడ్చే పనిని సోమవారం నిర్వహించారు. అధికారులు, రాజకీయ నాయకులు స్పందించకపోయినా, వ్యాపారులు స్పందించడం పట్ల స్థానికులు, ప్రయాణికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.





## పారిశుధ్య నిర్వహణలో ప్రజలు భాగస్వామ్యం కావాలి

**- పలాస మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు**

**పలాస, నవంబర్ 17, మేజర్‌న్యూస్:** పారిశుధ్య నిర్వహణలో ప్రజలు భాగస్వామ్యం కావాలని పలాస కాశీబుగ్గ మున్సిపల్ కమిషనర్ ఇత్తడి .శ్రీనివాసులు కోరారు.సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తన 23 సంవత్సరాల సర్వీసులో కడప, ప్రొద్దుటూరు తదితర ప్రాంతాలలో హెల్త్ అసిస్టెంట్ గా పని చేశానని శ్రీకాళహస్తిలో శానిటరీ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వర్తించానని చెప్పారు. పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం విషయానికి వస్తే శానిటేషన్ బాగోలేదనే విషయం తన దృష్టికి వచ్చిందని తెలిపారు.స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీష సూచనల మేరకు పలాస కాశీబుగ్గ పురపాలక సంఘాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దే విధంగా తాను కృషి చేస్తానని చెప్పారు.పురపాలక సంఘ ప్రజలు,ముఖ్యంగా వ్యాపార సముదాయాలు తమ వ్యర్థాలను రోడ్లపై వేయకుండా ప్రతిరోజు వచ్చే తమ వాహనానికి,పారిశుధ్య సిబ్బందికి అందజేయాలని,రోడ్లపై వెయ్యి రాదని కోరారు. అలాగే పురపాలక సంఘంలో గల పలు అపార్ట్మెంట్స్ లో చెత్తలు రోడ్లపై వేస్తున్నారని అలా కాకుండా వారు చెత్త బిన్ లు పెట్టుకోవాలని కోరారు.పురపాలక సంఘంలో గల అన్ని వార్డులలోను రోజుకు ఒక వార్డు చొప్పున ప్రజలకు పారిశుధ్యం విషయమై అవగాహన కల్పిస్తామని చెప్పారు.ఒకటి రెండు నెలల్లో ప్రజలకు పూర్తి అవగాహన కల్పించే దిశగా ప్రణాలికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.అలాగే మున్సిపాలిటీలో కుక్కలు బెడద అధికంగా ఉన్నాదని వాటిని కూడా ఎనిమిది వారాల్లో సరి చేస్తామని చెప్పారు. పురపాలక సంఘ ప్రజలకు ఏమైనా ఇబ్బందులు కలిగితే నేరుగా తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని కమిషనర్ శ్రీనివాసులు స్పష్టం చేశారు.




## లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం

**: పలాస ఆర్డిఓ వెంకటేష్**

**పలాస, నవంబర్ 17, మేజర్‌న్యూస్:** లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం అని పలాస ఆర్డిఓ జి వెంకటేష్ హెచ్చరించారు.పలాసలో గల ఆర్డీవో కార్యాలయంలో (పి.సి.పి.ఎన్.డి.టి) డిస్ట్రిక్ట్ మల్టీ లెవెల్ అప్రోవియట్ అథారిటీ మరియు అడ్వైజరి కమిటీ మెంబర్ల సమావేశాన్ని సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్డీవో వెంకటేష్ మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం అని,ప్రతి స్కానింగ్ సెంటర్ కు వచ్చే గర్భిణీ స్త్రీల పేర్లు నమోదు చేసుకొని ప్రభుత్వానికి తెలియజేయాలని సూచించారు.లేనియెడల అటువంటి స్కానింగ్ సెంటర్లపై శాఖ పరంగా తగు చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ వో డాక్టర్ మేరీ కేథరిన్ మాట్లాడుతూ ప్రతి స్కానింగ్ సెంటర్ నందు సీసీ కెమెరాలు పర్యవేక్షణ సక్రమంగా ఉండాలని,పి.సి.పి.ఎన్.డి.టి యాక్ట్ నిబంధనలకు లోబడి ఉండాలని,ఫారం ఎఫ్ విధిగా అప్లోడ్ చేయాలని కోరారు. కార్యక్రమంలో గైనకాలజిస్ట్ డాక్టర్ నాగ సుశీల, ఆర్ బి ఎస్ కె ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శివరంజని, డిప్యూటీ డెమో కె ఎర్రన్న, పిసిపిఎన్ డిటి కోఆర్డినేటర్ మోహిని రత్నకుమారి,చైల్డ్ లైన్ సిబ్బంది బాల సరస్వతి తదితరులు పాల్గొన్నారు.



## శివోమి.. శివోమి..

**- కొవ్వాడ స్వయంభు రుద్రునికి భక్తుల నీరాజనం**

**- వేలాది బిందెలతో జలాభిషేకాలను నిర్వహించి తన్మయత్వం చెందిన భక్తులు**



**పూసపాటిరేగ, నవంబరు 17, మేజర్‌న్యూస్:** లక్ష దీపారాధన మహా యజ్ఞం కార్యక్రమంలో భాగంగా స్వయంభు వెలసిన కొవ్వాడ రుద్ర లింగార్చనకు భక్తులు సోమవారం పోటెత్తారు. వేకువ జాము నుంచే పరమశివుని దర్శించుకునేందుకు వేలాదిమంది భక్తులు బారులు తీరారు. ఒకప్పుడు నిర్లక్ష్యానికి గురైన ఈ రుద్ర ప్రదేశం ఆధ్యాత్మిక భక్తుడు, కొవ్వాడ సర్పంచ్ కోట్ల రఘు పురాతన 700 ఏళ్ల నాటి చారిత్రాత్మక శక్తివంతమైన శివలింగాన్ని అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టారు. జ్యోతిర్లింగాలలో మహిమాన్విత కొవ్వాడ శైవ క్షేత్ర దర్శన ఆధ్యాత్మిక కేంద్రంగా విలసిల్లాలని ఆకాంక్షిస్తూ కార్తీక నాలుగో సోమవారం కావడంతో ఈ ప్రాంతం భక్తులతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ తన సొంత సొమ్ముతో పరామశివుడికి లక్ష దీపారాధన కార్యక్రమ మహా యజ్ఞాన్ని నిర్వహించేందుకు రఘు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా ఉదయం వేకువ జాము నుంచే ఆదిదేవుడైన మహాగణపతి పూజా కార్యక్రమాలతో ప్రారంభమై మహన్యాస పూర్వక శివ పూజలను. శని దోషాలతో పాటు వాస్తు దోషాలకు సంబంధించిన పూజలను కూడా దేదీప్యమానంగా సాగగా వేలాది మంది భక్తులు తరలివచ్చారు. అందులో భాగంగా మహిమాన్విత శక్తివంతమైన శివలింగానికి వేలాదిమంది మహిళతో కొవ్వాడ గ్రామం నుంచి కిలోమీటర్ దూరంలో ఉన్న రుద్ర ప్రదేశానికి చేరుకుని శివలింగానికి జలాభిషేకాలను నిర్వహించి పరమశివుని ఆశీస్సులు పొంది మహిళలు తన్మయత్వం చెందారు. విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు పులిహోర ప్యాకెట్లను కూడా పంపిణీ చేశారు. రుద్ర ప్రదేశ ప్రాంతంలో ఆధ్యాత్మిక కాల సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడంతో భక్తులు కనులారా తిలకించారు. సాయంత్రం నిర్వహించే అపురూప ఘట్టమైన లక్ష దీపారాధన కార్యక్రమాన్ని కూడా మహిళలు దీపాలంకరణ కార్యక్రమంలో నిమగ్నం కావడం గమనార్హం. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించగా, పంచాయతీరాజ్ శాఖ పారిశుద్ధ్య లోపాలు లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు.

## గ్రంథాలయంలో సాహిత్యం పైన కవి సమ్మేళనం

**- పలువురు మేధావులు ఇస్టా గోష్టి**

**తెర్లాం, నవంబర్ 17, మేజర్‌న్యూస్:** జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా సోమవారం స్థానిక గ్రంథాలయంలో పలువురు మేధావులతో కవి సమ్మేళనం ఇ ష్టా గోష్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రాంతి మండల విద్యాశాఖ అధికారి ఎం సత్యనారాయణ మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సాహిత్యం పట్ల మక్కువ చూపే విధంగా ఉపాధ్యాయులు చూడాలని సూచించారు. అదేవిధంగా కవులు గాయకులు కళాకారులు వారి గురించి కూడా పిల్లలకు పాఠ్యాంశాలతో పాటు వాటిని నేర్పించాలన్నారు. అలాగే స్థానిక ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు కరణం శంకర్రావు మాట్లాడుతూ ఈనాడు సాహిత్యం దేశ వి దేశ నలుమూలల విస్తరింప చేసే విధంగా తమ రచనలను కొనసాగించాలని సామాన్యలకు కూడా సాహిత్యం అర్థమయ్యే రీతిలో రచించాలని ఆయన సూచించారు .ఈ సందర్భంగా తెలుగు పద్యాలు గద్యాలు వాటిపైన ఇష్టాగోష్టి కార్యక్రమంలో చర్చించారు.అలాగే గురజాడ అప్పారావు రచించిన రచనలను గుర్తు చేశారు. విశ్రాంతితెలుగు ఉపాధ్యాయులు సత్యనారాయణ పలువురు మేదావులపైన పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో వీ రితో పాటు గ్రంధాల అధికారి సిహెచ్ కృష్ణమూర్తి అంగన్వాడి కార్యకర్త వై శ్రీదేవి పలువు రు ఉపాధ్యాయులు మేధావులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## కవితల పోటీలో ఇనపకుర్తికి గురజాడ ఉత్తమ జాతీయస్థాయి పురస్కారం

**పూసపాటిరేగ, నవంబరు 17, మేజర్ న్యూస్:** ఇటీవల విజయనగరం గురజాడ సాంస్కృతిక సమాఖ్య గురజాడ వర్ధంతి సందర్భంగా జాతీయస్థాయిలో కవితల పోటీలు నిర్వహించగా ఆ పోటీలలో పూసపాటిరేగా జప్పి ఉన్నత పాఠశాలకు చెందిన చిత్రలేఖనం ఉపాధ్యాయుడు మినపకుర్తి చిన సత్యనారాయణకు జాతీయస్థాయి పురస్కారం వరించింది. గురజాడ సమాఖ్య నిర్వహించిన పోటీలలో 190 కవితలు రాగా, 5 కవితలకు గురజాడ ఉత్తమ కవితా పురస్కారానికి ఎంపిక చేశారు. అందులో పూసపాటిరేగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన చిత్రలేఖన ఉపాధ్యాయుడు ఇనుపకుర్తి చిన్న సత్యనారాయణ వ్రాసి పంపిన నదిని కాపాడుకుందాం అనే కవిత ఎంపికయింది. ఈ పురస్కారాన్ని 2025 నవంబర్ 30వ తేదీన జరిగే గురజాడ విశిష్ట పురస్కార మహెూత్సవంలో ప్రధానం చేయనున్నారని నిర్వాహకులు తెలిపినట్లు పురస్కార గ్రహీత చిన్న సత్యనారాయణ పేర్కొన్నారు. గురజాడ పురస్కారం కు ఎంపిక కావడం చాలా ఆనందంగా ఉందని ఇనుపకుర్తి తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుని %ఖ%.సౌభాగ్య లక్ష్మి, సిబ్బంది పలు సాహిత్య అభిమానులు ఇనపకుర్తిని అభినందించారు గతంలో ఇనుపకుర్తి చిన్న సత్యనారాయణకు తెలుగు సాహిత్యంలో ప్రతిష్టాత్మక హైదరాబాద్ చెందిన రంజన కుందుర్తి అవార్డు విజయవాడ ఎక్రే అవార్డు, మానస అవార్డు మల్లి తీగ పురస్కారం, అనకాపల్లి సాహితీ మిత్రులు అవార్డు, గుంటూరుకు చెందిన సాహితీ మిత్రులుఅవార్డు, విజయనగరానికి చెందిన యువ స్పందన కవితా పురస్కారం ఇలా పలు అవార్డులతో పాటు జాతీయస్థాయిలో గురజాడ సాహితీ పురస్కారం దక్కడం ప్రశంసనీయమని ఈ సందర్భంగా పలువురు చిన్న సత్యనారాయణ ప్రజ్ఞ, పాటవాలకు నిదర్శనమని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు.



# ప్రత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జయకృష్ణ



**పాలకొండ, మేజర్ న్యూస్ :** భామిని స్థానికం ఖీ గోడౌన్ దగ్గర ప్రత్తి కొనుగోలు కేంద్రాన్ని పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నిమ్మక జయక్రిష్ణ ప్రారంభించారు. అదే విధంగా రైతులకు గిట్టుబాటు ధర కలిగించేలా కూటమి ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకొండ ఏ ఎమ్ సి చైర్మన్ బిడ్డిక సంధ్యా రాణి మరియు ఎఎంసి డైరెక్టర్లు వివిధ హెూదాలో ఉన్న కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం : గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ అరసాడ రజనీకుమారి

### మంచి ఆహారపు అలవాట్లు పాటించాలి...గ్రంథాలయ నిర్వాహకులు మధు





**గరుగుబిల్లి, నవంబరు 17, మేజర్ న్యూస్ :** ఆరోగ్యమే మహాభాగ్యం అంటే ఆరోగ్యం అన్ని సంపదల కంటే గొప్పదని...అదే విధంగా ప్రతి ఒక్క రూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకో వలసిన అవసరం ఎంతైనా ఉందని గరుగుబిల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల మరి యు కళాశాల ప్రిన్సిపాల్ అరసాడ రజనీకుమారి విద్యార్థులకు తెలియ జేశారు.మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల లో భాగముగా గరుగుబిల్లి శాఖ గ్రంథాలయం నిర్వాహకులు నల్ల మధుసూదనరావు ఆధ్వర్యంలో సోమవారం గరుగుబిల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠ శాల మరియు కళాశాలలో గురుకుల గ్రంథాలయ అధికారి కె.మాధవి పర్య వేక్షణలో ఆరోగ్యమే మహాభాగ్యం కార్యక్రమంపై విద్యార్థులతో చర్చ కార్యక్రమంను నిర్వహించారు. ఆరోగ్యమే మహాభాగ్యం చర్చా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్ అరసాడ రజనీకుమారి మాట్లాడుతూ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సరి అయిన ఆహార నియమాలు పాటిం చడం వ్యాయామం చేయడం రోగ నిరోధక శక్తిని పెంచుకోవడం వంటివి చాలా ముఖ్యమని విద్యార్థులకు వివరించారు. ఆరోగ్యవంతమైన శరీ రం ఉంటేనే మనము మన విధులను ధర్మాలను నిర్వర్తించగలమని తెలి పారు. ముఖ్యంగా మంచి ఆహారపు అలవాట్లు పాటించాలని నిత్యం వ్యాయామం చేయాలని కోరారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవడం చాలా అవసరమని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో శాఖా గ్రంథాలయం నిర్వాహకులు నల్ల మధుసూదనరావు, గురుకుల పాఠ శాల మరియు కళాశాల గ్రంథాలయ అధికారి కె మాధవి తదితరులు పాల్గొన్నారు.

# మావుడి సోదరులకు మాతృవియోగం







**మక్కువ, నవంబర్ 17, (మేజర్ న్యూస్ ) :** మక్కువ మావుడి సోదరుల మాతృమూర్తి, స్వర్గీయ మావుడి వెంకటరావునాయుడు ధర్మపత్ని మావుడి అరుణమ్మ (89) సోమవారం ఉదయం మక్కువలో గల తమ నివాస గృహంలోనే పరమపదించారు.

వైసిపి నాయకులు, మక్కువ జడ్పిటిసి మావుడి శ్రీనువాసరావు, మక్కువ మండలం వైసిపి అధ్యక్షులు మావుడి రంగునాయుడు, మండల వైసిపి యూత్ లీడర్ మావుడి తిరుపతిరావు మాతృమూర్తి మావుడి అరుణమ్మ మృతి చెందిన వార్త తెలుసుకున్న మండల ప్రజలు, రాజకీయ ప్రముఖులు అధిక సంఖ్యలో మక్కువ గల వారి స్వగ్రాహానికి చేరుకుని అరుణమ్మ పార్థమదేహానికి నివాళులర్పించి, మావూడి సోదరులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అరుణమ్మ భౌతిక కాయానికి రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి , మాజీ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి , రాష్ట్ర వైసిపి పొలిటికల్ అడ్వజరీ కమిటీ సభ్యులు పీడిక రాజన్న దొర మక్కువ వెళ్లి మావుడి అరుణమ్మ పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి దిగ్భ్రాంతి వ్యక్తం చేయడంతో పాటు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.మావుడి సోదరులు శ్రీనివాస్ నాయుడు, రంగు నాయుడు , తిరుపతి నాయుడు తల్లి అరుణమ్మ మరణ వార్తతో మక్కువ గ్రామమంతా శోకసంద్రంలో మునిగింది. ఈ కార్యక్రమంలో సాలూరు నియోజకవర్గ వివిధ మండలాల తాజా, మాజీ ప్రజాప్రతినిధులు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు,అభిమానులు, సర్పంచులు, ఎంపీటీసీలతో పాటు, వేలాది గా మండల ప్రజలు, ఉద్యోగులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సంఘాలు బలోపేతం చేయండి : డిపిఎం రమణ



**సీతంపేట నవంబర్ 17మేజర్ న్యూస్ :** సీతంపేట మండలం లో మండలసమాఖ్య పరిధిలో వి ఓ ఎస్ ఏ లో నారీ లకు గుర్తించి సోమవారం శిక్షణ ఇవ్వడం జరిగింది పది సంఘాలకు ఒక ఈనారి గుర్తించి వారికి మండల సమైక్య పరిధిలో పుస్తక నిర్వహణపై శిక్షణ ఇవ్వడం జరుగు తుంది. వీరు మండలంలో ఉన్న అన్ని సంఘాలకు వారు శిక్షణ ఇచ్చి పుస్తక నిర్వహణ చేస్తారుఈ కార్యక్రమంలో సిసిలు, విఓలు, డిపిఎం ఆర్వి రమణ, వెలుగు ఏపిఎం కమల కుమారి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ఆదేశాలతో స్పందించిన విశాఖ డైరీ యాజమాన్యం



**పార్వతీపురం/సీతానగరం/బలిజిపేట, నవంబర్17 :** జిల్లాలోని పార్వతీపురం, పాలకొండ,భామిని, బలిజిపేట, సీతానగరం మండలాల్లో మొత్తం 14 మహిళా డైరీ సహకార సంఘాలు ఉన్నాయి. ఆ సంఘాల్లో బలిజిపేట మండలానికి చెందిన వంజరంపేట మహిళా సహకార సంఘం మరియు చిన్నవంతరం మహిళా సహకార సంఘాలకు చెందిన 34 మంది మహిళా రైతులు ప్రతిరోజూ సుమారు 160 లీటర్ల పాలను విశాఖ డైరీకి సరఫరా చేస్తున్నారు. ఇటీవల విశాఖ డైరీ యాజమాన్యం మహిళా డైరీ సహకార సంఘాల ద్వారా పాలు సరఫరా చేస్తున్న రైతులకు లీటర్ పాలకు రూ.2 చొప్పున తగ్గించేసింది. మహిళా సంఘాల మహిళలు జిల్లా కలెక్టర్ డా॥ఎన్. ప్రభాకర రెడ్డికి తమ గోడు విన్నవించుకున్నారు. సమస్యపై తక్షణమే స్పందించిన జిల్లా కలెక్టర్ విశాఖ డైరీ యాజమాన్యంతో చర్చించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో డైరీ యాజమాన్యం రైతులకు తగ్గించిన రూ.2తో పాటు అదనంగా లీటరుకు 0.60 పైసలు పెంచి పాలను కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చేసిన సహాయానికి కృతజ్ఞతగా మహిళా డైరీ సహకార సంఘాల మహిళా రైతులు సోమవారం పిజిఆర్ఎస్ సమావేశ మందిరానికి వచ్చి జిల్లా కలెక్టర్ కు దుస్సాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె. హేమలత, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా: శివ్వాల మన్మధరావు, బలిజిపేట మండల పశువైద్యాధికారి డా: జి. గణేష్, డా: శంకరరావు, మహిళా డైరీ సహకార సంఘాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

# ఐటిడిఏ గ్రీవెన్స్‌కు 31 వినతులు



**సీతంపేట. నవంబర్ 17 మేజర్ న్యూస్ :** ప్రతీ సోమవారం సీతంపేట ఐటిడిఏలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 31 మంది గిరిజన ప్రజలు హాజరై తమ సమస్యలపై వినతులు సమర్పించారు. ఐటీడీఏ ఏపివో ఎస్.వి. గణేష్ అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు. సీతంపేట మండలం మల్లి కాలనీకి చెందిన సవర సుందరరావు నూర్పిడి యంత్రం మంజూరు చేయాలని వినతి పత్రంసమర్పించారు.తాడిపాయి గ్రామానికి చెందిన ఆరిక విజయలక్ష్మి డికేడి పట్టా ఇప్పించాలని వినతిపత్రం సమర్పించారు. మొగదారగూడ గ్రామానికి చెందిన సవర బంగారమ్మ క్యాన్సర్ తో బాధపడుతున్నందున మెరుగైన వైద్యం ఇప్పించాలని వినతిపత్రం సమర్పించారు. బొడ్డపాడు గ్రామానికి చెందిన సురేష్ మెంథా తుఫాన్ కారణంగా కొట్టుకుపోయిన చెరువుగట్టును పూడ్చాలని వినతిపత్రం సమర్పించారు. మేకవ గ్రామానికి చెందిన గేదెల జోగారావు గ్రామానికి మినీ అంగన్వాడి సెంటర్ మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. కారిగూడ గ్రామానికి చెందిన సిమ్మయ్య ట్రాక్టర్ ఇప్పించాలని వినతిపత్రం సమర్పించారు. గజిలి గ్రామానికి చెందిన సవర బిలియం మేకల లోన్ మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. కొత్తగూడ గ్రామానికి చెందిన సవర సుశీల పెదరామ గ్రామ సమీపంలో ఉన్న బ్రిడ్జి శిథిలావస్థలో ఉన్నందున కొత్త బ్రిడ్జి మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. జన్నడుగూడ గ్రామానికి చెందిన చిన్నమంగడు కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు.మామిడిగుడ్డి గ్రామానికి చెందిన శంకరరావు ఆటో లోన్ మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో రామ్మోహనరావు, ఉపాధి హామీ ఏపిడి శ్రీహరిరావు, డీపీయం రమణ, డీఈ నాగభూషన్, పశు సంవర్ధక శాఖ ఏడి శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ డిఈ రాధారాణి, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంపై శిక్షణా కార్యక్రమం

### – మండల ప్రత్యేక అధికారి సయ్యద్ అబ్దుల్ రజాక్ వెల్లడి

### – ఎంపీడీవో జి.పైడితల్లితో కలిసి సమావేశం



**గరుగుబిల్లి, నవంబరు 17, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక పారి శుధ్య కార్యక్రమం నిర్వహించేందుకు మూడు రోజులు పాటు గ్రామ పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమమును నిర్వహించడం జరుగుతుందని మండల ప్రత్యేక అధికారి సయ్యద్ అబ్దుల్ రజాక్ అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో సోమవారం ప్రత్యేక పారి శుధ్యం కార్యక్రమానికి సంబంధించి మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి సయ్యద్ అబ్దుల్ రజాక్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి పూర్తిస్థాయిలో పారిశుధ్యం మెరుగుపరచడం జరుగుతుందన్నారు.ప్రత్యేక పారిశు ధ్యం కార్యక్రమానికి సంబంధించి శిక్షణ కార్యక్రమంలో భాగంగా తగు సూచనలు సలహాలను అందజే యడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి, డిప్యూటీ ఎంపీడీవో ఎల్ గోపాల రావు, కార్యాలయ సీనియర్ సహాయకులు పాండ్రంకి శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

# విఆర్ఎస్ ప్రాజెక్ట్ కాల్వల లీకులు నివారణ చర్యలు

## మండల పార్టీ అధ్యక్షులు పర్యవేక్షణలో మట్టి కట్ట పనులు



**మక్కువ, నవంబర్ 17, (మేజర్ న్యూస్) :** ఖరీఫ్ సీజన్ ముగియడంతో ఈనెల 15వ తేదీ నుండి వెంగళరాయ సాగర్ ప్రాజెక్టు ద్వారా సాగునీరు నిలుపుదల చేస్తున్నట్టు ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికారులు ముందుగానే తెలిపిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కాలవల ద్వారా లీక్ నీరు ప్రవహించి వరి పంటలు ముమ్మరంగా కోస్తున్న సమయంలో, అలాగే కోసిన పనులు పొలంలో ఉన్న సమయంలో ప్రాజెక్ట్ కాలువల ద్వారా వచ్చిన లీకు నీళ్లు వచ్చి పొలంలో పడడంతో పండిన పంటకు తీవ్ర నష్టం జరిగేది. గతంలో ఈ సందర్భాలు కో కొల్లాలు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది అటువంటి పరిస్థితి తలెత్తకుండా మండల టిడిపి అధ్యక్షులు గుళ్ల వేణుగోపాలనాయుడు స్వయ పరిరక్షణలో వెంగళరాయ సాగర్ ప్రాజెక్ట్ ఆర్ బి సి నుండి వెలువడిన లీకు నీరు వల్ల పంటలకు నష్టం కలగకుండా నివారణ చర్యలు సోమవారం నాడు చేపట్టారు. ఇందులో భాగంగా జెసిబి సహాయంతో కాల్వకు అడ్డంగా మట్టి కట్ట వేసి లీక్ నీరును సువర్ణ ముఖి నదికి మళ్ళించారు. రైతులు పండించుకున్న వరి పంటకు లీకు నీరు వల్ల ఏ మాత్రం ఇబ్బంది కలగకుండా ముందస్తు చర్యగా కాలువకు అడ్డంగా మట్టికట్ట వేయడం జరిగిందని మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు గుళ్ల వేణు గోపాల నాయుడుతో మండల తెలుగుదేశం నాయకులు దాసరి కేశవరావు , కొయ్యాన కాశి నాయుడు , కోట శంకర నాయుడు తెలిపారు.

# శివాలయంలో భక్తులకు ప్రసాదం పంపిణీ

## పంపిణీ చేసిన చంద్రయ్య, వసంతకుమార్‌లు



**గరుగుబిల్లి, నవంబరు 17, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీఅమ రేశ్వరస్వామి ఆలయంలో కార్తీక మాసం ఆఖరి సోమవారం సంద ర్భముగా శివ భక్తులు కొత్తకోట శ్రీరామచంద్రమూర్తి (చంద్రయ్య) పట్టాన వసంతకుమార్ లు భక్తులకు ప్రసాదమును పంపిణీ చేశారు. గడిచిన కొద్ది సంవత్సరాల నుంచి ప్రతి సంవత్సరం శివభక్తులు అయి నటు వంటి కొత్తకోట శ్రీరామచంద్ర మూర్తి మరియు పట్టాన వసంత కుమార్ లు కార్తీకమాసం సందర్భం గా భక్తులకు ప్రసాదమును పంపిణీ చేయడం జరుగుతోంది.కార్తీకమాసం సందర్భంగా గడిచిన కొద్ది సంవత్స రాల నుంచి శ్రీఅమరేశ్వరస్వామి ఆలయంలో భక్తులకు ప్రసాదం పంపిణీ చేయడం జరుగుతుందని కొత్తకోట శ్రీరామచంద్రమూర్తి, పట్నాన వసంతకుమార్ లు తెలి పారు. పులిహోరతో పాటు కాబోలి శనగలు ప్రసాదంను పంపిణీ చేశారు.

### ప్రజా దర్బార్‌లో పలు ప్రజా సమస్యలు వెల్లువ





**పార్వతీపురం, నవంబర్ 17, మేజర్ న్యూస్ :** టిడిపి కార్యాలయం లో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొని, ప్రజల నుంచి పలు సమస్యల పై నేరుగా అర్జీలను స్వీకరించిన పార్వతీపురం ఎమ్మెల్యే విజయచంద్ర .ఈ సందర్భంగా పార్వతీపురం నియోజవకవర్గం రోడ్ల ఏర్పాటు, భూ ఆక్రమణలు, రెవెన్యూ, విద్యుత్ సమస్యలు, ఇంటి స్థలాలు, పక్కా ఇండ్ల, పింఛన్ల కొరకు, తదితర అంశాలపై పలువురు అర్జీల రూపంలో ఎమ్మెల్యే విజయచంద్ర కి తెలియజేయడం జరిగింది.ప్రజా దర్బారులో ప్రజలు ఇచ్చిన అర్జీలు, ఫిర్యాదు పత్రాలను పరిశీలించి, సంబంధించిన శాఖ అధికారులకు అందజేసి, వెంటనే పరిష్కరించాలని ఆదేశించడం జరిగింది.

### నిడగల్లు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**సీతానగరం నవంబర్ 17 మేజర్ న్యూస్ :** నేడు మండలం నిడగల్లు గ్రామంలో రైతు సేవ కేంద్రం లో పార్వతీపురం శాసన సభ్యులు బొనేల విజయ చంద్ర చేతుల మీదుగా ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించడం జరుగుతుందని వ్యవసాయ అధికారి ఎస్ అవినాష్ తెలిపారు ఈ మేరకు ఆయన మాట్లాడుతూ రైతులు అందరూ తమ తమ ధాన్యాలను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా సిద్ధం చేసుకోవాలి అని సూచించారు. ఇప్పటివరకు మండలంలో 4890 ఎకరాలు కోత జరిగింది అని, అందులో 1393 ఎకరాలు పనలు మీద ఉంది అని, 2602 ఎకరాలు కుప్పలు రూపంలో ఉంది అని, 859 ఎకరాలు నూర్పిడి జరిగి 1529 మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉంది అని తెలియచేశారు.

# నిడగల్లు గ్రామం నుండి టీడీపీ వీడి వైసీపీలో చేరిక





**సీతానగరం నవంబర్ 17 మేజర్ న్యూస్ :** మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు నాయకత్వాన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధినాయకత్వం పై గౌరవంతో సీతానగరం మండలం పరిధిలో గల నిడగల్లు గ్రామపంచాయతీ నుంచి మాజీ సర్పంచ్ గాజాపూ తాతబాబు, మంగమ్మ, తెంటూ శ్రీను నాయకత్వాన 500 టీడీపీ కుటుంబాలు టిడిపి పార్టీని వీడి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగినది. నిడగల గ్రామం నుంచి పార్టీలో చేరడానికి విచ్చేసిన నాయకులకు కార్యకర్తలకు అందరికీ మాజీ ఎమ్మెల్యే అలజింగ్ జోగారావు తన క్యాంపు కార్యాలయంలో స్వాగతం పలుకుతూ వారందరికీ పార్టీ కండువా వేసి పార్టీలోకి సాదర ఆహ్వానం పలకడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన వారితో మాట్లాడుతూ మూడేళ్ల పదవీకాలం ఉన్న అధికారి పార్టీని వీడే దానిపై నమ్మకంతో పార్టీ సిద్ధాంతాలను నచ్చినాయకుడు జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని మిర్చి మీరందరూ పార్టీలోకి రావడం చాలా అభినందనీయమని మీ అందరి ఆశయాలకు అనుగుణంగా మీ అభిమానానికి గౌరవం ఇస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వాన మీకు మరింత గౌరవం పెరిగే విధంగా చూసుకునే బాధ్యత నాదని మీ అందరికీ ఈ సభాపూర్వకంగా ప్రమాణం చేస్తూ మాటిస్తున్నానని తెలుపుతూ, మీరంతా ఇదివరకు ఎంతో అన్యాయానికి లోనైన విషయం నాకు తెలిసి ఇకపై మీకు ఎవ్వరికీ కూడా అటువంటి అగౌరవం గానీ, నమ్మకద్రోహం అన్న వాటికి త్రావు లేకుండా చూసుకునే బాధ్యత తనదని వచ్చే లోకల్ బాడీ ఎన్నికల్లో మన గ్రామంలో మళ్ళీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని వచ్చే సర్పంచ్ ఎన్నికల్లో అన్నయ్య గాజాపు తాతబాబు సర్పంచ్ గా గెలిపించుకునేందుకు తాను శాయశక్తుల కృషి చేయడమే కాకుండా మీకు అన్ని విధాలుగా తోడు నీడగా అండగా నిలవడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నిడగల్లు గ్రామం నాయకులు తాతబాబు, శ్రీనివాసరావు మాట్లాడుతూ టిడిపి పార్టీలో విలువలకు, విశ్వసనీయతకు, నమ్మకానికి ఎలాంటి తావు లేదని, పార్టీ కోసం కష్టపడిన వారిని వెనుకపెట్టి ఇతరులకు అందలమెక్కించే నాయకత్వాన్ని కాదని తాము నేడు విలువలకు విశ్వసనీయతకు నాయకులకు, కార్యకర్తలకు ఎంతో గౌరవాన్ని విలువనిచ్చే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి నాయకత్వాన, మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారాధ్యంలో పనిచేసేందుకు టిడిపి పార్టీని వీడుతూ నేడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుందని తమ ప్రాణం పోయేంతవరకు కూడా ఈ పార్టీలోనే కొనసాగడం జరుగుతుందని, 2029 సాధారణ ఎన్నికల్లో మళ్ళీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారిని, స్థానిక ఎమ్మెల్యేగా జోగారావు గారిని గెలిపించుకునేందుకు తామంతా కృషి చేస్తామని నటిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు బలగ శ్రీరాములు నాయుడు, జడ్పీటీసీ మామిడి బాబ్జీ, జిల్లా పార్టీ కన్వీనర్ పోల ఈశ్వరనారాయణ, రాష్ట్ర పార్టీ అనుబంధ విభాగాల ప్రధాన కార్యదర్శులు, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు నడిమింటి రామకృష్ణ, దాసరి నాగరత్నం, పెంట రామారావు, బొన్నాడ తిరుపతిరావు, యాళ్ళ వెంకటరమణ, సేనాపతి తిరుపతిరావు, బుడితి శ్రీనివాసరావు, బుడితి ముకుంద, అల్లు తిరుపతి నాయుడు, పాటూరు సత్యన్నారాయణ, ఎగిరెడ్డి శ్రీనివాసరావు, బల్ల జగన్నాధం, అధికారి నారాయణరావు, కురమాన శ్రీనివాసరావు, గొంగాడ లక్ష్మణరావు, నిడగల్లు గ్రామం ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### నేడు మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**గరుగు బిల్లి, నవంబర్ 17, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయ ఆవరణలో ధాన్యం కొనుగోలు కేంద్రమును మంగళవారం ప్రారంభించడం జరుగుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి టి జ్యోత్స్న తెలిపా రు.ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు సంబం ధించి రైతులు పండించిన ధాన్యము ను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు రైతుల నుంచి ధాన్యమును కొనుగోలు చేయడం జరుగుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి టి జ్యోత్స్న వెల్లడించారు.మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన అనంతరం రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని ఏవో టి జోత్స్న తెలిపారు.

### శ్రీషిరిడిసాయిబాబా ఆలయంలో ఘనంగా లక్షదీపారాధన





**గరుగుబిల్లి, నవంబర్ 17, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో కార్తీక మాసం ఆఖరి సోమవారం సంద ర్భంగా లక్షదీపారాధన కార్యక్ర మంను ఘనంగా నిర్వహించారు. గడిచిన కొద్ది సంవత్సరాలనుంచి కార్తీకమాసం ఆఖరి సోమవారం నాడు శ్రీషిరిడి సాయిబాబా ఆల యంలో లక్షదీరాధన కార్యక్రమంను నిర్వహించడం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు. లక్ష దీపారాధన సందర్భంగా శ్రీషిరిడి సాయిబాబా ఆలయంను విద్యుత్తు అలంకర ణతో సర్వాంగ సుంద రంగా తీర్చిదిద్దారు. అదేవిధంగా ఆలయ ప్రాంగణంలో మొత్తం దీపాలను ఏర్పాటు చేశారు. అనంతరం భక్తులు దీపాలను వెలిగించారు. దీపారాధన కార్య క్రమంలో గరుగుబిల్లి, పెద్దూరు, హిక్కింవలస, రావుపల్లి, తదితర గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. లక్షదీపా రాధన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాదంను అందజేశారు.

# భవాని నీలకంతేశ్వరునికి ఘనంగా సామూహిక రుద్రాభిషేకాలు



**హిరమండలం, నవంబర్ 17, మేజర్‌న్యూస్:** హిరమండలానికి చెందిన కొండ రాగోలు గ్రామంలోని శ్రీ భవాని సమేత నీలకంతేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో సోమవారం కార్తీక మాస పర్వదిన సందర్భంగా గ్రామ పురోహితులు, ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో వేద పండితులచే 108 మంది దంపతులతో ఏకాదశ వార సామూహిక రుద్రాభిషేకాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు.

# జె ఆర్ పురం పంచాయతీకి త్రాగునీటి వాటర్ ట్యాంక్ మంజూరు




**రణస్థలం, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** 2026-2027 ఆర్థిక సంవత్సరం గ్రామసభ.జె. ఆర్. పురం 2 గ్రామ సభలో డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో పాల్గొని మాట్లాడుతూ జె. ఆర్.పురం పంచాయతీకి లక్ష ఇరవై వేల లీటర్ల తాగునీటి ట్యాంక్ మంజూరై ఉన్నదని స్థలము కోసం రెవెన్యూ వారికి గతంలో లెటర్ పెట్టి ఉన్నామని ఒక నాలుగు సెంట్లు స్థలం తాగునీరు ట్యాంకు అవసరమని జె. ఆర్. పురం పంచాయతీ నాయకులుస్థలం తాగునీరు ట్యాంకుకు స్థలం కేటాయించడంలో కీలకపాత్ర పోషించాలని డిప్యూటీ ఎంపీడీవో గారు మాట్లాడారు.

# లెప్రసీ కేసులను వెలికి తీయడమే ఎల్సిడిసి లక్ష్యం

**- ప్రారంభంలో గుర్తిద్దాం, వ్యాధిని జయిద్దాం డా నల్లి రవికుమార్**



**నరసన్నపేట, నవంబర్ 17, మేజర్‌న్యూస్:** ఈనెల 17వ తారీకు నుంచి 14 రోజులపాటు లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ కార్యక్రమం కొనసాగుతున్నట్లు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా పోలాకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం విస్తరణ అధికారి, వ్యాధి పరిశోధకులు డాక్టర్ నల్లి రవికుమార్ కోరారు. పోలాకి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో 47 టీంలు సంచరిస్తారని ఒక ఆశ కార్యకర్త మరియు ఒక మగ వాలంటీర్ ఒక టీం గా ఏర్పడి అనుమానిత కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు చేపడతారని బృందాలు 14 రోజులపాటు ఇంటింటిని దర్శించి ఎవరికైనా అనుమానస్పద మచ్చలు స్పర్శ లేని మచ్చలు దలసరి నరాలు కనుబొమ్మలు రాలిపోవడం, ముక్కు నుంచి రక్తం కారటం, రాగి రంగు గల స్పర్శ లేని మచ్చలు గమనించినట్లయితే వాటి సమాచారాన్ని అందజేయాలని తదుపరి వీరిని పరీక్ష చేసి వీరిని లెప్రసీ వ్యాధిగా గుర్తించినట్లయితే చికిత్స అందజేస్తామని మల్టీ డ్రగ్ డ్రగ్ థెరఫీ ద్వారా చికిత్స చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా డాక్టర్ నల్లి రవికుమార్ అన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని కోరారు. ఈ విడత డిఫార్మటీ కేసులు గుర్తింపు ప్రధానాంశంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో మంగమ్మ శేఖర్ బాబు మోహిని లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎండల మల్లికార్జున స్వామిని దర్శించుకున్న మాజీ స్పీకర్ దంపతులు



**ఆమదాలవలస, నవంబర్ 17, మేజర్‌న్యూస్:** కార్తీక మాసం నాలుగవ సోమవారం సందర్భంగా టెక్కలి మండలం రావివలస లో ఉన్న శ్రీ ఎండల మల్లికార్జున స్వామి వారిని మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం దంపతులు, వారి కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. స్వామివారికి అభిషేకాలు, విభూది, కుంకుమ, గంభాభిషేకాలు నిర్వహించి, ప్రత్యేక పూజలు జరిపారు. స్వామివారికి మొక్కులు చెల్లించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం దంపతులకు స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**- ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు భానుజీ నాయుడు**



**రణస్థలం, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** రణస్థలం మండలం రణస్థలం గ్రామంలో గల మండల ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించిన ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు మరియు రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజి నాయుడు పిల్లలకు ఇస్తున్న ఆహార నాణ్యతను పరిశీలించారు. ముఖ్యంగా ఆడపిల్లలు ధైర్యంగా ఉండాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చూసిన, వెంటనే పాఠశాల ఉపాధ్యాయులకు మరియు తల్లిదండ్రులు తెలియపరచాలని చెప్పారు. వీరితోపాటు పాఠశాల ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనానికి నిప్పు పెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు



పాతపట్నం మేజర్ న్యూస్: నవంబర్ 17: పాతపట్నం మేజర్ పంచాయతీ పరిధిలోని కోటగుడ్డి కాలనీకి చెందిన ఆర్ రాంబాబు యొక్క హొండా షేడ్ ద్విచక్ర వాహనానికి ఆదివారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. ఈ ఘటనలో ద్విచక్ర వాహనం పూర్తిగా దగ్ధం అయ్యింది. రాంబాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ మధుసూదనరావు మీడియాకి తెలిపారు. ఈ ఘటనలో మరో ద్విచక్ర వాహనం పాక్షికంగా దెబ్బతిన్నది.

# సమాజ నిర్మాణంలో యువతదే ప్రధాన భూమిక

**- పద్మావతి కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం**




**నరసన్నపేట, నవంబర్ 17, మేజర్‌న్యూస్:** మహాత్మాగాంధీ కలలుగన్న ఆదర్శవంతమైన గ్రామీణ సమాజ నిర్మాణంలో యువత ప్రధాన భూమిక పోషించాల్సిన అవసరం ఉందని మండల విద్యాధికారి పి దాలినాయుడు అన్నారు. స్థానిక పద్మావతి డిగ్రీ కళాశాల విద్యార్థులు సోమవారం ఇందిరానగర్ కాలనీలో ఏర్పాటు చేసిన జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జాతీయ సేవా పథకం ఒక ముఖ్య సేవా సంస్థగా, సామాజిక మార్పునకు కృషి చేయడం జాతి గర్వించ దగ్గ అంశమన్నారు. ఒక మనిషి మరొక మనిషికి సహకరించడం మానవతా లక్షణమని, పదిమందిలో ఉన్నప్పుడు మనవల్ల ఆ పదిమందికీ ప్రయోజనం వుండాలని అన్నారు. కళాశాల డైరెక్టర్ సిహెచ్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి సేవా భావం కలిగి ఉండాలని , సమజానికి దిక్సూచి కావాలని కోరారు . సామాజిక చైతన్యం కోసం విద్యార్థులు కృషి చేయాలని , లక్ష్య సాధన కోసం సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని కోరారు . ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాసరావు, ఏవో మోహన్ దాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం సమన్వయకర్త కె రాములు, అధ్యాపకులు బాబ్జి, రమణ మూర్తి, విద్యార్థులు పాల్గొన్నారు.

# షెడ్ నెట్ల లో కూరగాయల సాగుపై శిక్షణ



**ఆమదాలవలస, నవంబర్ 17, మేజర్‌న్యూస్:** షెడ్ నెట్ లో ప్రోట్రే విధానం ద్వారా కూరగాయల నారు పెంపకం సాగు చేసుకుంటే మంచి దిగుబడులు పొందవచ్చునని కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కే.భాగ్యలక్ష్మి తెలిపారు. ఆమదాలవలస పట్టణంలో గల కృషి విజ్ఞాన కేంద్రంలో కూరగాయల నారు పెంపకం పై మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శిక్షణను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శాస్త్రవేత్తల సూచనలు మేరకు కూరగాయల నారు పెంపకం పై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. తగిన శాస్త్రీయ పద్ధతిలో కూరగాయలను సాగు చేసుకోవడం వలన మంచి లాభాలు పొందవచ్చునని తెలియజేశారు. ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ విడాక్టర్ వి.హరికుమార్ మాట్లాడుతూ షేడ్ నెట్ల లో కూరగాయల నారు ఏ విధంగా తయారు చేసుకోవాలి, నూతన కూరగాయల రకాలు ఎంపిక, చీడపీడల నివారణ గురించి రైతులకు వివరించారు. కొత్త షేడ్ నెట్లు ఏ విధంగా ఏర్పాటు చేసుకోవాలి వంటి వివిధ అంశాలపైన శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ బాలకృష్ణ, సునీత, కిరణ్ కుమార్, పలాస, పాతపట్నం, మెలియాపుట్టి, మందస, కొత్తూరు, హిరమండలం మండలాలకు చెందిన యువ రైతులు పాల్గొన్నారు.

# సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై శిక్షణ

**మెలియాపుట్టి, నవంబర్ 17, మేజర్‌న్యూస్:** నేడు మెలియాపుట్టి ఎంపీడీవో కార్యాలయంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై గ్రామ సర్పంచులకు ఉపసర్పంచులకు గ్రామ కార్యదర్శులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఎంపీడీవో పి నరసింహ ప్రసాద్ సోమవారం తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఉదయం 10 గంటలకు శిక్షణ కార్యక్రమము నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ లో గ్రామ పంచాయితీల సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, క్లీన్ అండ్ గ్రీన్, ఐదవ దీమ్ పై ఒకరోజు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. గ్రామ సర్పంచులు, ఉపసర్పంచ్లు ,పంచాయతీ కార్యదర్శులు ,హాజరుకావాలని కోరారు.



# వి మాడుగుల వెలుగు అధికారులపై

## – దర్యాప్తు చేసి క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి

## – ప్రజా సకల్ప వేదిక ఆర్టిఐ రాష్ట్ర అధ్యక్షుడు డిమాండ్

**నర్సీపట్నం, నవంబరు 17, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా వి మాడుగుల మండలంలో వెలుగు లో చీకటి ఒప్పందాలు ద్వారా 55 లక్షలు స్వాహా చేశారని సీసీ కు షోకాసు నోటీసు జారీ చేసిన ప్రాజెక్టు డైరెక్టర్ క్రమశిక్షణ చర్యలు తో పాటు రికవరీ జరపాలి అని ప్రజా సంకల్ప వేదిక ఆర్ టి ఐ రాష్ట్ర అధ్యక్షుడు



జక్కునరసింహమూర్తి డిమాండ్ చేశారు అనకాపల్లి జిల్లా వి. మాడుగుల మండలం వెలుగు లో డ్వాక్రా గ్రూపు సభ్యులను మోసం చేసి 55 లక్షలు పక్కదారి పట్టించిన వెలుగు ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యలు చేపట్టి పక్కదారి పట్టించిన సొమ్ము తక్షణమే రికవరీ జరపాలని తెలిపారు. విలేకరులతో మాట్లాడుతూ మాడుగుల మండలం మారుమూలగిరిజన ప్రాంతమైన ఏ.వీరనారాయణం తుమ్మ వానిపాలెం పరిధిలో 43 పొదుపు సంఘాలకు డిసిసిబి ఇండియన్ బ్యాంకులనుంచి రుణాలు మంజూరు చేసి కొంతమంది సభ్యులకు ఇవ్వకుండా మోసం చేశారని వీటితోపాటు స్త్రీ నిధి ఉన్నది . సిఐఎఫ్ లు కూడా ఉన్నాయని ఇటీవల మండలంలో నూతన బదిలీ పై వచ్చిన. ఏపిఎం .సిసి లు విచారణలో అక్రమాలు వెలుగులోకి వచ్చాయని దీనిపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయడంతో గతంలో పనిచేసిన.సిసిటి అప్పలనాయుడుకు సోకాజు నోటీసులు జారీ చేసి వివో ఆర్ ను బాధ్యతల నుంచి తప్పించి చేతులు దులుపుకున్నారని కానీ సభ్యులకు న్యాయం జరగలేదన్నారు. దీనిపై సభ్యులు ఇప్పటికే స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసామని అయినా న్యాయం జరగలేదని ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర కమిటీ వద్ద గోడు వెళ్లబుచ్చారు.2019 నుంచి ఏ.వీరనారాయణం 22 సంఘాలు తుమ్మ వాని పాలెం 21 సంఘాలు రుణాలు పొందుచున్నట్లుగా ఉన్నప్పటికీ కొంతమంది సభ్యులకు తెలియకపోవడం విచిత్రం సుమారు 55 లక్షలు పక్కదారి పట్టినప్పటికీ వెలుగుఅధికారులు స్పందించకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తం ఆగుచున్నాయని అనుమానం వ్యక్తం చేశారు ఉన్నతి నుంచి 3 గ్రూపులకు7.50 లక్షలు రుణం ఇవ్వగా ఇంకా 4 లక్షలు కట్టవలసి ఉందన్నారు. శ్రీనిధి నుంచి రెండు గ్రూపులు 1.25,1.75 బ్యాంకు లింకేజీ 10 లక్షలు ఉన్నట్లుగా తెలిసిందన్నారు. ప్రస్తుత ఏపిఎం, పై విచారణ జరిపి సుమారు 55 లక్షలు పక్కదారి పట్టినట్లుగా జిల్లా అధికారులకు నివేదిక ఇవ్వడంతో కొంతమంది ప చర్యలు తీసుకున్నారన్నారు. ఈ విషయమై సెర్ఫ్ సీఈఓ కు ఫిర్యాదు చేయడం జరుగుతుందన్నారు. వీరితోపాటు రాష్ట్ర యాంటీ కరప్షన్ సహాయ కార్యదర్శి ఉల్లి తలుపులు, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు దుల్లా. వీరబాబు పాల్గొన్నారు.

# ఉన్నతి పథకం లక్ష్యాలు చేరుకునేందుకు సహకరించాలి

## : ఏపీఎం ఈశ్వరరావు

**రావికమతం, నవంబర్ 17, మేజర్‌న్యూస్:** ఉన్నతి పథకం లక్ష్యాలు చేరుకునేందుకు ఎస్సీ ఎస్టీ డ్వాక్రా సభ్యులు సహకారాలు అందించాలని ఏపీఎం ఈశ్వరరావు సోమవారం కోరారు. ఎస్సీ ఎస్టీ డ్వాక్రా సభ్యులకు సర్పంచ్ నేరుగా వడ్డీ లేని రుణాలు మంజూరుకు ఉన్నతి పథకం ప్రారంభించిన విషయం తెలిసింది అన్నారు. ఒక కోటి 62 లక్షలు రూపాయలు రుణాలు మంజూరుకు



ప్రతిపాదనలు పంపాలని ఉత్తర్వులు అందేయన్నారు. ఈ మేరకు ఎప్పటి వరకు మండలంలో 80 మందికి 42 లక్షల రూపాయలు రుణాలు మంజూరు చేసామని తెలిపారు. ఈ పథకం రుణాలు మంజూరులో జిల్లాలో రావికమతం మండలం 25.93 శాతం రుణాలు మంజూరు చేసి 22వ స్థానంలో ఉందని ఆయన చెప్పారు. ఈ దృష్ట్యా ప్రజా ప్రతినిధులు డ్వాక్రా సభ్యులు లక్ష్యాలు చేరుకునేందుకు తమకు సహకారాలు అందించాలని ఆయన కోరారు.

# కొనసాగుతున్న మత్స్యకారుల ధర్నా...



**నక్కపల్లి, నవంబరు 17, మేజర్‌న్యూస్:** బల్క్ డ్రగ్ పార్క్ నిర్మాణం చేసి తమ జీవితాలను నాశనం చేయొద్దని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేశారు. మత్స్యకార గ్రామమైన రాజయ్యపేటలో బల్క్ డ్రగ్ పార్కును వ్యతిరేకిస్తూ మత్స్యకారులు తలపెట్టిన బల్క్ డ్రగ్ పార్క్ వ్యతిరేకంగా నిరసన కార్యక్రమంలో వంటా వార్పు కార్యక్రమంలోరిలే దీక్షలు 65వ రోజుకు చేరికుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బల్క్ డ్రగ్ పార్కు ఏర్పాటు చెసి గంగమ్మ ను మా నుండీ దూర%శీ% చేయవద్దని వారు తెలియజేశారు. మా మత్స్యకారుల ఆవేదన ను ప్రభుత్వం అర్ధ%శీ% చేసుకు ని బల్క్ డ్రగ్ పార్కు ఆపాలన్నారు.ఈకార్యక్రమంలో మత్సకార నాయకులు పి పైడితల్లి చొక్కా చిట్టమ్మ, ఎం మహేష్ బాబు , సోమేష్, వి.అప్పలరాజు, వై నాగేష్, చొక్కా కాశి, కారే వెంకటేష్ కాశి, జి సోమేశ్వరరావు, ఎం కాశి, పి కోదండరావు, బి నూకరాజుతదితరులు పాల్గొన్నారు.

# గుడివాడ పంచాయతీ వైఎస్ఆర్సిపి పగ్గాలు స్వామికి అప్పగింత



రావికమతం నవంబర్ 17 మేజర్ న్యూస్ : మండలంలో గుడివాడ పంచాయతీ వైయస్సార్సీపి అధ్యక్షుడిగా గట్రెడ్డి పరదేశి నాయుడు ఊరఫ్ స్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల పార్టీ అధ్యక్షుడు కంచిపాటి జగన్నాథరావు అధ్యక్షతన సోమవారం నిర్వహించిన పార్టీ సంస్థాగత ఎన్నికలలో గుడివాడ పంచాయతీలో గత కొంతకాలంగా వైఎస్ఆర్సిపి పటిష్టతకు నిర్విరామంగా కృషి చేస్తున్న స్వామి పేరును పార్టీ కార్యకర్తలు ప్రతిపాదించారు. అధ్యక్ష పదవికి వేరొక పేరు కార్యకర్తల్లో వ్యక్తం కాకపోవడంతో స్వామిని పార్టీ అధ్యక్షుడిగా నియమిస్తున్నట్టు మండల పార్టీ అధ్యక్షుడు కంచిపాటి జగన్నాథరావు ప్రకటించారు. ఈ సందర్భంగా నూతనంగా నియమించబడిన పార్టీ అధ్యక్షుడు స్వామి మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్టీ వర్గాలు అప్పగించిన నాయకులకు అందరకు కృతజ్ఞతలు తెలిపారు . ఇకనుంచి రాబోయే ఎన్నికల నాటికి పంచాయతీ పరిధిలో పార్టీ పటిష్టతకు అవసరమైన వ్యూహాలుతో ముందుకు పోతానని అన్నారు.

# తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శిల్ప లేవటలో వన భోజనాల కార్యక్రమం

## – ఘనంగా నిర్వహించారు



**అచ్చుతాపురం, నవంబర్ 17, మేజర్‌న్యూస్:** ఎలమంచిలి నియోజకవర్గంలో అచ్చుతాపురం కేంద్రంలో శిల్పా లే ఔట్ లో ఎలమంచిలి నియోజకవర్గ వనభోజనా కార్యక్రమం మరియు మండల, క్లస్టర్, యూనిట్, బూత్, గ్రామ కమిటీల ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ పార్లమెంటు సభ్యులు పప్పల చలపతిరావు రాష్ట్ర రహదారులు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీమతి లాలం భవాని భాస్కర్ , నియోజవర్గ పరిశీలికులు బోండా జగన్నాథం రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్ రాష్ట్ర కార్యదర్శి మరియు యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు , రాష్ట్ర కార్యదర్శి మరియు డిసిఎంఎస్ చైర్మన్ కోటిని బాలాజీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నియోజకవర్గంలో ఉన్న అన్ని కమిటీల ప్రమాణ స్వీకారోత్సవం నేడు పండుకు వాతావరణంలో జరపడం ఎంతో ఆనందంగా ఉందని, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ కలిసిమెలిసి పనిచేసే రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని స్థానాల్లో గెలిపే ధ్యాయంగా కలిసిమెలిసి పనిచేయాలని, కూటమి ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీకి నష్టం జరగకుండా అందరం ఐకమత్యంతో కలిసి ముందుకు వెళ్దామని, తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలను ఎక్కడ వదిలిపెట్టకుండా ఎలమంచిలి నియోజకవర్గంలో ఎంతో మంది కార్యకర్తలు ఉన్నారని, వారి స్ఫూర్తితోనే మనందరం ముందుకు వెళ్దామని, త్వరలో మరిన్ని నామినేటెడ్ పోస్టులు రానున్నాయని, ప్రతి కార్యకర్తకు న్యాయం జరిగే విధంగా కలిసి పనిచేస్తామని, ఎలమంచిలి నియోజక వర్గంలో సమస్యలపై త్వరలో అధినాయకత్వాన్ని కలుస్తామని, మన అధినాయకుడు చంద్రబాబు నాయుడు , మన యువ నేత నారా లోకేష్ అడుగుజాడల్లో నిరంతరం కలిసిమెలిసి పనిచేయాలని, లోకేష్ గారు ప్రవేశపెట్టిన మై టిడిపి యాప్ ను ఉపయోగించి కార్యకర్తలు ప్రజల వద్దకు వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పీల తులసీరామ్, లాలం భరత్, పెంటకోట విజయ్, గొర్లి శివన్నారాయణ మూర్తి, ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, పడుకుని బాధ్యతలు కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ డొక్క నాగభూషణం, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ మామిడి శివ అప్పారావు, శ్రీకాళహస్తి డైరెక్టర్ బిలా స్రవంతి, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, జిల్లా ఉపాధ్యక్షుడు కొలుకులూరి విజయరామరాజు, సీనియర్ నాయకులు మెరుగు బాపు నాయుడు, పొన్నమల్ల కొండబాబు, కడియం అనురాధ, ఆడారి జానకి, రాజాన నారాయణమ్మ, కాండ్రకోట చిరంజీవి, రాజాన సూరి నాగేశ్వరరావు, ఎంపీటీసీ నీరుకొండ నరసింగరావు, కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇన్చార్జులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, భూత్ ఇన్చార్జులు తదితరులు పాల్గొన్నారు

# జేవియర్ (ఎక్స్ఏటీ) ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

**విశాఖపట్నం, నవంబర్ 17, మేజర్‌న్యూస్:** వివిధ మేనేజ్మెంట్ కోర్సుల్లో ప్రవేశానికి గాను నిర్వహించే భారతదేశంలోని అత్యంత విశ్వసనీయ మేనేజ్‌మెంట్ ప్రవేశ పరీక్షలలో ఒకటైన జేవియర్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (ఎక్స్ఏటీ)– 2026 పరీక్ష కి దరఖాస్తు లు ఆహ్వానిస్తున్నట్టు ఆ పరీక్షా నిర్వాహకులు తెలిపారు. 2026 జనవరి 4న ఈ ప్రవేశ పరీక్ష జరుగుతుందని చెప్పారు. ఈ ఏడాది 2025 డిసెంబర్ 5 వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. భారతదేశం అంతటా 250 కి పైగా ప్రఖ్యాత సంస్థలలో ఎంబీఏ / పీజీడీఎం కోర్సులను అభ్యసించాలనుకున్న విద్యార్థులు ఈ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఎక్స్ఏటీ 2026 రిజిస్ట్రేషన్ ఇప్పటికే ప్రారంభమైందని, దేశవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడం కూడా జరిగిందని చెప్పారు. ఆన్‌లైన్ ఫారమ్‌ను పూర్తి చేయడం, అవసరమైన పత్రాలను అప్‌లోడ్ చేయడం, పరీక్ష-నగర ప్రాధాన్యతలను ఖరారు చేయడం మరియు గడువుకు ముందే రుసుము చెల్లించడం చాలా అవసరం అన్నారు. ఎక్స్ఏటీ 2026 కి దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు గుర్తింపు పొందిన ఏదైనా విశ్వవిద్యాలయం నుండి ఏదైనా విభాగంలో కనీసం మూడు సంవత్సరాల వ్యవధి గల బ్యాచిలర్ డిగ్రీని కలిగి ఉండాలన్నారు. చివరి ఏడాది చదువుతున్న విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. పూర్తి వివరాలకు అధికారిక వెబ్‌సైట్ ఎక్స్ఏటీ ఆన్లైన్ డాట్ ఇన్ (xatonline.in) ను సంప్రదించవచ్చని, ఆ వెబ్సైట్ ద్వారా అభ్యర్థులు తమ పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని చెప్పారు.

# గ్రంథాలయంలో చిత్రలేఖన పోటీలు



**మెలియాపుట్టి, నవంబర్ 17, మేజర్‌న్యూస్:** జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భం గా సోమవారం మెలియాపుట్టి శాఖా గ్రంథాలయంలో చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి అనురాధ మాట్లాడుతూ జాతీయ నాయకులు, గ్రంథాలయ ఉద్యమకారుల జీవిత చరిత్రల పుస్తకాలు , జనరల్ నాలెడ్జ్ పుస్తకాలు,అందుబాటులో ఉంచామని, ప్రతి విద్యార్థి ఆ పుస్తకాలు చదువుకోవాలన్నారు. విజేతలకు 20వ తేదీన బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు ఎస్ దేవేంద్రరావు, పద్మనాభ రావు, నలంద స్కూల్ డైరెక్టర్ ప్రతాప్ , ఉపాధ్యాయులు అనిల్ కుమార్ , ధర్మారావు , హరి , రీడర్స్ ప్రియాంక, గణేష్ సహాయకురాలు హేమలత తదితరులు పాల్గొన్నారు.

## కేసులు నమోదు పై అవగాహన లేని వైసిపి నేతలు..

**- నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన**

**- కళింగ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ రోణంకి**

**నరసన్నపేట, నవంబర్ 17, మేజర్‌న్యూస్:** నరసన్నపేట టిడిపి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన మాట్లాడుతూ అసత్య ప్రచారాలతో వైసిపి నాయకులు లబ్ది పొందేందుకు ప్రయత్నిస్తున్నారని, 2019 నుంచి 24 వరకు కొనసాగిన పాలనలో



వైసీపీ ప్రభుత్వం టిడిపి నేతలపైన నాయకుల పైన తప్పుడు కేసులు పెట్టిందని, గృహనిర్బంధాలు, హత్యాయత్నం కేసులు, కోవిడ్ సమయంలో మాస్కు లేదని కేసు పెట్టిన ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కుతుందని, స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి శాంతియుత నిరసన కార్యక్రమాలు చేసినప్పుడు ఎన్నో కేసులు నమోదు చేశారని అర్చన గుర్తు చేశారు. ఏదైనా సమావేశాలు సభలో నిర్వహించేటప్పుడు పోలీస్ పర్మిషన్ తీసుకోవాలనే కనీస అవగాహన లేని వైసిపి నేతలు, చట్ట ప్రకారం పోలీసులు కేసులు నమోదు చేస్తే, ప్రభుత్వంపై బురద జల్లాలని చేసే ప్రయత్నం ప్రజలు హర్షించరని ఆమె అన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతృప్తికరంగా ఉండడం నచ్చని వైసిపి నాయకులు, కార్యకర్తలు ప్రజల దృష్టిని మార్చేందుకు చేస్తున్న ప్రయత్నం గా దీనిని పరిగణించవచ్చునని, విశాఖలో జరిగిన సిఐఐ సమ్మేట్ విజయవంతం వైసిపి నాయకులకు కార్యకర్తలకు మింగుడు పడకపోవడం వల్ల ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆమె అన్నారు. రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, రాష్ట్ర భవిష్యత్తు, నిరుద్యోగులకు ఉపాధి కల్పన, యువత భవిష్యత్తుపై ప్రణాళికలు రూపొందిస్తూ ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వానికి, వైసీపీ నేతలు అవకాశం ఉంటే సహకరించాలని, పరిశ్రమల స్థాపనలో చేయూతనందించాలని, విజ్ఞతతో ముందుకు రావాలని, కల్లబొల్లి మాటలతో కాలక్షేపం చేయవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ రోణంకి కృష్ణ నాయుడు రాజ్యాంగ చట్టాలపై అవగాహన లేని వైసీపీ నాయకులు చేస్తున్న దుష్ప్రచారం వారి అవగాహన లేమిని ప్రజలకు తెలియజేస్తుందని అన్నారు. పోలీస్ చట్టాలపై అవగాహనతో వైసిపి నాయకులు మెలగాలని, నియమ నిబంధనలకు మీరి ప్రవర్తించిన వారిని పోలీసులు అరెస్టులు చేస్తారని కేసులు నమోదు చేస్తారని, రాజ్యాంగం శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ చట్టాల రూపొందించిందని, అవి అందరికీ సమానంగా వర్తిస్తాయని, రాష్ట్ర ప్రభుత్వ చట్టాల మేరకు నియమాలు పాటించని వైసీపీ నాయకులపై కేసులు నమోదు చేయడం సమంజసమని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పాగోటి ఉమామహేశ్వరి, టిడిపి నాయకులు శిమ్మ చంద్రశేఖర రావు, గొద్దు చిట్టిబాబు, సాసుపల్లి కృష్ణ బాబు, బోయిన సతీష్, రావాడ గణపతి, పీస కృష్ణ, అడపా చంద్రశేఖర రావు, ఉన్న రాజేశ్వరి, బలగ భారతి తదితరులు పాల్గొన్నారు..

# యువత ఉపాధి లక్ష్యంగా సిఐఐ సమ్మేట్...

**- ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి.**



**నరసన్నపేట, నవంబర్ 17, మేజర్‌న్యూస్:** విశాఖలో నిర్వహించిన సిఐఐ సమ్మేట్ ఆంధ్రప్రదేశ్ దిశా దశను మార్చే కార్యక్రమని నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్ వ్యూహాత్మకంగా వ్యవహరించి, నిరంతర శ్రమతో దేశ విదేశాల నుండి పారిశ్రామికవేత్తలను విశాఖకు తీసుకొచ్చి యువత భవిష్యత్తును మార్చేందుకు సుమారు 600 ఒప్పందాలు 13 లక్షల కోట్ల పెట్టుబడులు ఆంధ్రప్రదేశ్కు తీసుకొచ్చి అభివృద్ధి ఆంధ్ర లక్ష్యంగా నిర్వహించిన ఈ సమ్మిట్ చరిత్రలో లిఖించదగినదని ఎమ్మెల్యే అన్నారు. విభజన ద్వారా నష్టాల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ దిశను మార్చేందుకు అనుభవజ్ఞులైన చంద్రబాబు నాయకత్వం ఎంతగా ఉపయోగపడిందో ఈ సమ్మెట్ నిరూపించిందని ఎమ్మెల్యే అన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన ధ్యేయంగా పారిశ్రామిక అభివృద్ధితో రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వం ప్రజా శ్రేయస్సు కోసం తపిస్తున్న తీరు అభినందనీయమని ఎమ్మెల్యే అన్నారు. నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన ఉన్నారు.

## చారిత్రాత్మక వేదికగా సిఐఐ సమ్మిట్ ...

**: ఎమ్మెల్యే గొండు శంకర్**



**శ్రీకాకుళం, నవంబర్ 17, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ పెట్టుబడ్డ దిశను మార్చే చారిత్రాత్మక వేదికగా విశాఖ సీఐఐ సమ్మిట్ ఎంతో దోహదపడుతుందని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు .. సోమవారం తన క్యాంపు కార్యాలయంలో ఆయన పత్రిక సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సదస్సు ద్వారా పెట్టు బడులు యుగానికి పునాది లాంటిదే కాకుండా ఆంధ్ర ప్రదేశ్కు గ్లోబల్ దృష్టిని కేంద్రీకరించేదిగా ఈ సదస్సు ఎంతో ఉపయోగపడుతుందన్నారు . రాయలసీమ , కోస్తాంధ్ర , ఉత్తరాంధ్ర మూడు ప్రాంతాలకు సమానంగా పెట్టు బడులు వ్యాపించే దిశగా మంత్రి లోకేష్ ప్రత్యేక చొరవచూపి కంపెనీలకు ప్రతిపాదనలు చేశారన్నారు . ప్రతి రంగానికి స్పష్టమైన పాలసీలు రూపకల్పన చేసి సింగల్ విండో సిస్టం ద్వారా పెట్టుబడులకు అన్ని అనుమతులు వేగంగా ఇవ్వడం వంటి వాటికీ కూటమి ప్రభుత్వం చొరవ తీసుకుంటుందని తెలిపారు . అంచనాలకు మించి ప్రశ్రమలు ఆంధ్రప్రదేశ్ వైపు మొగ్గు చూపించడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , మంత్రి లోకేషుల నాయకత్వంలో అభివృద్ధి రంగం పరుగులు పెడుతుందని ఆయన పేర్కొన్నారు . జగన్ మోహన్ రెడ్డి విధ్వంశకర విధానాలు బయపడి రాష్ట్రం విడిచి గతంలో ఎన్నో పరిశ్రమలు వెనుదిరిగాయన్నారు . చంద్రబాబు నాయుడు , లోకేశాల అమలు చేస్తున్న విధానాలపై ఆకర్షితులై స్పీడ్ అఫ్ డూయింగ్ బిజినేషకు ఆకర్షితులై రాష్ట్రంలో పెట్టు బడులు పేటెందుకు పారిశ్రామిక వేత్తలు ముందుకు రావడం శుభపరిణామం అన్నారు . అప్పట్లో జగన్ మోహన్రెడ్డి నిర్వహించిన సమ్మిట్ లో అధికశాతం నిధులు రాయలసీమ ప్రాంతానికే కేటాయించి , మిగతాప్రాంతాల అభివృద్ధిని నిర్వీర్యం చేశారని విమర్శించారు . విశాఖలో రెండు రోజుల పాటు కూటమి ప్రభుత్వం నిర్వహించిన ఈ సమ్మిట్ సదస్సుకు వివిధ దేశాల నుండి ఎంతో మంది వాణిజ్య వ్యాపార వేత్తలు ముందుకు రావడం వల్ల నిరుద్యోగ యువతకు ఉద్యోగ , ఉపాధి అవకాశాలు నిండుగా కల్పించబడతాయన్నారు

# ఫిట్నెస్ లేని బస్సులపై చర్యలు చేపట్టండి...



**శ్రీకాకుళం, నవంబర్ 17, మేజర్‌న్యూస్:** ఫిట్ నెస్ లేకుండా నడుపుతున్న ప్రైవేట్ స్కూల్స్, కాలేజీల బస్సులపై చర్యలు తీసుకోవాలి.పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చిన ప్రైవేట్ ట్రావెల్స్.స్కూల్, కాలేజీ బస్సులపై యాజమాన్యాలు నిర్లక్ష్యం.అధికారులు చర్యలు తీసుకోకపోతే పోరాటం తప్పదని ఏఐవైఎఫ్ డిమాండ్ చేసింది. ప్రైవేట్ స్కూల్స్, కాలేజీల బస్సులు ఫిట్నెస్ లేకుండా నడుపుతున్న తరుణంలో విద్యార్థుల ప్రాణాలకు ప్రమాదం కలిగిస్తుందని తక్షణమే సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొత్స సంతోష్, కొన్న శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఈరోజు శ్రీకాకుళం జిల్లా గ్రీవెన్స్ లో వినతి పత్రం జిల్లా జాయింట్ కలెక్టర్ కు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్, కాలేజీలు వాహన ఫిట్నెస్ నిబంధనలు పాటించకుండా అధిక సంఖ్యలో విద్యార్థులను రవాణా చేస్తున్నారని, ఈ బస్సులలో చాలావరకు ఫిట్నెస్ సర్టిఫికెట్లు లేకుండా నడుస్తున్నాయని, వాహనాలను మరమ్మత్తులు చేయకుండా పాత వాహనాలనే ఉపయోగిస్తున్నారని అన్నారు. బస్సులలో అవసరమైన సేఫ్టీ స్టాండర్డ్స్ లేకుండా, అధిక సంఖ్యలో విద్యార్థులతో ఓవర్ లోడింగ్ తో విద్యార్థులను ఎక్కిస్తున్నారని అన్నారు. బస్సులు డ్రైవింగ్ చేస్తున్న డ్రైవర్లకు లైసెన్స్ అనుభవం లేకుండా డ్రైవింగ్ బాధ్యతలను అప్పగించే పరిస్థితి జిల్లాలో ఉందని అన్నారు. ఇలాంటి నిర్లక్ష్యం కారణంగా ఇటీవల అనేక ప్రాంతాల్లో పలు ప్రమాదాలు జరిగి విద్యార్థుల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుందని ఇలాంటి సంఘటనలు జిల్లాలో జరగకుండా సంబంధిత అధికారులు తక్షణమే బస్సులపై దృష్టి సారించాలని పలు

**- డిమాండ్లతో వినతి పత్రం అందజేశారు**

1. ఫిట్నెస్ లేకుండా నడుస్తున్న ప్రైవేట్ ట్రావెల్స్, ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్ కాలేజీ బస్సులను తక్షణమే తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలి.
2. అన్ని విద్యాసంస్థలు రవాణాపై మోటార్ వెహికల్ యాక్ట్ నిబంధనలు తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశాలు జారీ చేయాలి.
3. స్కూలు కాలేజ్ నిర్వాహణ లపై నిర్లక్ష్యం కనబరిస్తే కఠినమైన శాసనాత్మక చర్యలు తీసుకోవాలి.
4. ఫిట్నెస్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్, రూట్ పర్మిట్, డ్రైవర్ లైసెన్సులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలి.
5. విద్యార్థుల రక్షణ కోసం జిల్లా స్థాయిలో ప్రత్యేక రోడ్డు భద్రత కమిటీని తక్షణం ఏర్పాటు చేయాలని లేనిపక్షంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో అనేక పోరాటాలు నిర్వహిస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు ఎస్ అన్నాజీ రావు, జి వసంతరావు, రామోజీ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాక్ లాగ్ ఖాళీల స్పెషల్ రిక్రూట్మెంట్ డ్రైవ్ పొడగింపు

**-వివరాలు వెల్లడించిన ఆమదాలవలస ఎమ్మెల్యే కార్యాలయం**

**ఆమదాలవలస, నవంబర్ 17, మేజర్‌న్యూస్:** వివిధ్న ప్రతిభావంతులకు కేటాయించిన బ్యాక్ లాగ్ ఖాళీల స్పెషల్ రిక్రూట్మెంట్ డ్రైవ్ పొడిగించినట్లు ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ కార్యాలయం నుంచి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రిక్రూట్మెంట్ డ్రైవ్ 31 మార్చి 2026 వరకు పొడిగించినట్లు తెలిపారు. అర్హత ఉన్న విభిన్న ప్రతిభావంతులు ఈ అవకాశాన్ని



వినియోగించుకోవాలని సూచించారు. దీంతోపాటు డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్స్ స్ బిఎస్సి నర్సింగ్ కోర్సెస్ కాంపిటేటెంట్ అథారిటీ కోటా సీట్లలో జాయిన్ అయ్యేందుకు ఈనెల 15వ తేదీ నుంచి ఆన్లైన్ ద్వారా అప్లికేషన్లు 18వ తేదీ వరకు అందుబాటులో ఉన్నట్లు తెలియజేశారు. అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

## నునపర్తి పంచాయతి బి సి కోలనీలో ప్రజా ధర్బర్ కార్యక్రమం



అచ్చుతాపురం, నవంబర్ 17, మేజర్‌న్యూస్: సోమవారం దోప్పర్ల గ్రామపంచాయతీ బీసీ కాలనీలో నునబర్తి ఎంపీటీసీ పల్లి వెంకటేశ్వరరావు ప్రజా దర్బార్ నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో ప్రజల యొక్క సమస్యలు భూ సమస్యలు, పెన్షన్ , రేషన్ కార్డ్, మురుగు కాలువల ,గురించి కాలనీవాసులు సమస్యలు చెప్పడం జరిగింది ఆ యొక్క సమస్యలు అక్కడికక్కడే తెలుగుదేశం పార్టీకి , సంబంధిత శాఖ మంత్రికి, అధికారులకు పిజిఆర్ఎస్ లో నమోదు చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ రండి బాబురావు గ్రామ శాఖ అధ్యక్షులు కొల్లి వరహాలరావు అచ్యుతాపురం మండల కోశాధికారి ముచ్చు గంగరాజు టిడిపి సీనియర్ నాయకురాలు కొల్లి వెంకటలక్ష్మి కొల్లి చిట్టిబాబు పల్లి ప్రసాద్ రావు తదితరులు పాల్గొనడం జరిగింది.

## కేజీహెచ్ ఎస్టి సెల్ పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన మాజీ ఎంపీ గొడ్డేటి మాధవి



కొయ్యూరు, నవంబర్ 17, మేజర్‌న్యూస్: గిరిజన వసతి గృహాలలో విద్యార్థులకు వెన్నంటుతున్న అనేక వ్యాధుల నిర్మూలనకు తగిన చర్యలు ప్రభుత్వం తీసుకోవడం లేదని మాజీ అరకు పార్లమెంట్ సభ్యురాలు గొడ్డేటి మాధవి ఆరోపించారు. అలాగే కేజీహెచ్ ట్రైబల్ సెల్ నుంచి గత ప్రభుత్వంలో మెడిసెన్ సప్లై సపోర్టు ఉండేదని, ప్రస్తుతం ఎస్టీ సెల్ పని తీరు సంతృప్తికరంగా లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించి,ట్రైబుల్ సెల్ ద్వారా గిరిజనులకు సమృద్ధిగా మందులు సరఫరా చేసి, నాణ్యమైన వైద్య సేవలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న రాజేంద్రపాలెం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థినీలను పరామర్శించారు. తల్లిదండ్రులతో మాట్లాడి,బాలికల ఆరోగ్య స్థితిని అడిగి తెలుసుకున్నారు. రాజేంద్రపాలెం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో వాంతులు విరేచనాలతో 32 మంది విద్యార్థినీలు రాజేంద్ర పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతూ, పరిస్థితి విషమించిన ఇద్దరు బాలికలను మెరుగైన వైద్య సేవ నిమిత్తం కేజీహెచ్ కి తరలించిన విషయం విధితమే. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీ గొడ్డేటి మాధవి కేజీహెచ్ ను సందర్శించి, విద్యార్థినీలను పరామర్శించారు. తక్షణమే మెరుగైన వైద్య సేవలు అందజేయాలని వైద్యులను కోరారు. అలాగే నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి సూపర్నెండెట్ తో ఫోన్ ద్వారా సంప్రదించారు. అస్వస్థతకు గురై ఆసుపత్రికి వచ్చిన విద్యార్థులకు తక్షణ చర్యగా వైద్య సేవలు అందజేయాలని, దూర ప్రాంతాలకు రిఫర్ చేయడం వలన సకాలంలో వైద్యం అందక ప్రాణహాని కలిగే ప్రమాదం ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. పరిస్థితి దృష్టిలో పెట్టుకొని వీలైనంతవరకు ఏరియా ఆసుపత్రిలో తక్షణ చర్యగా వైద్య సేవలు అందజేసేలా చర్యలు తీసుకోవాలని ఫోన్ కాల్ ద్వారా ఏరియా ఆసుపత్రి సూపర్నెండెంట్ను ఆమె కోరారు. ఈమెతో పాటు ఉమ్మడి విశాఖ జిల్లా చైర్మన్ సుభద్ర ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేత్రదానము పై జిల్లా అధికారులకు అవగాహన సదస్సు

**- నేత్రదానం చేసేందుకు ముందుకు వచ్చిన50 మంది జిల్లా అధికారులు**



అనకాపల్లి ప్రతినిధి, నవంబర్ 17, మేజర్‌న్యూస్: నేత్రదానం చేయడం ద్వారా మన మరణం అనంతరం అందులకు చూపునిచ్చేందుకు ఉపయోగపడతాయని జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వైద్యఆరోగ్య అధికారి, అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో నేత్రదానము వల్ల కలిగే ఉపయోగాలు వంటి విషయాలను అధికారులకు తెలియజేసి నేత్రదానం చేసేందుకు అవసరమైన పత్రాలను అందించగా జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తోపాటు 50 మంది అధికారులు నేత్రదానం చేసేందుకు ముందుకు వచ్చారు. వీటికి అవసరమైన పత్రాలను నింపి అంతత్వ నివారణ సంస్థ సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా అంధత్వ నివారణ సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ వ్యక్తి మరణానంతరము 6 గంటలు లోపుగా నేత్రదానం చేసిన ఎడగా ఉపయోగపడుతుందని ఈ విషయంలో మరణించిన వారి కుటుంబ సభ్యులు ఐ బ్యాంకు వారిని సంప్రదించిన యెడల వారు మృతుల నుండి నేత్రాలు సేకరిస్తారని తెలిపారు. మరిన్ని వివరాలకు మోషన్ ఐ బ్యాంక్ ఎల్వి ప్రసాద్ హాస్పిటల్, విశాఖపట్నం వారికి తెలియ పరచాలని కోరారు. నేత్రదానం చేయడానికి ముందుకు వచ్చిన జిల్లా అధికారులను పలువురు ప్రశంసిస్తున్నారు.

## మీడియా మిత్రులు అందరికీ నమస్కారం ఈరోజు....

**- ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ నివాసం వద్ద ఘనంగా అయ్యప్ప పడి పూజ**



అచ్చుతాపురం, నవంబర్ 17, మేజర్‌న్యూస్: అనకాపల్లి జిల్లా ఎలమంచిలి నియోజకవర్గంలో అచ్యుతాపురం మండలంలోని ఎస్ టి పి ఎల్ ఎమ్మెల్యే స్వగృ హం వద్ద అయ్యప్ప స్వామి మహా పడి పూజ సోమవారం రాత్రి కన్ను ల పండువగా జరిగింది. ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ గారు..ఆధ్వ ర్యంలో అద్యంతం భక్తిశ్ర ద్ధలతో ఈ పూజా కార్యక్ర మం జరిగింది. అయ్య ప్ప స్వాములు ఈ పూజలో పాల్గొన్నారు. వేద మంత్రోచ్చారణలు, భజన కార్యక్రమాల నడుమ పడి పూజ ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాఎమ్మెల్యే. కుటుంబం సమేతంగా పడిపూజలో పాల్గొ న్నారు. గురుస్వామి సమక్షం లో ఆధ్వర్యంలో అభిషే కాలు, ప్రత్యేక పూజలు నిర్వహిం చబడ్డాయి. అయ్యప్ప స్వామి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసం తోషా లతో, సుభిక్షంగా జీవించాలని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆకాంక్షించారు.

## పాతగౌర్లివానిపాలెం గ్రామంలో సి.సి రోడ్ నిర్మాణం

**- రెండున్నర దశాబ్దాలు కల నేడు సాధ్యం చేసిన సర్పంచ్ గౌర్లి( గోపి) అమ్మలు**



పరవాడ, నవంబర్ 17, మేజర్‌న్యూస్: మండలంలో గల గౌర్లివానిపాలెం పంచాయతీ శివారు పాత గౌర్లివాని పాలెం లో గత 25 ఏళ్లుగా రోడ్డు నిర్మించాలని ఎన్ని ప్రయత్నాలు చేసిన కార్యరూపం దాల్చలేదు. గత పంచాయతీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సర్పంచ్ గౌర్లి గోపి అమ్మలు ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీ నిధులతో రూ15లక్షల వ్యయంతో నిర్మించబోయే సి.సి రోడ్ నిర్మాణ పనులు గ్రామ సర్పంచ్ గౌర్లి గోపి అమ్మలు చేతుల మీదుగా శంకుస్థాపనను చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గౌర్లి గోపి అమ్మలు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే మా ప్రథమ లక్ష్యంగా ప్రజల సౌకర్యాల కోసం పంచాయతీ నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ రోడ్లు, విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థల మెరుగుదల దిశగా చర్యలు తీసుకుంటున్నాము అని తెలిపారు. గౌర్లివానిపాలెం గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న రహదారి సమస్యలు త్వరితిగతిన పూర్తి చేసి అందుబాటులో ఉండే విధంగా కృషి చేస్తాం అని అన్నారు. గ్రామ అభివృద్ధి కృషిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఆమె పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వార్డు నెంబర్ పోలిరెడ్డి అప్పారావు, రొంగలి అప్పలనాయుడు, రాయవరపు రామునాయుడు, దెక్క రాము గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## టీడీపీ క్లస్టర్ ఇంచార్జిగా కోవిరి బంగారయ్య



అచ్చుతాపురం, నవంబర్ 17, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మరియు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఎలమంచిలి నియోజకవర్గం అచ్యుతాపురం లోగల శిల్పా లే అవుట్ నందు ఎలమంచిలి నియోజకవర్గ వన భోజన కార్యక్రమం మరియు మండల, క్లస్టర్,యూనిట్, బూత్, గ్రామ కమిటీల ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా క్లస్టర్ ఇంచార్జిగా పూడిమడక గ్రామానికి చెందిన కోవిరి బంగారయ్యను నియమించడంతో ప్రమాణ స్వీకారం చేశారు.పార్టీ బాధ్యతను అప్పజెప్పినందుకు ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు,మాజీ ఎంపీ పప్పల చలపతిరావు,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లాలం భవాని భాస్కర్ కు ధన్యవాదాలు తెలిపారు.బంగారయ్యను స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు పుష్ప గుచ్చాన్ని అందించి శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీఎన్టీయుసి అధ్యక్షులు పొనమళ్ళ కొండబాబు,గ్రామ నాయకులు మేరుగు అప్పలనాయుడు, ధోని కాసుబాబు మరియు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థలో కవిసమ్మేళనం

**– జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శంకరరావు**



**శ్రీకాకుళం, నవంబరు 17, మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా సోమవారం కవిసమ్మేళనం నిర్వహించినట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వివిజివిఎస్ శంకరరావు వెల్లడించారు. సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో సోడవరం ఈశ్వరరావు అధ్యక్షులుగా ఉంటూ కవులు మంగిపూడి శ్రీనివాసరావు, తంగి ఎర్రమ్మ, ఆర్.వి. రమణ మూర్తి, ఉమా కవి, ఇద్దీ పాపయ్య, టి. లింగరాజు, రాజు, మాలతి, ఉపేంద్ర శర్మ, ఢిల్లేశ్వరరావు, విశ్వేశ్వరరావు, నీలం, దివిజసాయి భాను, తదితరులు పాల్గొన్నారు. కవిసమ్మేళనం అనంతరం గ్రంథాలయ కార్యదర్శి వివిజివిఎస్ శంకరరావు కవులందరికి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ లైబ్రేరియన్ పివి భాస్కర రాజా, ప్రత్యూష, కళ్యాణి, వరలక్ష్మి, రామ్మోహన్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## తల్లి తండ్రులు, సీనియర్ సిటిజెన్ ల సంక్షేమం మన బాధ్యత

**– జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. హరిబాబు**




**శ్రీకాకుళం, నవంబరు 17, మేజర్‌న్యూస్:** తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమం మన బాధ్యతని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. హరిబాబు చెప్పారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి, చైర్మన్-కం-జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ కం జునైద్ అహ్మద్ మౌలానా వారి సూచనల మేరకు స్థానిక న్యాయసేవ సదన్ లో వయో వృద్ధులతో తల్లి తండ్రులు, సీనియర్ సిటిజన్ ల నిర్వహణ, సంక్షేమ చట్టం, 2007 అవగాహన సదస్సును సోమవారం ఏర్పాటు చేశారు. ఈ తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్లను పోషించాలే  తప్ప వారిని ఇబ్బంది పట్టకూడదని హితవు పలికారు. "వృద్ధులు కేవలం వృద్ధులు కారు, వారు మనకు మార్గదర్శకులు వారు మనకు అనేక విషయాలు నేర్పేవారు.."అయితే, వృద్ధులు నేడు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారు. వారి ఆరోగ్యం, ఆర్థిక భద్రత, సామాజిక ఒంటరితనం వంటి సమస్యలు ఉన్నాయన్నారు".మెయింటెన్స్ నిమిత్తం ఎటువంటి సమస్య వచ్చిన ముందుగా ఆర్డీఓ దగ్గర దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పిల్లలు, వారసులు నెలవారి భత్యం ద్వారా తల్లిదండ్రులకు సీనియర్ సిటిజన్ చట్ట పరమైన బాధ్యతలను గురించి ఈ చట్టం వివరిస్తుందన్నారు. తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల నిర్వహణ, సంక్షేమ చట్టం, 2007 (%వీబొాజ% చట్టం, 2007)లోని కీలక నిబంధనలను ఆయన తెలియజేశారు.  అవగాహన అందరికీ చేరువై ప్రజలు దీనిని ఉపయోగించుకోవడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని పేర్కొన్నారు. అలాగే న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అందిస్తున్న సేవలను గురించి వివరించారు. చట్టపరమైన సమస్యలు వచ్చినట్లయితే ఎల్లవేళల న్యాయ సేవాధికార సంస్థ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.  స్థానిక బెహరా మనోవికాస కేంద్రంను సందర్శించి వారి యొక్క యోగక్షేమాలు సమస్యలను తెలుసుకొని న్యాయపరమైన పలు సలహాలు, సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా జి ఇందిరా ప్రసాద్ అడ్వకేట్ సీనియర్ సిటిజన్ లు  పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్నవారికి అండగా సీఎం సహాయనిది

**: ఎమ్మెల్యే ఎన్ ఈ ఆర్**



**జి. సిగడాం, నవంబర్ 17 మేజర్‌న్యూస్:** వైద్య పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం ప్రభుత్వం అందిస్తున్న సీఎం సహాయనిధిని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎచ్చెర్ల శాసనసభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు తెలిపారు. జి. సిగడాం మండలం బాతువలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుండి మంజూరైన చెక్కులను ఆయన నలుగురు లబ్ధిదారులకు సోమవారం పంపిణీ చేశారు. మండలానికి చెందిన ఈ నలుగురికి కలిపి మొత్తం రూ. 2,10,000 (రెండు లక్షల పది వేల రూపాయలు) విలువైన ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో కుమారపు రవికుమార్, బాలబొమ్మ వెంకటేశ్వరరావు, బురాడ వెంకటరమణ, కుదిరేళ్ళ బుజ్జి, అర్జున్ భూపతి, డబ్బాడ కళ్యాణి, కూర్మారావు, ఆదినారాయణ, సర్పంచ్‌లు వెంకటరావు మాస్టర్, మహేష్, సాకేటి నాగరాజు, అప్పలనాయుడు, జ్ఞానేశ్వరరావు బంగారు నాయుడు, సూర్యనారాయణ, పడాల అప్పన్న మాస్టర్, మక్క నారాయణరావు సహా పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేత్రానందం.. లక్ష దీపోత్సవం

**– కొవ్వాడ గ్రామం నుంచి మహిళలతో తరలివచ్చిన ఘట్టాలు**

**– జ్ఞాన జ్యోతులను వెలిగించే కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవి**



**పూసపాటిరేగ, నవంబర్ 17, మేజర్‌న్యూస్:** మండలంలోని కొవ్వాడ పరమశివుని చెంత అపురూప ఘట్టం సోమవారం ఆవిష్కృతమైంది. ఆధ్యాత్మిక నిర్వాహకుడు, జనసేన నాయకుడు, సర్పంచ్ కోట్ల రఘు లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించగా లక్షలాదిమంది భక్తులు తరలివచ్చి దీపోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. దీపోత్సవ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి లాంచనంగా ప్రారంభించారు. ఎమ్మెల్యే కార్యక్రమాన్ని ప్రారంభించడంతో పరామర్శివుని చెంత జ్ఞాన జ్యోతులను వెలిగించేందుకు లక్షలాదిమంది భక్తులు పోటీ పడ్డారు. దీప కాంతులతో పరమశివుని ప్రాంగణం వెలుగులు చిమ్మడంతో ఆ ప్రాంతమంతా శివనామ స్మరణలతో మారుమోగింది.. లక్షలాదిమంది విచ్చేసిన భక్త జనావళికి ప్రత్యేక అల్పాహార విందులను, తీర్థప్ర సాదాలను పరమశివ భక్తుడు కోట్ల రఘు ఏర్పాటు చేశారు. అదేవిధంగా పదివేల మంది అయ్యప్ప స్వామి భక్తులకు కూడా అల్పాహార విందులను ఏర్పాటు చేశారు. పరమశివుని రుద్ర ప్రదేశం శివనామ స్మరణతో మార్మోగుడంతో భక్తులు తన్మయత్వం చెందారు. చివరగా లక్ష దీపోత్సవం అనంతరం బంగారు రాజు చేతుల మీదగా మంగళహారతి ఇవ్వడంతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో మార్కెడ్ చైర్మన్ కర్రోతు బంగారు రాజు, ఎయిమ్స్ చైర్మన్ కడగల ఆనంద్, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రతినిధి గేదెల రాజారావు, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షురాలు బాసి దుర్గ, పలు మండలాలకు చెందిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.

## డిసెంబర్ 13 న జాతీయ లోక్ అదాలత్

**– అందరూ సద్వినియోగం చేసుకోవాలి**

**– జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జూనైద్ అహ్మద్ మౌలానా**

**శ్రీకాకుళం, నవంబర్ 17, మేజర్‌న్యూస్:** రానున్న లోక్ అదాలత్ ను ఉద్దేశించి పోలీస్ అధికారులతో ఈరోజు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికారి సంస్థ వారి ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవఅధికారి సంస్థ వారు స్థానిక జిల్లా కోర్టు భవనంలో రాబోవు జాతీయ లోక్ అదాలత్ 13/12/2025 న జరగబోవు అదాలత్ లోఎక్కువ కేసులు రాజీ చేసి జిల్లాలో గల పెండింగ్ కేసులను తగ్గించాలని తెలిపారు. అలాగే దీని యొక్క ముఖ్య ఉద్దేశము రాజీయే రాజ మార్గము, ఇరు పార్టీలు గెలవడం, రాబోవు కాలాలలో ఇరువురి మధ్య మంచి సంబంధం నెలకొల్పడమే వీటి యొక్క ముఖ్య ఉద్దేశమని  పిలుపునిచ్చారు. మోటారు యాక్సిడెంట్ కేసులు నందు ఇన్సూరెన్స్ కంపెనీలు త్వరితగతిన ప్రజలకు న్యాయం చేకూర్చాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జూనైద్ అహ్మద్ మౌలానా కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదట అదనపు జిల్లా జడ్జి పి భాస్కరరావు, మూడవ అదనపు జిల్లా జడ్జి సిహెచ్ వివేక్ ఆనంద్ శ్రీనివాస్, నాల్గవ అదనపు జిల్లా జడ్జి ఎస్ ఎల్ ఫణి కుమార్ కార్యదర్శి కె హరిబాబు, అడిషనల్ సివిల్ జడ్జ్ పి శాంతిశ్రీ, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కె వి మహేశ్వర్ రెడ్డి, పోలీసు అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ వారు  పాల్గొన్నారు.

## మీ డబ్బు – మీ హక్కు గోడ పత్రిక ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్



**అనకాపల్లి ప్రతినిధి, నవంబర్ 17, మేజర్‌న్యూస్:** మీ డబ్బు – మీ హక్కు" అనే నినాదంతో భారత ప్రభుత్వం దేశవ్యాప్తంగా మూడు నెలలపాటు ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ మెడిద జాహ్నవి తో కలిసి  "మీ డబ్బు – మీ హక్కు" గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా పౌరులు తమ పేర్లపై ఉన్న క్లెయిమ్ చేయని లేదా మరచిపోయిన ఆర్థిక ఆస్తులను తిరిగి పొందే అవకాశం కల్పించబడుతోంద న్నారు. ప్రజలు బ్యాంకుల్లో డిపాజిట్లు చేయడం, షేర్లు, మ్యూచువల్ ఫండ్లు, బీమా పాలసీలు మరియు ఇతర ఆర్థిక సాధనాలలో పెట్టుబడులు పెట్టడం ద్వారా తమ కుటుంబ భవిష్యత్తును సురక్షితం చేసుకుంటున్నారని, అయితే కొన్ని సందర్భాల్లో ఈ ఆస్తులు పరిపక్వతకు వచ్చిన తర్వాత లబ్ధిదారులకు చేరకపోవడానికి ఖాతాదారుల మరణం, చిరునామా మార్పు, లేదా నామినీ వివరాల లోపం వంటి కారణాలు ఉన్నాయని చెప్పారు. ఆర్థిక సంస్థలు సాధ్యమైనంత వరకు లబ్ధిదారులు లేదా వారి చట్టపరమైన వారసులను సంప్రదించి ప్రయోజనాలు అందించడానికి కృషి చేస్తున్నప్పటికీ, కొన్ని సందర్భాల్లో అది సాధ్యం కావడం లేదని కలెక్టర్  పేర్కొన్నారు. ఈ కారణంగా పెద్ద మొత్తంలో నిధులు బ్యాంకులు, బీమా సంస్థలు మరియు ఇతర ఆర్థిక సంస్థల్లో క్లెయిమ్ చేయని రూపంలో నిల్వగా మిగిలిపోతున్నాయని తెలిపారు క్లెయిమ్ చేయని నిధులను ఇప్పుడే క్లెయిమ్ చేసుకొని, మరచిపోయిన ఆర్థిక ఆస్తులను కొత్త అవకాశాలుగా మార్చుకోవాలని బ్యాంక్ వినియోగదారులకు కలెక్టర్  సూచించారు.జిల్లాలో గత 10 సంత్సరాలు గా బ్యాంక్ ఖాతాలలో ఎ విధమైన ఆర్థిక లావాదేవీలు జరుపకుండా ఉన్నటువంటి ఖాతాలు మరియు  ఖాతాలలో నిల్వ ఉన్న నగదు వివరాలు జిల్లాలో వ్యక్తిగత బాంక్ ఖాతాలు 31,6075, నగదు నిల్వ రూపాయలు 44.82 కోట్లు. జిల్లాలో వార్తక వ్యాపార సంస్థల ఖాతాలు 11,565,  నగదు నిల్వ రూ 9.32 కోట్లు జిల్లాలో వివిధ ప్రభుత్వ సంస్థల 4,611, నిల్వ నగదు రూ 3.06 కోట్లు. జిల్లాలో మొత్తం బ్యాంక్ ఖాతాలు మొత్తం 33,22,251. బ్యాంక్ ఖాతాలలో నగదు నిల్వలు మొత్తం రూ 57. 29 కోట్ల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ కె సత్యనారాయణ, డి అర్యో వై. సత్యన్నారాయణ రావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పధక సంచాలకులు శచి దేవి, జిల్లా గ్రామ, వార్డు సచివాలయల సమన్వయ అధికారి మంజుల వాణి,  తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో డ్రాయింగ్ పోటీలు



దుంబ్రిగుడ, నవంబర్ 17, మేజర్‌న్యూస్: గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని మండల కేంద్రంలోని స్థానిక జిల్లా శాఖ గ్రంథాలయంలో సోమవారం డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు.అనంతరం కళాశాల అధ్యాపకులు కమలాకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రతి రోజూ గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలన్నారు.ఇంటర్ తరువాత ఉన్నత చదువుల కోసం గ్రంథాలయాల్లో ప్రిపేర్ అవ్వడానికి పుస్తకాలు అందు బాటులో ఉన్నాయన్నారు. వీటినిఉపయోగించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో జూనియర్ కళాశాల అధ్యాపకులు దివాకర్, గ్రంథాలయ అధికారిణి ఎస్ సునీత, సు. సుబ్బారావు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## 15వ ఆర్థిక సంఘం నిధులను గ్రామపంచాయతీల ఖాతాలో వెంటనే వెయ్యాలి

**- ఆంధ్రప్రదేశ్ సర్పంచ్ ల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, గసబ సర్పంచ్ పాంగి సునీత**

దుంబ్రిగుడ, నవంబర్ 17, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం రెండు విడతలుగా విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులు రూ 959 కోట్లను స్థానిక సంస్థలు,గ్రామ పంచాయతీలకు కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ సర్పంచ్ ల సంక్షేమ సేవ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు , గసబ పంచాయతీ సిపిఎం సర్పంచ్ పి సునీత డిమాండ్ చేశారు.సోమవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత నెల రోజుల క్రితం



అన్ టైడ్ కింద రూ410 కోట్లను, అలాగే టైట్ గ్రాంట్ కింద రూ 548 కోట్లు గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనుల కోసం విడుదల చేయడం చేసిందన్నారు,ఈ నిధులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గ్రామ పంచాయతీల ఖాతాల్లో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని కోరారు, ఈపాటికే స్థానిక సంస్థలలో ముఖ్యంగా గత ప్రభుత్వంలో గ్రామ పంచాయతీలు నిధులు లేక నిధులు రాక చాలా ఇబ్బందులు పడిన పరిస్థితి అందరికీ తెలిసిందేనన్నారు.కనీసం కరోనా టైంలో బ్లీచింగ్ చల్లించటానికి కూడా నిధులు లేని పరిస్థితి ఏర్పడిందన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలో వచ్చిన తర్వాత గతం కన్నా కొంత మెరుగ్గా ఉన్న, గతంలో వచ్చిన నిధులను అనేక నెలలు విడుదల చేయకుండా జాప్యం చేసిందన్నారు. సర్పంచ్ లు అందరు పార్టీలకతీతంగా ఆందోళన చేయడంతో నిధులు విడుదల చేశారన్నారు. వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి , రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ,పంచాయతీరాజ్ శాఖ మంత్రి వర్యులు చొరవ చూపి కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులను వెంటనే గ్రామ పంచాయతీల ఖాతాలో ,స్థానిక సంస్థల ఖాతాల్లో జమ చేసే విధంగా కృషి చెయ్యాలని కోరారు.కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలలో ముఖ్యంగా సర్పంచ్ ల గౌరవ వేతనం,గ్రామ పంచాయతీలకు బడ్జెట్ లో నిధులు పెంపుదల చేస్తామన్న హామీలను అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

## గత జన్మభూమి, గ్రామదర్శినిల కళాకారుల బకాయి సొమ్ము చెల్లించాలి..

**- కళాకారుల ఆవేదన..**

దుంబ్రిగుడ, నవంబర్ 17, మేజర్‌న్యూస్: గత 2018 సంవత్సరంలో కళాకారులు ప్రదర్శించిన జన్మభూమి, గ్రామదర్శిని బకాయి సొమ్ము తక్షణమే చెల్లించాలని కళాకారు లుఅప్పలరాజు,ఈశ్వరరావు శ్రీను, అచ్చిబాబు, మల్లేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో2018 సంవత్సరం చంద్రబాబు నాయుడు హాయంలోనే జన్మభూమి, గ్రామదర్శిని కార్యక్రమాలు కళాకారులు రాష్ట్రవ్యాప్తంగా ప్రదర్శించారని చెప్పారు. అప్పట్లో కళాజాత ద్వారా కార్యక్రమాలు నిర్వహించేందుకు కళాకారులకు అడ్వాన్స్ సొమ్ము ఇవ్వకపోయినప్పటికీ కూడా కళాకారులు కళాజాత ద్వారా కార్యక్రమాలు నిర్వహించేందుకు బయట వడ్డీలకు అప్పులు చేసి కళాజాత కార్యక్రమాలు నిర్వహించామని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 7 సంవత్సరాలు గడిచినప్పటికీ కూడా ఇప్పటివరకు బకాయి సొమ్ము చెల్లించకపోవడం సరికాదని కళాకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కళాకారులు కళా పైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారని చెప్పారు. గతంలో నిర్వహించిన గ్రామదర్శిని, జన్మభూమి వంటి కార్యక్రమాలకు ప్రదర్శించమని కళాకారులు చెప్పారు. ఇప్పటివరకు బకాయి సొమ్ము అందించకపోవడంతో అనేకమంది కళాకారులు అప్పుల పాలై మృతి చెందిన సంఘటనలు కూడా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కళాకారులకు బకాయి సొమ్ము చెల్లించాలని ఆవేదన వ్యక్తం చేశారు.

## శిశు మరణాల సంఘటనపై అధికారులకు నివేదిక

**: డి ఐ ఓ డాక్టర్ కమల కుమారి**



అరకులోయ, నవంబర్ 17, మేజర్‌న్యూస్: సుమారు నాలుగు వారాల వ్యవధిలో ఐదుగురు శిశువులు మృత్యువాత పడిన సంఘటనపై ప్రభుత్వ ఉన్నతాధికారులకు నివేదిక అందజేయనున్నట్లు అల్లూరి సీతారామరాజు జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారిణి (డిఐఓ)డాక్టర్ చట్టు.కమల కుమారి తెలిపారు.అరకు లోయ సబ్ సెంటర్లో ఆమె విలేకరులతో సోమవారం మాట్లాడుతూ శిశువులు మృత్యువాత పడిన సంఘటనపై పూర్తిస్థాయిలో వివరాలు సేకరించామన్నారు. తలిబంట,డి.కుమ్మరిపుట్టు, చీపుకుచింత గ్రామాల్లో పసిపిల్లలు మరణించిన విషయాన్ని తెలుసుకున్న వెంటనే చిన్నపిల్లల వైద్యాధికారులతో కలిసి ఆయా గ్రామాల్లో పర్యటించి నిజ నిజాలు తెలుసుకున్నట్లు ఆమె చెప్పారు.అల్లూరి సీతారామరాజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణబాబు ఆదేశాల మేరకు ఆయా గ్రామాల గిరిజనులతో స్వయంగా కలిసి మాట్లాడి శిశు మరణాలపై వాస్తవ విషయాలు తెలుసుకుని అవసరమైన వివరాలు సేకరించామన్నారు.శిశువుల మరణానికి గల కారణాలపై ఆరా తీసినట్టు ఆమె తెలిపారు.భవిష్యత్తులో గిరిజన గ్రామాల్లో శిశువులు మృత్యువాత పడకుండా చర్యలు తీసుకుంటున్నట్లు అల్లూరి జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారిణి డాక్టర్ చట్టు.కమలకుమారి తెలిపారు.శిశు మరణాల నియంత్రణకు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులు,వైద్య సిబ్బందిని ఆదేశించామన్నారు.నవజాత శిశువుల పట్ల జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్య సూత్రాలు తప్పనిసరిగా పాటించాలని చిన్నారుల తల్లిదండ్రులను కోరినట్టు ఆమె చెప్పారు.

## స్పందనకు, స్పందన లేదు

**- తన పేరుమీద సబ్సిడీ ద్వారా వచ్చిన వాహనం తనకు ఇప్పించాలని అధికారుల దగ్గర బాధితుడు ఆవేదన**

**- పలుమార్లు అర్జీ పెట్టుకున్న స్పందించని అధికారులు**

అనంతగిరి, నవంబర్ 17, మేజర్‌న్యూస్: అనంతగిరి మండలం,కొత్తూరు పంచాయతీ కి చెందిన రూడి శ్రీకాంత్ కు గత ప్రభుత్వం హయాంలో బ్యాంకు ఆఫ్ బరోడా MSME లోన్ ద్వారా మొబైల్ డిస్పెన్సరీ యూనిట్ వాహనం (ap39cq5606)మంజూరు చేయడం జరిగిందని. స్థానిక నాయకులు. అధికారుల అండదండలతో, బాధితుడు దగ్గర నుంచి MRO (VVవరప్రసాద్) వాహనం స్వాధీన



పరుచుకున్నారని,వాహనం స్వాధీన పరుచుకుని వాళ్ళ అనుచరులు అయినా బి సుధీర్ కు ఇచ్చారని,బాధితుడు పలుమార్లు స్థానిక తహసీల్దార్కు మరియు స్పందన లో అర్జీ పెట్టికున్న స్పందించ లేదని వాపోయాడు,ఎం డి యూ లను ప్రభుత్వం తొలగించడం తో, సబ్సిడీ ద్వారా 63000 చెల్లించి ప్రభుత్వం వారు ఇచ్చిన తన వాహనం తనకు ఇప్పించాలని లేదంటే తన వాహనం ద్వారా ఎలాంటి అసాంగిక కార్య కలపాలకు పాల్పడుతరానికి బాధితుడు,భయందోళన చెందుతున్నాడు.

## ఎయిర్పోర్ట్ నిర్మాణాన్ని వేగవంతం చేయాలి

**- ఆర్డీవో ను కోరిన కూటమి నాయకులు**



పలాస, నవంబర్ 17, మేజర్‌న్యూస్: ఎయిర్పోర్ట్ నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని పలాస నియోజకవర్గం కూటమి నాయకులు కోరారు.ఈ మేరకు పలాసలోగల ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో జి వెంకటేష్ కు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందడం జరిగిందని అన్నారు.ఇక్కడ ప్రజలకు ముఖ్యంగా చదువుకున్న యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగు పరచుకోవడానికి అప్పటిలో ఉన్న పరిస్థితుల దృశ్య ఎటువంటి పారిశ్రామిక అభివృద్ధి జరగలేదని అన్నారు.ఈ ప్రాంతం అభివృద్ధిలో వెనుకబడి ఉండటాన్ని గమనించి,ప్రపంచ పటంలో గుర్తింపు ఇవ్వాలన్న ప్రయత్నంలో భాగంగా సీఎం చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు,వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ప్రోత్సలంతో స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీష ఈ ప్రాంతాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ఉన్నారని అన్నారు.వెనుకబడిన ఉద్దాన ప్రాంతాన్ని ముందుకు తీసుకు వెళ్లే ప్రయత్నంలో భాగంగా అత్యంత ప్రతిష్టాత్మకమైన కార్గో ఎయిర్పోర్ట్ ను ఈ ప్రాంతంలో నిర్మించి ఈ ప్రాంత యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని రాష్ట్ర నాయకత్వాన్ని ఒప్పించి ఏర్పోర్ట్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారని అన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలనే సదుద్దేశంతో ఎంతోమంది రైతులు తమ భూములను ప్రభుత్వానికి అందజేసి వారి దాతృత్వాన్ని చాటుకున్నారని అన్నారు. అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో ఒకటిగా ఈ ప్రాంతం కూడా అభివృద్ధి చేసి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించాలని వారు కోరారు.వినతి పత్రం అందజేసిన వారిలో కూటమి నాయకులు భావన దుర్యోధనరావు,రట్టి లింగరాజు,కొర్ల. కన్నారావు, కె తులసీరావు, ఏ ఉమాపతి, కే వెంకటరావు తదితరులు ఉన్నారు.

## డిగ్రీ కళాశాలలో పుస్తక ప్రదర్శన

అరకులోయ, నవంబర్ 17, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు.58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా కళాశాల విద్యార్థినీ, విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పుస్తక పఠనం చేయించిన అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భరత్ కుమార్ నాయక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి. కొండబాబు,లైబ్రేరియన్ కామేశ్వరరావు,ఎన్ఎస్ఎస్ పిఓలు వై.విజయలక్ష్మి,ఎం. అనితకుమారి,అధ్యాపకులు గణేష్, సుందరీరాణి,రాజు, లచ్చన్న,సోంబాబు,సురేష్, అప్పారావు,దొన్ను,భవాని, అంబికా,విద్యార్థులు పాల్గొన్నారు.

